15-02Pg1exHMNWJQEBPRCKLT.qxd:15-02Pg1exHMNWJQEBPRCKLT.qxd 01/01/01 7:38 AM Page 1

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM ఒంగోలు : fb.com/vaartha


Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 12 వెల: 6.50



15-2pg2exHMNWJQE.qxd:15-2pg2exHMNWJQE.qxd 01/01/01 9:49 AM Page 1






శుక్రవారం జమ్ముకాశ్మీర్‌లోని పుల్వామా సెక్టార్‌లో అమరవీరులకు నివాళులర్పిస్తున్న విద్యార్థులు

# పరస్పరం అంగీకారం

>> విషయాల్లో మరింత ముందుకు వెళుతున్నారని ఐరోపా చర్యలు అమెరికాకు సంతృప్తికరంగా లేవన్నారు. ఇక చైనా మరింత భయంకరంగా ఉందని, కొత్తగా మొదటిసారి హయాంలో పదిశాతం కూడా పన్నులుండేవి కావని, తాను పగ్గాలుచేపట్టాక వందల బిలియన్ డాలర్ల పన్నుల రూపంలో వసూలుచేసామని ఆయన గుర్తుచేసారు. మిషన్ 500 పేరిట 2030నాటికి 500 బిలియన్ డాలర్లు ఇరుదేశాలమధ్య వాణిజ్య లక్ష్యం అని ట్రంప్ మోడీలు ప్రకటించారు. ఇరుదేశాధినేతల మధ్యజరిగిన చర్చల్లో కొత్తగా పదేళ్ల అమెరికా భారత్ కీలక రక్షణరంగ భాగస్వామ్య ఒప్పందంపై సంతకంచేసారు. జావెలిన్ యాంటి ట్యాంక్ క్షిపణులు, స్ట్రైకర్ సాయుధ పోరాట వాహనాలు, మరో ఆరు పి81 మారిటైమ్ సర్విలెన్స్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కొనుగోలుకు ఒప్పందంజరిగింది. ఆయుధనిబంధనలపరంగా అంతర్జాతీయ ట్రాఫిక్ నిబంధనలను అనుసరించి సాంకేతికత పరస్పర మార్పిడికి అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అలాగే పరస్పర రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంతోపాటు ఇరుదేశాలనుంచి రక్షణకొనుగోళ్లకు సంబంధించిన ఒప్పందంపైనా సంతకాలుచేసినట్లు తెలిపారు. క్షిపణి, మారిటైమ్, సముద్రగర్భంలో యుద్ధసామగ్రి వంటి వాటిపైనా చర్చలు జరిగాయి. అలాగే ఐదోతరం యుద్ధవిమానాలు, సముగ్రగర్భంలోని ఆయుధ వ్యవస్థను భారత్‌కు సరఫరాచేసేందుకు అంగీకారానికి వచ్చారు. బోయింగ్ సాగర్ డిఫెన్స్ ఇంజనీరింగ్‌కు సంబంధించి 60యూనిట్లు సరఫరా, తక్కువ ఫ్రీక్వేన్సీ యాక్టివ్ టోడ్ సోనార్స్ సరఫరా వంటి వాటికి ఒప్పందాలు కుదిరాయి. రెండుదేశాలమధ్య మిషన్500 పేరిట ద్వైపాక్షిక వాణిజ్యం 2030 నాటికి 500 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని లక్ష్యం విధించారు. అన్నిరంగాలను కవర్‌చేస్తూ వాణిజ్య ఆంక్షలను పరిష్కరించుకుంటూ పరస్పర సుంకాలపైనా ఒక అవగాహనకు వచ్చినట్లు తెలిపారు. అమెరికాలో 7.355 బిలియన్ డాలర్ల భారత పెట్టుబడులకు ఆమోదం తెలిపిదే 3వేలకుపైగా హైక్వా లిటీ ఉద్యోగాల కల్పనకు అమెరికా ముందుకువచ్చింది. ఇరుదేశాల ప్రభుత్వాలు, విద్యారంగం, ప్రైవేటురంగాల్లో ఆధునిక టెక్నాలజీల అన్వయింపుకోసం కూడా ఒప్పందంజరిగింది. భావితరం డేటాసెంటర్లు, కృత్రిమమేధ ప్రాసెసింగ్ భాగస్వామ్యాలను కూడా ప్రకటించారు. ఇక అంతరిక్షం, ఇంధనం, బయోటెక్నాలజీ రంగాల్లో ఇండస్ ఇన్నొవేషన్‌పేరిట రెండుదేశాలు సంయుక్త కృషిచేస్తాయి. అమెరికాలో భారత ఫార్మారంగం విస్తరణకు అంగీకారం కుదిరింది. సంక్లిష్ట ఔషధాలను అమెరికాలోకూడా తయారుచేసేందుకు ట్రంప్ మోడీలమధ్య అవగాహనేర్పడింది. లిథియం కోబాల్ట్ వంటి ఖణిజవనరులు హైటెక్ పరిశ్రమలకు మరింతగా అందించేందుకు నిర్ణయించారు. ఆదునిక టెక్నాలజీలపై మరింత పరిశోధనలకు రెండుదేశాల మధ్య ఒప్పందం చేసుకున్నారు. ఇంధన సంరక్షణ భాగస్వామ్యంపట్ల ప్రధాని మోడీ అమెరికా ట్రంప్‌లమధ్య కీలక అవగాహనకు వచ్చారు. అంతర్జాతీయ ఇంధన ఏజెన్సీలో శాశ్వత సభ్యత్వానికి ట్రంప్ మద్దతిచ్చారు. భారత్ అమెరికా 123 పౌర అణు ఒప్పందంతో మరింత ముందుకువెళ్లాలని, అమెరికా డిజైన్‌తో ఉన్న రియాక్టర్లను భారత్‌లోస్థాపించేందుకు నిర్ణయించారు. ఉగ్రవాదంపై ఉమ్మడిపోరుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అలాగే ముంబయిదాడులు, పఠాన్‌కోట్ దాడులకు పాకిస్తాన్‌దే బాధ్యత అని మోడీ ప్రకటించారు. ఇక ముంబయిదాడుల సూత్రధారి తహావుర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ అంగీకరించారు.

# మోడీకి ట్రంప్ అపురూప కానుక




**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** అమెరికాలో పర్యటించిన ప్రధాని మోడీకి అగ్రరాజ్యం అద్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ అరుదైన బహుమతిని మోడీకి ఇచ్చారు. రెండు రోజుల పర్యటనలో ఉన్న ప్రధానిమోడీని అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ కలుసుకుని వివిధ అంశాలపై ఆయనతో భేటీ అయ్యారు. మిమ్మల్ని నేను చాలా మిస్ అయ్యాను మిత్రమా అని మోడీని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. ఇరువురూ కాసేపు ముచ్చటించుకన్నారు. తన ఫ్రెండ్‌మ ఓడీకి ట్రంప్ స్పెషల్ గిఫ్ట్ ఇచ్చారు. తాను స్వయంగా రాసిన అవర్ జర్నీ టుగెదర్ అనే పుస్తకాన్ని ప్రధానికి కానుకగా ఇచ్చారు. అది ఒక ఫోటోబుక్ గతంలో ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా ఉన్న సమయంలోకీలక సందర్భాలు, స్పెషల్ ఈవెంట్స్‌లో మోడీతో ఉన్న ఫోటోలను అందులో చేర్చారు. 2019లో మోడీ అమెరికాలో పర్యటించారు. హ్యూస్టన్‌లో నిర్వహించిన హౌడీమోడీ కార్యక్రమం నిర్వహించారు. తర్వాత 2020లో ట్రంప్ భారత్‌పర్యటనకు వచ్చినపుడు నమస్తేట్రంప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ రెండు కార్యక్రమాల ఫోటోలు ఈ పుస్తకంలో ఉన్నాయి. ఈ బుక్‌పై 'మిస్టర్ ప్రైమ్ మినిష్టర్ యూ ఆర్ గ్రేట్' అని రాసి ట్రంప్ సంతకంచేసి మోడీ చేతికి ఇచ్చారు. అంతేకాకుండా ఈపుస్తకంలో ఇద్దరూ ఉన్న ఫోటోలను మోడీకి ట్రంప్ చూపించారు.

# అక్రమ వలసదారులను తీసుకొస్తాం

## అమెరికాలో ప్రధాని మోడీ

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** చట్టవిరుద్ధంగా అమెరికాలో నివసిస్తున్న భారతీయులను స్వదేశానికి తీసుకువస్తామని ప్రధాని నరేంద్రమోడీ అమెరికా గడ్డమీదనే ప్రకటించారు. ఒకదేశంలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించేవారికి అక్కడ నివసించే హక్కు ఉండదని ఈ విదానం ప్రపంచమంతటికీ వర్తిస్తుందని అన్నారు. ఇరుదేశాల అధినేతలమధ్య జరిగిన కీలకభేటీ అనంతరం ట్రంప్, మోడీ ఇద్దరూ కలిసి మీడియా సమావేశంలోపాల్గొన్నారు. ఈసందర్భంగా అక్రమ ఇమ్మిగ్రేషన్‌పైమీడియా ప్రశ్నలకు ట్రంప్ సమాధానం ఇచ్చారు. అమెరికాలో అక్రమంగా నివసిస్తున్న 104 మంది భారతీయులను ఇటీవలే తిప్పిపంపించింది. యువత పేదరికంలో ఉన్నవారు మోసపూరితంగా వలసదారులుగా మారుతున్నాంన్నారు. డబ్బు, ఉద్యోగాల ఆశచూపించి కొంతమంది వీరిని మోసంచేస్తున్నారని వారు అటుపై అక్రమ వలసదారులవుతున్నారని, వారికి తెలియకుండానే మానవ అక్రమరవాణా కూపంలోకి వెళుతున్నారన్నారు. ఈ దారుణాలను సమూలంగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఈ ప్రయత్నాల్లో భారత్‌కు ట్రంప్ పూర్తి సహకారం అందిస్తారని ఆశిస్తున్నట్లుమోడీ అన్నారు.

# తహవ్వుర్‌రాణాను భారత్‌కు అప్పగించేందుకు ట్రంప్ గ్రీన్‌సిగ్నల్!

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ముంబై ఉగ్రదాడి ఘటనలో దోషిగా తేలిన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. 26/11 ముంబై ఉగ్రదాడిలో నిందితుడైన అత్యంత ప్రమాదకరమైన వ్యక్తిని భారత్‌కు అప్పగిస్తున్నామంటూ ట్రంప్ విలేకరులతో అన్నారు. అంతేకాదు మరింత మంది నేరగాళ్ల విషయంలోనూ అదే నిర్ణయం తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలో ట్రంప్ నుంచి ఈ ప్రకటన వచ్చింది. ట్రంప్ ప్రకటనపై మోదీ హర్షం వ్యక్తం చేశారు. ముంబై ఉగ్రదాడి నేరస్థుడిని భారత్‌కు అప్పగించే ప్రక్రియను వేగవంతం చేసిన ట్రంప్‌నకు ధన్యవాదాలు తెలిపారు. 64 ఏళ్ల తహవూర్ రాణా పాకిస్థాన్ మూలాలతో ఉన్న కెనడా పౌరుడు. 26/11 ముంబయి ఉగ్రదాడుల్లో కీలక సూత్రధారిగా అతడిని గుర్తించారు. ప్రస్తుతం రాణా లాస్ ఏంజెల్స్ జైల్లో శిక్ష అనుభవిస్తున్నాడు. అతడిని భారత్‌కు అప్పగించాలని భారత్ గత కొంతకాలంగా అమెరికాను కోరుతోంది. భారత ప్రభుత్వం చేసిన విజ్ఞప్తికి అమెరికా గతంలోనే సానుకూలంగా స్పందించింది.

# పసిడి మరింత పైపైకి

## 24 కేరెట్లు: 10 గ్రా రూ. 87,050

**ముంబయి, ఫిబ్రవరి 14:** ఈ ఏడాది ప్రారంభం నుంచి కూడా బంగారంధరలు పైపైకి పోతూనే ఉన్నాయి. తాజాగాసరికొత్త రికార్డుకూడా నమోదు చేసింది. గడచిన కొద్దిరోజులుగా బంగారం నిరాఘాటంగా ధరలు పెరుగుతున్నాయి. ఒక్క రోజు లోనే రూ.1300 పెరిగింది. రాజధాని ఢిల్లీలో పదిగ్రాముల మేలిమి బంగారం అంటే 99.9 శాతం స్వచ్ఛత కలిగిన బంగారంధరలు రూ.89,400కకు చేరింది. గురువారం రోజు 88,100గా ఉన్న ధరలు ఒక్కసారిగా 89వేలు దాటేసింది. అలాగే వెండిదరలు కూడా కిలో ఒక్కింటికి మళ్లీ లక్షరూపాయల మార్కుదాటింది. గురువారం రూ.98 వేలుగా ఉన్న దీనిధర ఒక్కోరోజులోనే రూ.2వేలు పెరిగి నాలుగునెలల గరిష్టానికి చేరింది. 99.5శాతం స్వచ్ఛత కలిగిన బంగారం సైతం రూ.1300 పెరిగి రూ.89వేలకు చేరింది. ఫ్యూచర్ కమోడిటీ మార్కెట్‌లో ఏప్రిల్ డెలివరీ బంగారం కాంట్రాక్టు పదిగ్రాములకు రూ.184 పెరిగి రూ.85,993కి చేరి పెరుగుదలనమోదుచేసింది. ఇక అంతర్జాతీయంగా బంగారం ఔన్సుధర శుక్రవారం అత్యధికంగా 2960 డాలర్లకు చేరింది. వెండికూడా ఔన్స్ బంగారందర 34 డాలర్లకు చేరింది.

# 'స్వచ్ఛాంధ్ర'వైపు కదులుదాం..

>> వరకు బాధ్యత తీసుకోలని సిఎం పిలుపునిచ్చారు. ముఖ్యంగా ప్రభుత్వ కార్యాలయాల్లో సమూల మార్పులు రావాల్సిన అవసరం ఉందన్నారు. దీనికోసం ఆ కార్యాలయంలో ఉండే ఉద్యోగులు అంతా కలిసి పరిశుభ్రత, ఆహ్లాదకర వాతారవణం ఉండేలా కృషి చేయాలన్నారు. బహిరంగ ప్రదేశాలను పరిశ్రుభ్రంగా ఉంచడంలో బాధ్యత లేకుండా వ్యవహరించాలని అన్నారు. రోడ్లపై చెత్త వేసి, చెట్లు నరికి వేసి, అంతా క్లీన్ గా ఉండాలి, పచ్చదనం ఉండాలి అని స్లోగన్స్ ఇస్తే కుదరదని అన్నారు. పౌరులు కూడా బాధ్యత వహిస్తే స్వచ్ఛాంధ్ర కల సాకారం చేసుకోవచ్చని సీఎం సూచించారు. పరిసరాల పరిశుభ్రతతో పాటు పర్యావరణ పరిరక్షణకు కూడా అంతా కృషి చేయాలి అన్నారు. గాలిలో నాణ్యతను పరిశీలించి సమస్య ఉన్న ప్రాంతాల్లో తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమస్య పెరుగుతున్న సమయంలోనే గుర్తించి ఇప్పటి నుంచే అక్కడ పరిష్కారం దిశగా పనిచేయాలని సూచించారు. ఈ విషయంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు వంటి శాఖల అధికారులు ఫోకస్ పెట్టాలని సూచించారు.

**జిల్లాలకు ర్యాంకులు:** మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో భాగంగా పట్టణాభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ చేపట్టిన కార్యక్రమాలపై అధికారులు ప్రోగ్రెస్ ను సీఎంకు వివరించారు. మొత్తం 14 ఇండికేటర్స్ లో పెట్టుకున్న లక్ష్యాలను ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, పబ్లిక్ టాయిలెట్స్, డోర్ టు డోర్ కలక్షన్, సాలిడ్ వేస్ట్ సెగ్రిగేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, కమ్యునిటీ సోక్ పిట్స్, క్లీన్ విలేజ్, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ విలేజ్ వంటి అంశాల్లో ఆయా జిల్లాల్లో ప్రగతిపై సిఎంకు వివరించారు. ఈ 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాకు ర్యాంకులు ఇచ్చారు. పట్టణాభివృద్ధి శాఖ పరిధిలో డోర్ టు డోర్ కలెక్షన్ కు 15 పాయింట్లు, సోర్స్ సెగ్రిగేషన్ కు 35 పాయింట్లు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు, లెగసీ వేస్ట్ క్లియరెన్స్ కు 10 పాయింట్లు, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కు 20 పాయింట్లు ఇచ్చారు. అలాగే పంచాయతీ రాజ్ శాఖలో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి 15 పాయింట్లు, పబ్లిక్ టాయిలెట్స్ కు 10 పాయింట్లు, కమ్యునిటీ సోక్ పిట్స్ కు 10 పాయింట్లు, 100 శాతం డోర్ టు డోర్ చెత్త కలెక్షన్ కు 10 పాయింట్లు, ఒడిఎఫ్ ప్లస్ మోడల్ కు 20 పాయింట్లు చొప్పున ఇచ్చారు. ఇలా మొత్తం 200 పాయింట్ల ఆధారంగా జిల్లాల ప్రోగ్రెస్ పై ర్యాంకులు ఇచ్చారు..మొదటి స్థానంలో ఎన్టీఆర్ జిల్లా మొత్తం 200 పాయింట్లకు గాను 129 పాయింట్లతో ఎన్టీఆర్ జిల్లా మొదటి స్థానంలో నిలిచింది. 127పాయింట్లతో విశాఖ రెండో స్థానంలో, 125తో ఈస్ట్ గోదావరి 3వ స్థానం, 122తో అనంతపురం జిల్లా 4వస్థానం, 120 పాయింట్లతో అన్నమయ్య 5వ స్థానం, శ్రీకాకుళం 6వ స్థానంలో ఉన్నాయి. 118 పాయింట్లతో కడప 7వ స్థానం, 117 పాయింట్లతో గుంటూరు 8వ స్థానం, 115 పాయింట్లతో బాపట్ల 9వ స్థానం, 115 పాయింట్లతో నెల్లూరు 10వ స్థానం, 115 పాయింట్లతో వెస్ట్ గోదావరి 11వ స్థానం, 113 పాయింట్లతో అనకాపల్లి 12వ స్థానం, 111 పాయింట్లతో తిరుపతి 13వ స్థానంలో, 109 పాయింట్లతో కాకినాడ 14వ స్థానంలో ఉన్నాయి. 108 పాయింట్లతో ఏలూరు 15వ స్థానం, 108 పాయింట్లతో కృష్ణ 16వ స్థానం, 105 పాయింట్లతో కోనసీమ 17వ స్థానం, 105 పాయింట్లతో మన్యం పాడేరు 18వ స్థానం, 105 పాయింట్లతో సత్యసాయి 19వ స్థానం, 103 పాయింట్లతో పల్నాడు 20వ స్థానం, 99 పాయింట్లతో కర్నూలు 21వ స్థానం, 99 పాయింట్లతో ప్రకాశం 22వ స్థానం, 94 పాయింట్లతో నంద్యాల 23వ స్థానం, 93 పాయింట్లతో విజయనగరం 24వ స్థానం, 88 పాయింట్లతో చిత్తూరు 25వ స్థానం, 81 పాయింట్లతో అల్లూరి సీతారామరాజు 26వ స్థానంలో ఉన్నాయి.

# రవాణా సౌకర్యం కల్పిస్తా

>> ముద్దుల తనయుడు సుబ్రహ్మణ్యుడు భూమికి వచ్చారు. జ్ఞాన సముపార్జన కోసం వచ్చిన స్వామి పళని కొండపై వెలిశారు అని చెబుతారు. గొప్ప ఆధ్యాత్మిక కేంద్రమే పళని సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రం. దండాయుధపాణిగా, పళని స్వామిగా, మురుగన్‌గా పిలుచుకునే సుబ్రహ్మణ్యస్వామి సేవలో ఉప ముఖ్యమంత్రి పవన్ శుక్రవారం పాల్గొన్నారు. అర్మలిగు దండాయుధపాణి స్వామి క్షేత్రంలో, ఉచ్ఛ కాల పూజలో పాల్గొన్నారు. రోప్‌వే ద్వారా ఆలయానికి చేరుకున్న ఉప ముఖ్యమంత్రికి ఆలయ అధికారులు, అర్చకులు సంప్రదాయ రీతిలో స్వాగతం పలికారు. పవన్‌కళ్యాణ్‌తోపాటు ఆయన కుమారుడు అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యులు ఆనంద్ సాయి క్షేత్రాన్ని దర్శించారు. పళనిలోని మురుగన్ విగ్రహాన్ని ఆశీవాహం (ప్రాచీన తమిళ సంస్కృతి) యొక్క పద్దెనిమిది గొప్ప సిద్ధులలో ఒకరైన భోగర్ మహర్షి తొమ్మిదివిషాల లేదా నవపాషాణం మిశ్రమంతో సృష్టించి, ప్రతిష్టించారు. ఆలయ నైరుతి ముఖంలో భోగర్ మహర్షి వారికీ ప్రత్యేక మందిరం ఉంది. పురాణాల ప్రకారం కొండ మధ్యలోని గుహలో భోగర్ మహర్షి వారు ధ్యానం చేస్తూ తన జాగరణను కొనసాగిస్తున్నారని, అక్కడ ఎనిమిది మురుగన్ విగ్రహాలు ఉన్నట్లు చెబుతారు. పళనిలో అత్యంత ముఖ్యమైన పండుగగా పరిగణించే థాయ్‌పూసం, తమిళ థాయ్ నెల (జనవరి 15- ఫిబ్రవరి 15) పౌర్ణమి రోజున జరుపుకుంటారు. కీలకమైన పండుగ పౌర్ణమి రోజుల్లోనే పవన్ కళ్యాణ్ శ్రీ మురుగన్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిపోయారు.. పూజల అనంతరం పవన్ కళ్యాణ్ ఆలయ పండితులు దైవిక మిశ్రమంగా పిలిచే తేనె, ఖర్జూరం, అరటిపండు, ఎండుద్రాక్ష, బెల్లం కలిపిన పంచమిర్దం అందించారు. దానిని మహా ప్రసాదంగా ఉప ముఖ్యమంత్రి స్వీకరించారు. అనంతరం ఆలయ ఆవరణలోనే ఉన్న శివాలయంలో పూజలు చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు అనంతరం ఆలయం వెలుపల పవన్ కళ్యాణ్‌మీడియాతో మాట్లాడుతూ పళని సుబ్రమణ్య స్వామి క్షేత్రం నుంచి తిరుమల వెంకటేశ్వర స్వామి ఆలయానికి భక్తులు సులభంగా వచ్చేలా రవాణా సౌకర్యాలు కల్పించడం పై దృష్టి పెడతాం. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలియచేస్తాను. అలాగే క్యాబినెట్ దృష్టికి తీసుకు వెళ్తాను. ఇటీవల మహారాష్ట్రలో పర్యటించినప్పుడు కూడా అక్కడి నుంచి తిరుపతి రావడానికి ప్రత్యేక రైలు వేయాలని అక్కడి ప్రజలు, ప్రజా ప్రతినిధులు కోరారు. దీనిపై ఇప్పటికే కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ దృష్టికి విషయాన్ని తీసుకువెళ్లాను. అలాగే పళని నుంచి కూడా తిరుమలకు కూడా తగిన రవాణా సౌకర్యం కల్పించడం పైన దృష్టి పెడతాం. తమిళనాడులో ఉన్న ఆరు ప్రసిద్ధి సుబ్రహ్మణ్య స్వామి ఆలయాలను దర్శించాలని తలంపుతో ఇక్కడికి వచ్చాను. ఇతర రాజకీయాల అంశాల మీద స్పందించేందుకు ఇది సమయం కాదు అన్నారు.

# యువతిపై యాసిడ్ దాడి

>> తెలుసుకొన్న గణేష్ శుక్రవారం ఉదయం ఆమె స్వగృహానికి వెళ్ళి ఇంటిలో ఒంటరిగా ఉన్న యువతిపై యాసిడ్ పోసి, కత్తితో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. యువతి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు అక్కడికి చేరుకొన్నారు. అక్కడ నుంచి గణేష్ పారిపోయారు. వెంటనే ఆమె కుటుంబసభ్యులు యాసిడ్‌దాడిలో గాయపడ్డ యువతిని మదనపల్లెజిల్లా ఆసుపత్రికి తరలించారు. ముఖం ఎక్కువుగా కాలిపోవడంతో మెరుగైనవైద్యం కోసం బెంగుళూరుకు తరలించారు. విషయం తెలుసుకొన్న జిల్లా ఎస్‌పి, అడిషనల్ ఎస్‌పి వెంకటాద్రి, మదనపల్లె డిఎస్‌పి కొండయ్య, సిఐలు, ఎస్‌ఐలు ఆసుపత్రి వద్దకు చేరుకొన్నారు.

**వాంగ్మూలాన్ని రికార్డు చేసిన న్యాయమూర్తి :** యాసిడ్ దాడిలో గాయపడి మదనపల్లె ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్న యువతి వాంగ్మూల్లాన్ని మదనపల్లె కోర్టు న్యాయమూర్తి రికార్డు చేశారు.

**యాసిడ్ ఘటనపై ముఖ్యమంత్రి ఆరా :** యాసిడ్ దాడి జరిగిన విషయం తెలుసుకొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆరా తీసి యువతికి మెరుగైన వైద్యం అందించాలని అందుకు అయ్యే ఖర్చు ప్రభుత్వమే భరిస్తుందని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. రాష్ట్ర హోంమంత్రి అనిత ఆమె కుటుంబసభ్యులతో ఫోన్‌లో మాట్లాడి ప్రభుత్వం అండగా ఉంటుందని, నిందితున్ని కఠినంగా శిక్షిస్తామని సూచించారు. మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, తెలుగుయువత అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబు ఆసుపత్రి వద్ద కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ యాసిడ్‌దాడికి పాల్పడిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని, దాడికి గురైన మహిళకు ప్రభుత్వం అరపున అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. యాసిడ్ దాడులను సహించేది లేదని కేవలం 15నిమిషాల్లో నిందితుడిని అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.

# వల్లభనేని వంశీకి 27దాకా రిమాండ్

>> అనంతరం రాత్రి 10.15 గంటల సమయంలో ఆయనను 4వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో న్యాయాధికారి రామ్మోహన్ ముందు హాజరు పరిచారు. ఇదే కేసులో అరెస్టు చేసిన ఏ7, ఏ8 ఏలినేని శివరామకృష్ణ ప్రసాద్, నిమ్మ లక్ష్మిపతిలను కూడా కోర్టుకు తీసుకొచ్చారు. మరో నిందితుడు, వంశీ వ్యక్తిగత సహాయకుడు వీర్రాజు కోర్టుకు వచ్చి స్వయంగా లొంగిపోయారు. నిందితుల తరఫున మాజీ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి, తానికొండ చిరంజీవి పోలీసుల తరఫున సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాజేంద్రప్రసాద్, పీపీ సమీర వాదనలు వినిపించారు. రిమాండ్‌పై శుక్రవారం తెల్లవారు జాము వరకు ఆర్గుమెంట్స్ జరిగాయి. వల్లభనేని వంశీ నొటోరియస్ క్రిమినల్. ఆయనకు చాలా నేర చరిత్ర ఉంది. చట్టం, న్యాయం అంటే లెక్కే లేదు. ఆయనపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయి అని పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి ఘటనపై సత్యవర్ధన్ ఫిర్యాదు మేరకు వంశీ తదితరులపై కేసు నమోదైంది. ఫిర్యాదు వాపస్ తీసుకోవాల్సిందిగా అప్పటి నుంచే ఆయనపై ఒత్తిళ్లు వస్తున్నాయని సత్యవర్ధన్ సోదరుడు కిరణ్ స్పష్టం చేశారు. కేసు వాపసు తీసుకుంటే డబ్బులు ఇస్తామని... ఒప్పుకోకుంటే చంపేస్తామని బెదిరించారని తెలిపారు. "పెద్దవాళ్లతో ఎందుకు పెట్టుకుంటార్రు అని వజ్ర కుమార్ అనే వ్యక్తి చాలాసార్లు పరోక్షంగా హెచ్చరించారని... కొమ్మా కోటి, రామకృష్ణ, వీర్రాజు తదితరులు తన సోదరుడిని, తల్లిదండ్రులనూ బెదిరించారని కిరణ్ తెలిపారు. ఈనెల 10వ తేదీన తన సోద రుడిని బలవంతంగా కారులో తీసుకెళ్లారని ఫిర్యాదు చేశారు. కిరణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి సత్యవర్ధన్‌ను రక్షించాం. ఆయనను విశాఖ పట్నం నుంచి విజయవాడకు తీసుకు వచ్చాం. అని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు. వంశీతోపాటు మిగిలిన ఇద్దరు నిందితులను 15 రోజులు రిమాండ్‌కు పంపించాలని కోరారు. ఆయన తరపున దాఖలైన బెయిల్ పిటిషన్లు తిరస్కరించారు.

# బెస్ట్ సిఎంలలో చంద్రబాబు..4

>> త్రి పార్థసారధి మీడియాకు తెలిపారు. ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానన్నారు. ప్రతిష్టాత్మక ఓ జాతీయ పత్రిక నిర్వహించిన సర్వేలో చంద్రబాబు నాయుడు నాలుగో స్థానంలో నిలవడం మాకు గర్వకారణం. కేవలం అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోనే ఐదో స్థానం నుంచి ఆయన నాలుగో స్థానానికి చేరుకోవడం సంక్షేమం కోసం ఆయన పడుతున్న శ్రమ, ప్రగతి సాధించడానికి పట్టుదలతో పనిచేస్తున్న తీరుకు నిదర్శనంగా నిలుస్తుంది.



శుక్రవారం బెంగళూరులో అంతర్జాతీయ మహిళాసదస్సును ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము. చిత్రంలో రవిశంకర్

## వల్లభనేని వంశీపై కేసు

# పకడ్బందీగా డీల్ చేస్తున్నాం: విజయవాడ సిపి

**విజయవాడ ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని పోలీసు కస్టడీకి తీసుకుంటామని విజయవాడ సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వల్లభనేనిపై కేసులు చట్టప్రకారం నమోదయ్యాయన్నారు. ఫిర్యాదు దారులు పూర్తి సాక్ష్యాధారాలు అందించారన్నారు. ఆయనను అన్ని అంశాలపై పోలీసు కస్టడీకి తీసుకుని విచారిస్తామన్నారు. దీని కోసం కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామన్నారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో సీపీ మాట్లాడారు. ఈ కేసులో మిగిలిన నిందితులను కూడా అరెస్ట్ చేస్తాం. కేసుకు సంబంధించిన పూర్తి ఆధారలు మా వద్ద ఉన్నాయి. నేరం ఎలా జరిగిందనే దాని విషయంలో సాంకేతిక అంశాలపైనా దృష్టి పెట్టాం. టెక్నాలజీ నుంచి ఎవరూ తప్పించుకోలేరు. కేసును పకడ్బందీగా డీల్ చేస్తున్నాం అని సీపీ రాజశేఖర్‌బాబు తెలిపారు. వల్లభనేని వంశీని విజయవాడ పోలీసులు గురువారం తెల్లవారు జామున హైదరాబాద్‌లో నాటకీయ పరిణామాల మధ్య అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కిడ్నాప్, దాడి, ఎస్సీ, ఎస్టీ ఎట్రాసిటీ వ్యవహారంలో వంశీతోపాటు మరికొందరిపై విజయవాడలోని పటమట పోలీస్‌స్టేషన్ కేసు నమోదైంది. ఈ నేపథ్యంలో వంశీని అరెస్ట్ చేసి విజయవాడ తీసుకొచ్చారు. కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో నగరంలోని జిల్లా జైలుకు తరలించారు.

# ఇ-స్పోర్ట్స్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

>> ర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు.. ఈ మౌలిక సదుపాయాలు కేవలం క్రీడా ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా, యువత అభివృద్ధి సమాజంతో అనుసంధానం చేస్తూ అవకాశాలను అందిస్తాయని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా పట్టణాలు/నగరాలలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాలు లేవని, ఈ నేపథ్యంలో మంత్రి వర్యులు కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు కొన్ని ప్రతిపాదనలు సమర్పించారు. రాష్ట్రంలో ప్రాథమిక క్రీడా మౌలిక సదుపాయాల స్థాపన కోసం ప్రతిపాదన బడ్జెట్ ను మంజూరు చేయాలని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో అన్ని నగరాలలో క్రీడ మౌలిక సదుపాయాల నిర్మాణానికి 280.9 కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించాలని, రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు కు సహకారం అందించాలని, రాయచోటిలో జిల్లా స్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటి లో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిల్లీలోనీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కార్యాలయంలో కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి ఆంధ్రప్రదేశ్ కు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, ఏప్రిల్ నెలలో ఏపీలో పర్యటించనున్నట్లు కేంద్ర మంత్రి తెలిపారు. రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణం కోసం కేంద్రం నుండి 42.62 కోట్ల రూపాయల ప్రాజెక్టు సహకారం అందించాలని, రాయచోటిలో రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా హాకీ కేంద్రాన్ని ఏర్పాటుకు చేసి రాయచోటిలో క్రీడా సముదాయ నిర్మాణానికి ప్రత్యేక దృష్టి సారించాలని కేంద్ర మంత్రిని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రత్యేకంగా కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇస్పోర్ట్స్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం నుండి సహాయాన్ని మంత్రి రాంప్రసాద్ రెడ్డి కోరారు. రాష్ట్రంలో స్థిరమైన ఇ స్పోర్ట్స్ వ్యవస్థను నెలకొల్పడానికి రాబోయే నాలుగు సంవత్సరాలలో కేంద్ర ప్రభుత్వం నుండి 255 కోట్లు ఆర్థిక సహాయం అందించాలని మంత్రి కోరారు. తద్వారా దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను ఇస్పోర్ట్స్‌కు కేంద్రంగా చేయాలనే లక్ష్యంగా పని చేయడానికి వెసులుబాటు ఉంటుందని తెలిపారు. క్రీడల జాబితాలో ఇస్పోర్ట్స్ చేర్చబడిందని, ఇ స్పోర్ట్స్ ద్వారా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రోత్సాహకాలు అందుతున్నాయని తెలిపారు.

## పీలేరులో యువతిపై దాడిని

# ఖండించిన సిఎం చంద్రబాబు

## నిందితునిపై కఠిన చర్యలకు ఆదేశం

**విజయవాడ, ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** అన్నమయ్య జిల్లా, గుర్రంకొండ మండలం పేరంపల్లి గ్రామంలో యువతిపై కామోన్మాది యాసిడ్ దాడిని సీఎం చంద్రబాబు ఖండించారు. నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. బాధిత యువతికి మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధిత యువతికి, ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.

**దోషులను కఠినంగా శిక్షిస్తాం: హోంమంత్రి అనిత**

పేరంపల్లి గ్రామ యువతిపై కామోన్మాది యాసిడ్ దాడి ఘటనను తీవ్రంగా పరిగణిస్తున్నట్లు హోంమంత్రి వంగలపూడి అనిత వ్యాఖ్యానించారు. ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుంటున్నట్లు వెల్లడించారు. నిందితులను వదిలేదన్నారు. ఘటనకు పాల్పడిన యువకుడిపై కఠిన చర్యలుంటాయన్నారు. తాను బాధితు రాలిని కుటుంబానికి కలుసు కుంటానని వివ రించారు. బాధితురాలు కుటుంబానికి ఆండగా ఉంటామన్నారు.

# ప్రత్యేక రక్షణ చట్టం

>> వేగవంతం చేసి నిందితులను కఠినంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ అంశం మేనిఫెస్టోలో కూడా పొందుపరిచామని, అవసరమైతే ప్రత్యేక కమిషన్‌ను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ రక్షణ చట్టాన్ని సబ్ కమిటీ నివేదిక రాగానే అమల్లోకి తెస్తామన్నారు. రాష్ట్రంలో 201419 మధ్య నాటి టీడీపీ ప్రభుత్వం జిల్లా కేంద్రాల్లో 13కాపు భవనాలను మంజూరు చేసింది. అందులో 5భవనాల నిర్మాణాలను ప్రారంభించగా, గత ప్రభుత్వం నిలిపేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిర్మాణాలను పూర్తి చేసేందుకు నిధులు విడుదల చేసింది. అవి త్వరలోనే వినియోగంలోకి రానున్నాయని అధికారులు వివరించారు. నిర్మాణంలో ఉన్న 42 కాపు కమ్యూనిటీ హాళ్లు కూడా వేగంగా పూర్తి చేయాలని చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ సమీక్షలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత, అధికారులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 15-02-2025, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం,
శిశిర ఋతువు, కృష్ణపక్షం,
తదియ రా.11.53
ఉత్తర రా.1.38
వర్జ్యం : ఉ.7.05-8.51
దు.ఉ.6.43-8.17
శుభసమయం : ఉ.8.30-9.00
సా.5.40-6.40
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. పనులు సకాలంలో పూర్తి.

**వృషభం :** గృహం, వాహనాలు, విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రయాణాలు.

**మిథునం:** బంధువుల నుండి శుభవార్తలు అందుకొంటారు. ఉద్యోగాలలో ప్రమోషనులు.

**కర్కాటకం :** మిత్రులతో ఏర్పడిన తగాదాలు పరిష్కరించుకొంటారు. స్వల్పధనలాభం.

**సింహం:** ఉద్యోగాలలో బాధ్యతలు పెరిగిన సమర్థవంతంగా నిర్వహిస్తారు. వాహన సౌఖ్యం.

**కన్య :** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు. ఆరోగ్యం జాగ్రత్త.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలలో నిదానం అవసరం. వివాదాలకు దూరంగా వుండండి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో స్వల్పమార్పులు చోటు చేసుకొంటాయి. ప్రముఖుల కలయిక.

**ధనుస్సు:** మీ ఆశలు నెరవేరే సూచనలు కనబడుట లేదు. జాగ్రత్తలు అవసరం.

**మకరం:** శ్రమపడ్డా ఫలితం ఉండదు. వృత్తి, వ్యాపారాలలో నిరుత్సాహం.

**కుంభం:** నూతన ప్రయత్నాలు కలిసివస్తాయి. సంఘంలో గౌరవం పొందుతారు.

**మీనం :** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

సోపాలి గత వారం పుస్తకాలపై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

వల్లభనేని వంశీపై కేసు పకడ్బందీగా డీల్ చేస్తున్నాం: విజయవాడ సిపి 2లో

మహాకుంభమేళాకు ప్రత్యేక రైళ్లు 9లో

ఒంగోలు, fb.com/vaartha

Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

15-2-2025 శనివారం సంపుటి: 31 సంచిక: 14 పేజీలు: 12 వెల: 6.50

## వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

### పలు ద్వైపాక్షిక అంశాలపై ఉభయుల మధ్య సుదీర్ఘ చర్చ

### భారత్‌ను మిత్రదేశం అంటూనే వడ్డింపులకు వెనుకాడని ట్రంప్

### రక్షణరంగ కొనుగోళ్ల ఒప్పందంపై సంతకాలు

### భారత్‌కు 5వ తరం యుద్ధవిమానాల సరఫరాకు అమెరికా అంగీకారం



శుక్రవారం వాషింగ్టన్‌లోని వైట్‌హౌస్‌లో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో భేటీ అయిన ప్రధాని మోడీ

# బంధం పటిష్టం

## అమెరికాలో భారత్ ఫార్మారంగ విస్తరణకు
# పరస్పరం అంగీకారం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** భారత్ అమెరికాలమధ్య ద్వైపాక్షిక బంధాన్ని మరింతముందుకు తీసుకుపోవడంతోపాటు వాణిజ్యం, రక్షణరంగం, పెట్టుబడులు, ఇంధనం, సృజనాత్మకత, అంతర్జాతీయ భాగస్వామ్యాలపై రెండుదేశాల అధినేతలు కీలక అవగాహనకు వచ్చినట్లు ఇరుదేశాల అదినేతలు ప్రకటించారు. శ్వేతసౌధంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌తో భేటీ అయిన తర్వాత ప్రధాని మోడీ, ట్రంప్ ఇరువురూ కలిసి మీడియాతో మాట్లాడారు. ఈసందర్భంగా కాంపాక్ట్ కార్యాచరణ అమలుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అయితే సుంకాలపరంగా మాత్రం ట్రంప్ వెనక్కి తగ్గలేదు. తమపై ఎక్కువ సుంకాలు విధించేదేశాలకు ప్రతిగా సుంకాలు విధిస్తామని, తక్కువ సుంకాలు విధించే దేశాలకు తక్కువగానే పరస్పర సుంకాలు విధించడం జరుగుతుందని చెప్పారు. దీనితో ఇపుడు ఇరుదేశాల్లో దిగుమతయ్యే ఉత్పత్తులపై అదనపు సుంకాలు పడేపరిస్థితి ఏర్పడింది. ఎంత మిత్రదేశం అయినప్పటికీ కూడా పరస్పర పన్నులపరంగా తగ్గేది లేదని ట్రంప్ సున్నితంగా తేల్చిచెప్పేసారు. మా మిత్రదేశం ఎలా స్పందిస్తే అదేరీతిలో స్పందిస్తామని, భారత్ అయినా మరే దేశం అయినా సరే మాపై తక్కువ సుంకాలు విధిస్తే మేంకూడా అలాగే కొనసాగుతామని, ఎంతశాతం పన్నులు వేస్తే మేం కూడా అంతే స్థాయి సుంకాలు విదిస్తామని ట్రంప్ స్పష్టంచేసారు. ఇపుడుమాముందు ఐరోపా కూటమి సమస్యాత్మకంగా ఉందని, కనీవినీఎరుగని స్థాయిలో సుంకాలు వేస్తున్నారని చాలా >>2

మోడీకి ట్రంప్ అపురూప కానుక 2లో



శుక్రవారం పళనిలో మురగన్ స్వామి ఆలయంలో వేదపండితుల ఆశీస్సులు స్వీకరిస్తున్న పవన్

### పళని నుంచి తిరుమలకు
# రవాణా సౌకర్యం కల్పిస్తా
### పళని మురుగన్ సన్నిధిలో డి.సిఎం పవన్
### కొనసాగుతున్న ఆధ్యాత్మిక యాత్ర

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశ ఆలయాల సందర్శనలో భాగంగా ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొణిదెల షష్ట షణ్ముఖ క్షేత్రాల పర్యటనలో శుక్రవారం పళనిలోని సుబ్రహ్మణ్యస్వామి దర్శనానికి విచ్చేశారు. జ్ఞానం సర్వసిరుల మూలం. విశ్వాన్ని చుట్టి వచ్చే విషయంలో తన సోదరుడు విఘ్నేశ్వరుడి చేతిలో ఓడి జ్ఞాన సంపన్నత కోసం ఆది దంపతుల >>2

## బిసి వర్గాల సంక్షేమానికి
# ప్రత్యేక రక్షణ చట్టం

### విద్యార్థుల హాస్టళ్లలో సమస్యలు తలెత్తకూడదు..
### బిసిలపై దాడులు చేస్తే శిక్షపడేలా చర్యలు
### అవసరమైతే మరిన్ని దోభీఘాట్లు
### సమీక్షలో సిఎం చంద్రబాబు



శుక్రవారం బిసి సంక్షేమంపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో మంత్రి సవిత, అధికారులు

**విజయవాడ,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** బీసీ వర్గాల సంక్షేమానికి ప్రత్యేక సంరక్షణ చట్టం తీసుకుని వస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. బీసీ విద్యార్థుల కోసం ప్రభుత్వం తీసుకునే చర్యలతో స్పష్టమైన మార్పులు రావాలని, ప్రభుత్వం చేసే ఖర్చుకు జవాబుదారీతనం కనిపించాలని సచివాలయంలో శుక్రవారం బీసీ సంక్షేమ శాఖపై సీఎం సమీక్షించారు. రాష్ట్రంలోని 660 గవర్నమెంట్ హాస్టల్స్‌లో రూ.13.10 కోట్లతో చేపట్టిన మరమ్మతులు మరో ఆరు వారాల్లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులకు గత ప్రభుత్వం ట్రంక్ పెట్టెలు, ప్లేట్లు, గ్లాసులు, కిచెన్ ఐటెమ్స్ అందించలేదని, రూ.18కోట్లతో వాటి పంపిణీకి చర్యలు తీసుకున్నామని అధికారులు వివరించగా, ఈ ప్రక్రియ కూడా మార్చి మూడవవారం నాటికి పూర్తవ్వాలన్నారు. ఈ సమావేశంలో ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485 హాస్టళ్లలో 2024మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02 కోట్ల బకాయిలు, ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33 కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35 కోట్లు చెల్లించాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకురాగా, వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు. డైట్ ఛార్జెస్‌కు సంబంధించి రూ.185.27కోట్లు పెండింగులో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52 కోట్ల చెల్లింపునకు సీఎం అంగీకారం తెలిపారు. అదేవిధంగా కాస్మోటిక్ బిల్లులు రూ. 29కోట్లు చెల్లించాలని ఆదేశించారు. హాస్టళ్ల విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్‌బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచించారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మ కూరు బీసీ సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బీసీ గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తం చేశారు. కుప్పంలోనూ బీసీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

**దామాషా ప్రకారం కార్పొరేషన్లకు నిధులు**

బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు పునరుద్ధరిస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేబినెట్లో కూడా ఆమోదం తెలిపామని, ఈ మేరకు అవసరమైతే న్యాయపోరాటం చేయాల్సి ఉందని తెలిపారు. అలాగే ప్రతి కార్పొరేషన్‌కు దామాషా ప్రకారం నిధులు కేటాయించాలన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీకి కట్టుబడి ఉన్నామని, దీనిపై ఇప్పటికే విధివిధానాలు రూపొందించామని తెలిపారు. రజకులకు మేలు చేకూరేలా రాష్ట్రంలో 201419 మధ్య నిర్మించిన దోబీ ఘాట్ల మరమ్మతులు, అవసరమైన చోట కొత్తవి నిర్మించడంపై దృష్టి పెట్టాలని సీఎం అన్నారు. రానున్న బడ్జెట్‌లో కేటాయించే నిధులతో రాష్ట్రంలో బీసీ భవనాలు పూర్తిచేయాలని ఆదేశించారు. 2014 నుంచి బీసీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిపొందిన వారి సమాచారాన్ని సేకరించాలని, వృత్తి ప్రామాణికంగా రుణాలు తీసుకున్న వారు ప్రస్తుతం ఎంతమంది కొనసాగిస్తున్నారో ఆడిట్ చేయాలని ఆదేశించారు. వైసీపీ హయాంలో బీసీలను ఊచకోత కోశారని, వారి హత్యలపైనా విచారణ >>2

## యువతిపై యాసిడ్ దాడి



యాసిడ్ దాడికి పాల్పడిన గణేష్ (ఫైల్)

### అన్నమయ్య జిల్లాలో దారుణఘటన
### పోలీసుల అదుపులో నిందితుడు
### ఘటనపై ముఖ్యమంత్రి ఆరా

**మదనపల్లె/గుర్రంకొండ, ఫిబ్రవరి 14 ప్రభాత వార్త :** ప్రేమికుల దినోత్సవం రోజు అన్నమయ్యజిల్లా గుర్రంకొండలో అమానుషం ఘటన చోటు చేసుకొంది. మదనపల్లెకు చెందిన యువకుడు గణేష్ గుర్రంకొండకు చెందిన యువతిపై యాసిడ్ దాడికి పాల్పడి కత్తితో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు స్పందించి నిందితునిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. యాసిడ్ దాడిలో గాయపడ్డ యువతి (23) మదనపల్లె జిల్లా ప్రభుత్వాసుపత్రిలో చికిత్సలు పొందుతుంటే శుక్రవారం రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్‌ప్రసాద్‌రెడ్డి, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలు పరామర్శించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు గుర్రంకొండ మండలం నడింఖండ్రిగ పంచాయితీ ప్యారంపల్లెకు చెందిన జనార్ధన్, రెడ్డమ్మ దంపతుల కుమార్తె (23) డిగ్రీ పూర్తి చేసి మదనపల్లెలో ఓ ప్రైవేటు బ్యూటీపార్లర్‌లో పని చేస్తోంది. ఆమెకు పీలేరుకు చెందిన యువకుడితో ఈనెల 7న వివాహ నిశ్చితార్థం చేశారు. ఏప్రిల్ 29న వివాహం చేయాలని కుటుంబ సభ్యులు నిర్ణయించారు. అయితే మదనపల్లె పట్టణం అమ్మచెరువుమిట్టకు చెందిన టిడిపి నాయకులు ఎస్.మురళీ కుమారుడు గణేష్ తనను ప్రేమించాలంటూ ఆమె వెంట ఏడాదన్నరగా తిరుగుతున్నట్లు వెల్లడించారు. దీనికి ఆమె అంగీకరించలేదు. ఈ క్రమంలో ఆమెకు వివాహం నిశ్చయం అయ్యిందని >>2

# 'స్వచ్ఛాంధ్ర'వైపు కదులుదాం..

### స్కూళ్లు, ఆఫీసులు, పరిశ్రమలు, పని ప్రాంతాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి
### ప్రతినెల 3వ శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహణ
### 14 ఇండికేటర్స్ ఆధారంగా జిల్లాలకు ర్యాంక్‌లు: సిఎం చంద్రబాబు

**విజయవాడ. ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** స్వచ్ఛాంధ్ర లక్ష్యాల సాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాముల కావాలని సిఎం చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.ఏ కార్యక్రమానికైె లక్ష్యంపెట్టుకోవడమే కాదన్నారు.వాటిని ఖచ్చితంగా చేరుకునేలా ప్రణాళికలు అమలు చేయాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో పరిశుభ్రత పెంచేందుకు అత్యున్నత ప్రమాణాలు నెలకొల్పేందుకు అమలు చేస్తున్న కార్యచరణపై సీఎం సమీక్ష చేశారు. ప్రతి నెల 3వ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తోంది. ప్రతి నెల ఒక థీమ్ తీసుకుని ప్రజల్లో అవగాహన కల్పించేందుకు స్వర్ణాంధ్రస్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జనవరి నెలలో న్యూ ఇయర్ క్లీన్ స్టార్ట్ అనే అంశాన్ని థీమ్ గా తీసుకోగా ఈ నెలలో సోర్స్ రీసోర్స్ అనే అంశాన్ని థీమ్‌గా తీసుకున్నారు. మన మూలాలు మన బలాలు తెలుసుకునేలా, రాష్ట్రంలోని వనరులను ఎలా సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలి అనే దానిపై దృష్టి పెట్టాలని సీఎం సూచించారు. జీవన ప్రమాణాలు పెంచడం, పర్యాటకరంగానికి ప్రోత్సాహం, పెట్టుబడులు ఆకట్టుకోవడం, సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను చేరుకోవడం, నెట్ జీరోకు రాష్ట్రంలో పర్యావరణాన్ని తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకుని పనిచేయాలని సిఎం సూచించారు. సంపూర్ణ స్వచ్ఛత వైపు అడుగులు వేయడం, పారిశుధ్యానికి ప్రాధాన్యత, ఘన వ్యర్థాల నిర్వహణ, ప్రజారోగ్యం, ఇంకా కేంద్రం నిర్దేశించే లక్ష్యాలకు అనుగుణంగా పని చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. స్వచ్ఛాంధ్ర అంటే స్వచ్ఛమైన మనుషులు, స్వచ్ఛమైన మనసులు, స్వచ్ఛమైన పరిసరాలు, స్వచ్ఛమైన ఇళ్లు, కాలనీలు, ఊళ్లు అని అంతా గుర్తించాలని సిఎం అన్నారు. ఇళ్లతో పాటు, బహిరంగ ప్రదేశాలను, స్కూళ్లు, కాలేజ్‌లు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనా మందిరాలు, పరిశ్రమలు కూడా పరిశుభ్రంగా ఉంచాల్సిన అవసరం ఉందన్నారు. దీని కోసం ప్రతి వ్యక్తి, ప్రతి ఉద్యోగి, ప్రతి సంస్థ, ప్రతి వ్యవస్థ పనిచేయాలన్నారు. ఇది ఏ ఒక్క శాఖకో, ఒక్క అధికారికో సంబంధించిన కార్యక్రమంగా చూడవద్దని, పరిశుభ్రత, పచ్చదనం పెంపు, పర్యావరణ పరిరక్షణ వంటి అంశాల్లో పాఠశాల విద్యార్థినుంచి నాయకుల >>2



# ఇ-స్పోర్ట్స్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు

### రాష్ట్రంలో కొత్తగా 'ఖేలో ఇండియా సెంటర్'
### కేంద్రమంత్రి మాండవీయతో రాష్ట్ర క్రీడా మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** క్రీడాంధ్రప్రదేశ్ సాకారం దిశగా సీఎం చంద్రబాబు నాయుడు సారథ్యంలో అడుగులు వేస్తున్నామని మంత్రి ఎం.రాంప్రసాద్ రెడ్డి తెలిపారు.ఇప్పటికే అత్యుత్తమ నూతన క్రీడా పాలసీ, క్రీడా యాప్ ఆవిష్కరణ వంటి అంశాలు కూటమి ప్రభుత్వం హయంలో జరిగాయన్నారు. రాష్ట్రంలో నూతనంగా నేషనల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రాష్ట్ర స్థాయి ఖేలో ఇండియా సెంటర్, జిల్లా స్థాయిలో ఖేలో ఇండియా కేంద్రాలు ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి మంత్రి రాంప్రసాద్ రెడ్డి వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా ఢిల్లీకి వెళ్లిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా,యవజన,క్రీడా శాఖ మంత్రిమండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్రమంత్రి మాండవీయను కలిసి పూల బొకేతో సత్కరించారు. యువతకు కావాల్సిన మోలిక సదుపాయాలు అందించడానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారాలు అందించాలని కోరారు.

రాష్ట్రంలో క్రీడా సముదాయం ఏర్పాటు ద్వారా, 'మల్టీపర్పస్ హాల్, అథ్లెటిక్స్ ట్రాక్, ఫుట్ బాల్ ఫీల్డ్, స్విమ్మింగ్ పూల్' వంటి సౌక >>2



# వల్లభనేని వంశీకి 27దాకా రిమాండ్

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాంగ్రెస్ పార్టీ నేత గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీమోహన్‌కు విజయవాడ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు కిడ్నాప్ కేసుపై 14 రోజులు రిమాండ్ విధించింది. దీంతో వంశీని పోలీసులు విజయవాడ హనుమాన్ పేటలోని జిల్లా కారాగారానికి తరలించారు. జిల్లా కారాగారంలో 14 రోజుల పాటు ఈనె ల 27 వరకురిమాండ్ ఖైదీగా ఉండనున్నారు. రిమాండ్‌ఖైదీగా నెంబర్ కేటాయించి అధికారులు జైలు గదిలోకి పంపారు. జైలుకు వచ్చే ముందు సూర్యారావుపేట పోలీస్ స్టేషన్‌లో పోలీసులు వంశీ వేలి ముద్రలు, ఐరీష్ తీసుకున్నారు. బెదిరింపులు, కిడ్నాప్ కేసులో వంశీ అరెస్టు కోసం అదనపు డీసీపీ జి.రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం విజయవాడ నుంచి బుధవారం రాత్రి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లింది. వీరు గురువారం ఉదయం 6.30 గంటలకు రాయదుర్గం పోలీస్ స్టేషన్‌కు వెళ్లారు. గచ్చిబౌలి మైహోం భుజాలో నివసిస్తున్న వల్లభనేని వంశీని అరెస్టు చేయాల్సి ఉందని, తమకు ఎస్కార్ట్ ఇవ్వాలని కోరారు. కేసు వివరాలను వారికి తెలిపారు. దీంతో రాయదుర్గం ఠాణా నుంచి ఒక ఎస్ఐతోపాటు మరో ఐదుగురు పోలీసులు విజయవాడ పోలీసులకు తోడుగా వచ్చారు. నేరుగా... మైహోమ్ భూజా డి బ్లాక్‌లో 11వ అంతస్తులో ఉంటున్న వంశీ ఫ్లాట్ వద్దకు చేరుకున్నారు. సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేసి బెదిరించారనే ఆరోపణలతో మీపై పటమట పోలీసు స్టేషన్‌లో భారత న్యాయ సంహితలోని సెక్షన్లు 140 (1), 308, 351(3), రెడ్‌విత్3(5)తోపాటు సెక్షన్ 3(2) ఎస్సీ, ఎస్టీ యాక్ట్ కింద కేసు నమోదైంది. క్రైమ్ నంబర్ 86/2025 కేసులో మిమ్మల్ని అరెస్టు చేస్తున్నాం అంటూ వంశీకి నోటీసు ఇచ్చారు. దాన్ని చదివిన తర్వాత పోలీసులతో వంశీ కొద్దిసేపు వాదనకు దిగారు. ఆ తర్వాత ఎక్కువ హడావుడి చేయకుండానే పోలీసుల వెంట వచ్చేందుకు అంగీకరించారు. గురువారం ఉదయం 7 గంటలకల్లా వంశీ అరెస్టు ప్రక్రియ ముగిసింది. మధ్యాహ్నం 12.40 గంటలకు భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారు. అక్కడ వంశీని మరో వాహనంలోకి మార్చారు. ఆయనను పటమట పోలీస్‌స్టేషన్‌కు తరలిస్తారని కొంతసేపు, కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు తీసుకెళ్తారని మరికొంతసేపు ప్రచారం జరిగింది. అయితే..అనుహ్యంగా వంశీని మధ్యాహ్నం 1.10 గంటలకు కృష్ణలంక పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు.

కృష్ణలంక పోలీసు స్టేషన్‌లో వంశీని నలుగురు అధికారులు ఎనిమిది గంటలపాటు సుదీర్ఘంగా విచారించారు. సత్యవర్ధన్ జోలికి ఎందుకు వెళ్లారు? అతడిని ఎలా ట్రాప్‌చేశారు? అంటూ పలు కోణాల్లో ప్రశ్నలు సంధించారు. వాటన్నింటికీ తెలియదు..తెలియదు అని ఆయన సమాధానం ఇచ్చినట్టుగా తెలుస్తోంది. అనంతరం రాత్రి 9.15 గంటలకు వైద్య పరీక్షల నిమిత్తం విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య పరీక్షలు ముగిసిన >>2



## బెస్ట్ సిఎంలలో 4 చంద్రబాబు..
### మంత్రి కె.పార్థసారధి

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** దేశంలోని ఉత్తమ ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు నాయుడు నాలుగవ స్థానంలో నిలిచారని ఏపీ సమాచార పౌరసంబంధాల మం >>2

వార్త

కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనపడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.

-కె.స్టాన్‌స్లావిస్కి

# 'మత్తు'ను ఉపేక్షిస్తే ఉపద్రవమే


మాదక ద్రవ్యాల వ్యసనం వినాశానికి దారితీస్తుందని దానిని సమష్టిగా నిర్మూలించాల్సిన అవసరం ఉందని ఎంతోకాలంగా పాలకులు చెప్తున్నారు. కానీ అంతకు రెట్టింపు స్థాయిలో యేడాది యేడాదికి విస్తరిస్తుండడం ఆందోళన కలిగించే అంశం. ముఖ్యంగా ఈ వ్యసనం ఇరవైయేళ్లలోపు పిల్లలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మరోవైపు నేరాలసంఖ్య అదుపు లేకుండా పెరిగిపోతున్నది. మాదకద్రవ్యాల మత్తులోవారు ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితుల్లో చేయరాని, చేయకూడని పనులకు పాల్పడుతున్నారు. అవి కప్పిపుచ్చుకోవడానికి హత్యలు చేయడానికి కూడా వెనుకాడడంలేదు. ఇక్కడా అక్కడా అని కాదు. దేశమంతా విస్తరిస్తున్నది. ఆ మాటకొస్తే ప్రపంచవ్యాప్తంగా కూడా మాదకద్రవ్యాల వినియోగం, వ్యాపారం ఒక సవాలుగా మారిపోయింది. మాదకద్రవ్యాల ముఠా ప్రమాదకరంగా తమ సామ్రాజ్యాన్ని విస్తరిస్తున్నాయి. మెక్సికోలోని మాదకద్రవ్యాల అక్రమరవాణా వ్యాపారం లక్షల కోట్లల్లోకి చేరిందని అనధికార వర్గాలు చెబుతున్నాయి. ఇది యేడాది యేడాదికి పెరిగిపోతున్నది. అఫ్ఘానిస్థాన్ ఇతర గల్ఫ్‌దేశాల్లో పరిస్థితి ఆందోళనకరంగా తయారవుతున్నది. భారత్‌లో కూడా పరిస్థితి ఇందుకు విరుద్ధంగా లేదు. నార్కోటిక్ నియంత్రణ బ్యూరో పోలీసులు కలిపి గత యేడాది దాదాపు పదిహేడువేల కోట్ల రూపాయల విలువైన మాదకద్రవ్యాలను పట్టుకున్నాయి. భారతదేశ చరిత్రలో ఇదోక రికార్డు అనికేంద్ర హోంమంత్రి ఇటీవల బహిరంగంగానే ప్రకటించారు. 2004-14 మధ్య కాలంలో దేశీయంగా మూడు లక్షల అరవైమూడువేల కిలోల మత్తుమందు పట్టుకోగా 2014-24 మధ్య పదేళ్ల కాలంలో అది ఇరవైనాలుగు లక్షల కిలోలకు పెరిగిందని హోంమంత్రి వెల్లడించారు. కానీ పోలీసులకు, నార్కోటిక్ విభాగానికి పట్టుబడుతున్నది, వినియోగం అవుతున్న దాంట్లో పదోవంతు కూడా ఉండకపోవచ్చునని అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. భారతదేశాన్ని 2047 నాటి కల్లా మత్తుపదార్థాలరహితంగా మార్చడానికి అందరూ కృషి చేయాల్సి ఉందని కేంద్ర పెద్దల లక్ష్యం కనుచూపు మేరలో నెరవేరే అవకాశాలు కన్పించడం లేదు. ఆన్‌లైన్ నిపుణులు, క్రిప్టోకరెన్సీ, చివరకు డ్రోన్ల ద్వారా, డార్క్ నెట్ ఉపయోగించి వీటి రవాణా పెంచుకుపోతున్నారు. భారత్‌తోసహా బల్గేరియా, అమెరికా, మయన్మార్, అఫ్ఘాన్, టర్కీ దేశాల్లో మాదకద్రవ్యాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. దేశంలో ప్రతి ఇరవై మందిలో ఒకరు ఆల్కాహాల్, ప్రతి నలభైమందిలో ఒకరు ఈ మత్తుపదార్థాలకు అలవాటుపడుతున్నారని అనేక అనర్థాలకు దారి తీస్తున్నట్లు అధ్యయనాలు వివరిస్తున్నాయి. ఇవి మెదడు, గుండె, జీర్ణాశయం, కాలేయం వంటి శరీరభాగాలపై ప్రభావం చూపడంతో వ్యాధిగ్రస్తులవుతున్నారు. అన్నింటి కంటే మించి నల్లమందుతో ఆరోగ్యాన్ని సర్వనాశనంచేసుకుంటున్న యువత భారీగానే ఉన్నట్లు చెప్తున్నారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్, కజికిస్థాన్ లాంటి దేశాల్లో నిషేధిత మందులను దాదాపు ముప్పైకోట్ల మంది వాడుతున్నట్లు అంచనా. ఇక థాయిలాండ్, కాంబోడియా, మయన్మార్, మాఫియా రాజ్యత్రయంగా రూపాంతరం చెందాయి. ఆ దేశాల నుంచి అనేక రహస్యమార్గాల ద్వారా బంగ్లాదేశ్ చేరుకొని అక్కడ నుండి సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరవేస్తున్నారు. నగరాల శివారులలోని పారిశ్రామిక వాడల దాకా వ్యాపించిన ఈ దుస్సంస్కృతి జాతి భవితను ప్రశ్నార్థకం చేస్తున్నది. పట్టణాలు, నగరాల్లోని పిల్లలను మాదక ద్రవ్యాల మాఫియా ముఠాలు లక్ష్యంగా చేసుకొని వాళ్లను ఒకవ్యూహం ప్రకారం ఉచ్చులోకి దింపడంద్వారా వ్యాపారాన్ని విస్తరించుకుంటున్నది. సూట్‌కేసులు, బ్యాగులు, కొరియర్ ప్యాకేజీలు, చివరకు ప్రయాణీకుల కడుపుల్లో దాచుకున్న ప్లాస్టిక్ సంచుల ద్వారా రవాణా చేయడానికి కూడా తెగబడుతున్నారు. ఇటీవల కాలంలో నిఘాను తప్పించుకోవడానికి బొగ్గుపొడి, ఐరన్ ఆక్సైడ్ తదితరాలు కలిపి నల్లకుకేన్ రవాణా చేయడం కూడా ఎక్కువైంది. గత డిసెంబరులో అండమాన్ దీవులకు సమీపంలో ఒక చేపల పడవ నుంచి భారత్ కోస్ట్‌గార్డు సిబ్బంది ఇరవైవేల కోట్ల రూపాయలకుపైగా విలువైన ఐదున్నర టన్నుల మెథామ్ ఫైటమైన్‌ను స్వాధీనం చేసుకున్నారు. గుజరాత్ పోర్‌బందర్ సమీపంలో ఒక నౌక నుంచి ఏడువందల కిలోల మెథామ్ ఫైటమైన్ స్వాధీనం చేసుకున్నారు. ఇంత ప్రమాద కరంగా విస్తరిస్తున్న ఈ మాదకద్రవ్యాలను, రవాణాను, వినియోగానికి అడ్డుకట్ట వేసేందుకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఆశించిన ఫలి తాలు ఇవ్వలేకపోతున్నాయి. దాడులు చేసి పట్టుకోవడమో, ఆకస్మిక తనిఖీల్లో బయటపడినప్పుడు కేసులుపెట్టి చేతులు దులుపు కుంటున్నారు. కేసుల్లో శిక్షలుపడినవారు జైలుకు వెళ్లి శిక్ష అనుభవించి తిరిగివచ్చి అదే వ్యాపారంలో కొనసాగుతున్నారు. ముఖ్యంగా నైజీరియన్లు పెద్దఎత్తున పట్టుబడుతున్నారు. కోట్లాది రూపాయల విలువైన మాదకద్రవ్యాలు పట్టుబడుతున్నా పెద్ద ఎత్తున అరెస్టులు చేస్తున్నా ఈవ్యాపారం మాత్రం ఆగడం లేదు. ఇందులో కొందరు సినీప్రముఖుల ప్రమేయం ఉన్నట్లు కూడా వార్తలువచ్చాయి. ఏదిఏమైనా యువత భవిష్యత్‌ను తీవ్రంగా దెబ్బతీస్తున్న ఈమాదకద్రవ్యాల సవాల్‌ను సమర్థంగా ఎదుర్కోవాల్సిన తరుణమిది. మాటలతో కాకుండా ఆచరణలో చూపినిర్మూ లించాల్సిన సమయమిది. ఇది ప్రభుత్వంపైనే పూర్తి బాధ్యత వదిలిపెట్టకుండా స్వచ్ఛంద సంస్థలు, పౌరులు, అందరూ కలిసికట్టుగా త్రికరణశుద్ధిగా మాదకద్రవ్యాల నిర్మూలన యజ్ఞంలో పాల్గొంటే తప్ప ఈ ముప్పు తొప్పే అవకాశాలు లేవు.

ఓ మర్రిగింజ మహావృక్షమైనట్టే, చిత్తశుద్ధితో చేసే చిన్న సత్కార్యం మహా ఫలితాలు ఇస్తుంది.



డ్రాయిడెన్

ఉత్తముల్ని గౌరవించడం, సేవకుల్ని దయతల్చడం, శత్రువుల్ని క్షమించడం అభివృద్ధికి ఆధారాలు.



జీన్ ఫ్రాగొనార్డ్

# నేర చరితులను తిరస్కరించలేమా?

తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో, పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలేకాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు, మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్య ఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది.

దామెర్ల సాయిబాబ

ఎన్నో ప్రజాసమస్యలు, ప్రభుత్వ విధానాలు, కూలంకషంగా చర్చించి, నిర్ణయాలు తీసుకొని దేశప్రజలకు దిశ, దశ నిర్దేశించాల్సిన ప్రజాప్రతినిధుల సభల్లో నేరచరితులు ప్రవేశిస్తుండడం పట్ల ఏనాటి నుంచో ఆందోళనలు, ఆవేదనలు వ్యక్తమవుతున్నాయి. దేశ అత్యున్నత న్యాయస్థానం మొన్న సోమవారం నాడు మరొకసారి ఈ విషయంలో ఆవేదన వ్యక్తంచేసింది. దేశ రాజకీయాలు నేరమయమైపోతున్నాయని, ఇది దేశం ఎదుర్కొంటున్న అతిపెద్ద సమస్య అని వ్యాఖ్యానించింది. ప్రధానంగా క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన వ్యక్తులు తిరిగి పార్లమెంటు, శాసన సభల్లోకి ప్రవేశిస్తుండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. నేరచరిత ఉన్న నేతలు పార్టీలు నడపకుండా తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపైఉందని స్పష్టం చేసింది. గత ప్రజాప్రతినిధులపై ఉన్న క్రిమినలను త్వరగా విచారించడంతోపాటు న్యాయస్థానాల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయడానికి జీవిత కాలం నిషేధం విధించాలని న్యాయవ్యాధి అశ్వనీ ఉపాధ్యాయ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వాజ్యంపై జస్టిస్ దీపాంకర్ దత్త, జస్టిస్ మన్మోహన్‌తో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం సోమవారం విచారించింది. ప్రజాప్రాతినిధ్యం చట్టంలోని ఎనిమిది, తొమ్మిది సెక్షన్ల చెల్లుబాటుపై పిటిషనర్ వ్యక్తం చేసిన అభ్యంతరాలపై మూడువారాల్లో సమాధానం ఇవ్వాలని కేంద్ర ఎన్నికల సంఘానికి ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ఈ సందర్భంగా న్యాయమూర్తులు కొన్ని కీలక ప్రశ్నలు సంధించారు. ఒకసారి దోషిగా తేలిన తర్వాతదాన్ని హైకోర్టు కూడా నిర్ధారించిన పిదప తిరిగి పార్లమెంటుకు, శాసనసభకు, రాజకీయ నేతలు ఎలా వస్తారనేది ప్రశ్నించింది. ఒక ప్రభుత్వ ఉద్యోగి అవినీతి కేసుల్లో కానీ, విశ్వాస ఘాతకుడి కేసులో దోషిగా తేలితే సర్వీసులో కొనసాగడానికి పనికిరాడు, కానీ అతను మంత్రిగా కొనసాగవచ్చు అంటూ వ్యాఖ్యానించింది. ఇప్పుడే కాదు ఐదేళ్ల క్రితం కూడా సుప్రీంకోర్టు నేరమయ రాజకీయాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ కొన్ని మార్గదర్శక సూత్రాలు కూడా జారీ చేసింది. భారత దేశంలో నేరమయ రాజకీయాల సమస్య ప్రజాస్వామ్యానికి ప్రమాదకరంగా మారకముందే పార్లమెంటు చట్టంతెస్తుందనే విశ్వాసం తమకు ఉందని సుప్రీంకోర్టు ఆనాడే వెల్లడించింది. క్రిమినల్ కేసుల్లో అభియోగాలు నమోదైన దశలోనే అనర్హత వేటు వేయాలని పబ్లిక్ ఇంట్రెస్టెడ్ ఫౌండేషన్ సంస్థ, మరొక బిజెపి నాయకుడు తదితరులు సుప్రీంకోర్టులో వేసిన పిటిషన్‌ను విచారిస్తూ సుప్రీంకోర్టు ఆనాడే ఈవ్యాఖ్యలుచేసింది. ఈ కేసు సందర్భంగా తీర్పు చెబుతూ నేరస్తులు రాజకీయాల్లోకి ప్రవేశించకుండా కొత్త చట్టం కోసం భారత ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారని ప్రజాస్వామ్యదేశంలో రాజ్యాంగ బద్ధమైన పాలనలో జీవించాలన్న ఆకాంక్షను సమాజం వ్యక్తం చేస్తున్నదని ఐదుగురు సభ్యులతోకూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. రాజకీయాలు నేరమయం కావడం ప్రజాస్వామ్య వెన్నులో వణుకు పుట్టిస్తుందని, రాజ్యాంగపరమైన ఆదేశాలను దెబ్బతీస్తున్నదని, చివరకు ప్రభుత్వమూలాలపై కూడా దాడి చేస్తున్నదని, నేరచరితులను రాజకీయాల్లో నిషేధించడం ద్వారానే దీనికి అడ్డుకట్టవేయవచ్చునని అభిప్రాయపడింది. అర్థబలం, అంగబలం, అన్నింటికంటే గొప్ప శక్తులుగా మారినప్పుడు దేశం నష్టపోతుందంటూ ఈ విషయంలో చట్టంచేయాల్సిన బాధ్యత పార్లమెంటుకే వదిలి పెట్టింది. ఈ సందర్భంగా కొన్ని మార్గదర్శకాలు కూడా

ఒక్క మాట

సుప్రీం జారీచేసింది. ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు సమర్పించే దరఖాస్తుల్లో తమపై ఉన్న క్రిమినల్ కేసు వివరాలను పేర్కొనడమే కాక ఎలక్ట్రానిక్ మీడియా, దినపత్రికల ద్వారా ప్రజలకు తెలియచేయాలని సూచించింది. అయినా పరిస్థితుల్లో పెద్దగా మార్పు కన్పించడం లేదు. క్రిమినల్ కేసులు ఎదుర్కొంటున్నవారు కేసుల విచారణలో జరుగుతున్న జాప్యం కారణంగా ప్రజాప్రతినిధులుగానే కొనసాగుతున్నారు. ప్రజాస్వామ్యవాదులు దీన్ని అడ్డుకొనేందుకుఎన్ని ప్రయత్నాలు చేసినా, న్యాయస్థానాలు మరెన్నిసార్లు మందలించినా రాజకీయాల్లో నేరచరితులు రానురాను పెరిగిపోతున్నారు. వాస్తవంగా ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాల నుండి నేరచరితులను దూరంచేయాలనే నినాదం చాలాకాలంగా వినిపిస్తున్నది. 1960 దశకంలో నేరచరితులను పక్కన కూర్చోబెట్టుకోవడానికి ప్రజలు ఏమనుకుంటారో ననే జంకు, భయం ఆనాటి నేతల్లోఉండేది. కాలంతోపాటు పరిస్థితులు కూడా మారిపోయాయి. నేరచరితులను నేరుగా రాజకీయాల్లోకి దింపే దురదృష్టపు రోజులు దాపురించాయి. ఇది ఎంతోకాలంగా గౌరవప్రదంగారాజకీయమే జీవనంగా సాగించే కొందరునేతలకు మనోవేదనగా మారింది. అప్పుడప్పుడు ఆ వేదన కట్టలు తెంచుకుంటూ బయటపడుతున్నది. నేర చరితులను దూరం పెట్టాలనే విషయంలో గతంలో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని దాదాపు అన్ని రాజకీయ పార్టీలు ఒక దశలో ఏకాభిప్రాయానికి వచ్చాయి. కొన్ని స్వచ్ఛంద సంస్థలు వివిధరాజకీయ పార్టీలకు చెందిన పలువురు నేర చరితుల పేర్లను బయటపెట్టాయి. కానీఆయా పార్టీలు వారికి టిక్కెట్లు ఇవ్వకుండా ఉండలేకపోయాయి. అప్పట్లోనేఒకసారి ఈ విషయం ఆనాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుకు విచిత్రమైన అనుభవం ఎదురైంది. కరీంనగర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ నేరచరితులకు, సారారాజులకు టిక్కెట్లు ఇవ్వరాదని తమపార్టీ నిర్ణయించినట్లు బహిరంగంగానే ప్రకటించారు. ఆతర్వాత ఆదిలాబాద్ జిల్లాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో అలా ప్రకటించారుకదా, అలాంటి వారికి మీరెందుకు టిక్కెట్లు ఇచ్చారని ఒక విలేకరి ప్రశ్నకు ఎన్టీఆర్ స్పందిస్తూ 'ఏమి చేయమంటావు బ్రదర్ వజ్రాన్నివజ్రంతోనే కోయాలి, దుష్టుడిని దుష్టుడితో కొట్టాల'ని జవాబు ఇచ్చారు. ప్రత్యర్థులు దుష్టులు అవునోకాదో కానీ తమ పార్టీ తరపున పోటీ చేసేవారిలో కొందరు దుష్టులున్నారని ఎన్టీఆర్ తేల్చేశారు. ఇది ఆయన చుట్టూ వేదికమీద ఉన్న ఆనాటి కొందరు తెలుగుదేశం నేతలకు కొంతఇబ్బంది కలిగించింది. కానీ వాస్తవంగా చూస్తే ఎన్టీఆర్ అన్నది నూటికి నూరుపాళ్లు నిజం. ఇలా ఒకరినిచూసి మరొకరు నేరచరితులను రంగంలోకి దింపుతున్నారు. నేరచరితుల నినాదం కేవలం తమ ప్రత్యర్థులను దెబ్బతీయడానికి ఉపయోగపడుతున్నదే తప్ప రాజకీయాల్లోకి వారిని రానీయకుండా నిరోధించలేకపోతున్నారు. కులం, డబ్బుతోపాటు నేరచరిత కలిగిన అభ్యర్థిత్వాలు పార్టీలు పరిశీలనలోకి తీసుకుంటున్నాయి. అలాంటి వారిని రెడ్‌కార్పెట్‌తో పార్టీలోకి స్వాగతం పలుకుతున్న సందర్భాలు కూడా లేకపోలేదు. కోట్లాది రూపాయలు వెచ్చించి ఎన్నికల్లో నెగ్గిన వ్యక్తి ఆ డబ్బును తిరిగిరాబట్టుకోకుండా ఉంటాడా? ప్రజాస్వామ్యాన్ని దోచుకోకుండా ఎలా ఉండగలుగుతారు? అందుకే రాజకీయాలు సామాన్య కార్యకర్తలనే కాకుండా ఆదర్శవిధానాలు, నీతినిజాయితీలకు కూడా దూరంగా నెట్టబడుతున్నాయి. గెలుపుగుర్రాల కోసం పార్టీలు కూడా అన్వేషిస్తున్నాయి. ఏమిచేసైనా మరెన్ని తప్పులకు పాల్పడైనా విజయం దక్కించుకోగలడనే నమ్మకంతో టిక్కెట్లు కేటాయించే దుష్టసంప్రదాయానికి రాజకీయం దిగజారింది. తాము చేసిన తప్పులు ఎక్కడ తమను భూస్థాపితం చేస్తాయనే అనుమానంతో పదవీవ్యామోహంతో భయపడిపోయి ఆత్మవిశ్వాసం కోల్పోయి, నైతిక విలువలకు తిలోదకాలు ఇచ్చి ప్రజాస్వామ్య సంప్రదాయాన్ని మంటకలిపిన కొన్ని పార్టీలకు చెందిన కొందరు నేతల అరాచకాలు ఈ నీచ సంకుచిత పరిణామాలకు తోడ్పడుతున్నాయి. అందులో భాగంగా నేరచరితులు నేరుగా రాజకీయాల్లోకి ప్రవేశిస్తున్నారు. రాజకీయ పార్టీల నేతలే కాదు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, న్యాయకోవిదులు, మరింత లోతుగా అధ్యయనం చేయాల్సిన తరుణమిది. ప్రజలు కూడా ఆలోచించాలి. ఇదే పరిస్థితి కొనసాగితే నేరచరితులను రాజకీయాల్లోకి రాకుండా నిరోధించలేకపోతే ప్రజాస్వామ్యఉనికే ప్రశ్నార్థకంగా మారక తప్పదు. బడిత కలవాడిదే బర్రె అన్నట్లుగా నేర చరితులదే రాజ్యమవుతుంది. అరాచకం ప్రబలిపోతుంది. ●

# అణుశక్తిని పెంచుకునే దిశగా ఉత్తర కొరియా

కనుమ ఎల్లారెడ్డి

డొనాల్డ్ ట్రంప్ అధికారం స్వీకరించిన తరువాత ప్రపంచ రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. మెక్సికొ, కెనడా దేశాలపై సుంకాలు విధించడం, పనామా కాలువను స్వాధీనం చేసుకోవడం ఒక ఎత్తు అయితే మరోవైపు తమకు దక్షిణ కొరియా, జపాన్, అమెరికాలతో ముప్పు ఉందని, తమ దేశ భద్రతకు, సార్వభౌమాత్వాన్ని రక్షించుకొనుటకు మా అణుశక్తిని బలోపేతం చేసుకుంటామని కిమ్ తేల్చి చెప్పారు. ఆసియా దేశాలైనా జపాన్, దక్షిణ కొరియాలతో అమెరికా త్రైపాక్షిక సంబంధాలు కలిగి ఉండటం కిమ్ తీవ్రంగా దుయ్యబట్టారు. ఇది చాలా ప్రమాదకరమని, దక్షిణ కొరియాతో మాకు సంబంధాలు అంతంత మాత్రమేనని, దాడికి ప్రతి దాడి ఉంటుందని అందు నిమిత్తమే దశల వారీగా మా అణుశక్తిని బలోపేతం చేస్తామని కొరియన్ పీపుల్స్ ఆర్మీలో ప్రకటించారు. తమ సైనికులు రష్యాకు బాసటగా నిలుస్తున్నారని, రష్యా తన భద్రతను కాపాడుకోవటానికి శక్తి యుతంగా పోరాడుతుందని దాదాపు మూడు సంవత్సరాల నుంచి ఈ యుద్ధం ఎడతెరిపిలేకుండా కొనసాగుతోందని, ఉక్రెన్‌కు అమెరికా, దాని మిత్రదేశాలు ఆయుధాలు చేరవేయటమే ప్రధాన కారణం. అందుకు మేము కూడా ఇతోధికంగా రష్యాకు సహాయ పడవలసి వచ్చిందని కిమ్ చెప్పడం గమనార్హం. ఒక్క రోజులో యుద్ధాన్ని ముగిస్తాను అన్న వ్యక్తి ఆ దిశలో ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ట్రంప్ దృష్టి అంతా దేశాలపై సుంకాలు విధించటం, అమెరికాలో అక్రమ వలసలు వచ్చిన వారి



పైనే ఉంది. ముందు రష్యా, ఉక్రెన్ యుద్ధం ఆగాలి అందుకు ట్రంప్ చర్యలు తీసుకోవాలి. ఉత్తర కొరియాతో సంబంధాలు మెరుగుపరచుకోవాలి. అమెరికా వల్లనే మా ఆయుధ సామాగ్రిని పెంచుకోవాలనే, మేము అణుశక్తిని ధృడతరం చేస్తాం. ఇందుకు ఎవరికీ భయపడం. అణు నిరోధక సంధి (కంప్రెహెన్సివ్ టెస్ట్ బ్యాన్ ట్రీటి )అమలులో ఉన్నా మా దేశ రక్షణ కోసం మేము అణుధార్మిక శక్తిని వీడం అన్న దిశలో ఉత్తరకొరియా ఉంది. ఇటీవలే పలు డ్రోన్లు కూడా ఉత్తరకొరియా ప్రదర్శించింది. దానికి జడిసే దక్షిణ కొరియా అమెరికాతో స్నేహ హస్తం చాపింది అని భోగట్టా. దానితో పాటు జపాన్ కూడా చేయి కలపడంతో ఉత్తర కొరియా అప్రమత్తమైంది. ఆసియా దేశాలతోఅమెరికా చేయి కలపడం ఉత్తర కొరియాకు సహించడంలేదు. దేశాలు అణుశక్తిని కలిగి ఉండటం మామూలే. అయితే మితి మీరి అణు ప్రయోగాలు కలిగి ఉండటం ప్రమాదకరమే. సఖ్యత, అభివృద్ధి, సుస్థిరత మా అభిమతం అని అమెరికా, జపాన్, దక్షిణ కొరియా ప్రకటించాయి. అందు నిమిత్తమే మూడు దేశాల కలయిక. మరి ఉత్తర కొరియా ఎందుకు జడుసుకుంటుందో, ఎందుకు అణుశక్తిని బలోపేతం చేయాలి అనుకుంటుందో అంతు పట్టని విషయం. ప్రపంచంలో అన్ని దేశాలు స్నేహ వాతావరణం కలిగి ఉండాలి. దేశాల పై ఆంక్షలు ఉండరాదు, బెదరింపు ధోరణి పనికి రాదు. సహాయ, సహకారాలతో, ఉద్రిక్తతలు వదిలి అభివృద్ధి, ప్రగతి పథంలో దేశాలు పయనించాలని, ఆ దిశ లోనే నేతలు తమ పాలన సాగిస్తారని ఆశిద్దాం. ●

# సిఎం రాజీనామాతో మంటలు తగ్గేనా?




ఎన్.సీతారామయ్య

మణిపూర్‌లో మైతేయిలు, కుకీల మధ్య సోదరభావం రావాలి అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. దాదాపు రెండేళ్లనాడు హత్యలూ, అత్యాచారాలూ, గృహ దహనాలతో అట్టుడికి ప్రపంచవ్యాప్తంగా మన దేశ పరువు ప్రతిష్ఠలను మంటగలిపిన ఆ రాష్ట్రం 650 రోజులైనా ఇప్పటికీ పూర్తిగా కోలుకోలేదు. రెండేళ్లుగా భయభ్రాంతులతో బిక్కుబిక్కుమంటూ గడుపుతున్న ఆ రాష్ట్ర ప్రజల జీవితంలో ఈ పరిణామం ఇప్పటికిప్పుడు ఎలాంటి మార్పునూ తీసుకురాకపోవచ్చు. శాంతిభద్రతలు ఇప్పటికిప్పుడు గాడిన పడకపోవచ్చుకానీ, హింసాయుత వాతావరణం నెలకొన్నచోట ఓ శాంతి సుమం విచ్చుకునేందుకు దోహదపడవచ్చు. 2023 మే 3న రాష్ట్రంలో ప్రధాన తెగలైన మెయితీలకూ, కుకీలకూ మధ్య రాజుకున్న ఘర్షణలు చూస్తుండగానే కార్చిచ్చులా వ్యాపించగా అధికారిక లెక్కల ప్రకారమే 260 మంది ప్రాణాలు కోల్పోయారు. 60,000 మంది ఇప్పటికీ తమ స్వస్థలాలకు వెళ్లలేక సహాయ శిబిరాల్లో బిక్కుబిక్కుమంటూ కాలం గడుపుతున్నారు. భద్రతా బలగాల పహారా కొనసాగుతున్నా మెయితీలు, కుకీలు ఒకరి ప్రాబల్య ప్రాంతాల్లోకి మరొకరు ప్రవేశించే సాహసం చేయటం లేదు. అందువల్ల నిరుపేదల జీవనోపాధి తీవ్రంగా దెబ్బతింది. మణిపూర్ హింసాకాండ సాధారణమైనది కాదు. అనేకచోట్ల మహిళలను వివస్త్రలను చేసి, వారిపై అత్యాచారాలకు పాల్పడిన ఉదంతాలు దిగ్భ్రాంతికి గురిచేశాయి. దేశానికి బలమైన రాజ్యాంగం ఉన్నా మణిపూర్లో కొనసాగుతున్న దారుణ హింసను అన్ని వ్యవస్థలూ చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయాయి. అది మన దేశంలో అంతర్భాగమని, అక్కడి ప్రజలు కూడా ఈ దేశ పౌరులేనని గుర్తించనట్టే ప్రవర్తించాయి. గవర్నర్ మొదలుకొని న్యాయవ్యవస్థ వరకూ అందరికందరూ మౌనంగా మిగిలారు. ఇలాంటి సమయాల్లో జోక్యం చేసుకోవాల్సిన కేంద్రం తన కర్తవ్యాన్ని మరిచింది. పోలీసు స్టేషన్లపై, సాయుధ రిజర్వ్ బెటాలియన్ స్థావరాలపై దాడులకు దిగి తుపాకులు, మందుగుండు ఎత్తుకుపోయిన ఉదంతాలు కోకొల్లలు. రాష్ట్రంలోని రెండు జాతుల వారు కలహించుకుంటున్నప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో ఉన్నవారు ఒక వర్గాన్ని వెనకేసుకొస్తే ఎంతటి విపత్కర పరిస్థితి ఎదురవుతుందో మణిపూర్లో స్పష్టంగా రుజువైంది. ఆ రాష్ట్రంలో సాయుధదళాల ప్రత్యేక అధికారాల చట్టం అమలును ఉపసంహరించిన తరవాత మెయితీలు మరీ రెచ్చిపోయారు. మెయితీ దళాలు వాహనాలను కూడా వినియోగించడం ప్రభుత్వ పెద్దల ఆశీస్సులకు నిదర్శనం. ఇది అరాచకాన్ని ప్రోత్సహించడమే. రాష్ట్రంలోని కుకీల మీద కక్షకట్టినట్టు ప్రవర్తించడమే. సుప్రీంకోర్టు పరిశీలనలో ఉన్న టేపుల్లో బీరేన్ గొంతు93శాతం సరిపోలిందని ట్రూత్ ల్యాబ్స్ నిర్ధారించిన ఐదురోజుల్లోనే ఆయన




తప్పుకున్నారు. అది ప్రైవేటు సంస్థ కనుక, సెంట్రల్ ఫోరెన్సిక్ సైన్స్‌ల్యాబరేటరీ (సిఎఫ్ఎస్ఎల్)లో పరీక్షచేయించాలని సొలిసిటర్ జనరల్ సుప్రీంకోర్టుకు చెప్పుకొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు మరి కాస్తంత సమయం సంపాదించి పెట్టారు. కానీ, జస్టిస్ ఖన్నా ఇచ్చింది మూడువారాలగడువే కనుక, సదరు ప్రభుత్వ సంస్థనుంచి ఇందుకు పూర్తివిరుద్ధమైన నివేదిక వస్తే తప్ప సుప్రీంకోర్టు నుంచి బీరేన్‌ను కాపాడటం అసాధ్యం. ఆయన ఆదివాసీవ్యతిరేక, మైతీ అనుకూల వైఖరులు, విధానాలు పూర్తిగా ఆయన సొంతంకాదని, ఢిల్లీపెద్దల రక్షణల మధ్య ఆయన చెలరేగిపోయారని అందరికీ తెలుసు. పోలీసుల సహకారంతో, వారు అందించిన, వారినుంచి దోచుకున్న ఆయుధాలతో వారి వాహనాల్లోనే ప్రయాణిస్తూ మైతీ మిలిటెంట్ గ్రూపులు కుకీలపై అఘాయిత్యాలకు పాల్పడ్డాయన్న ఆరోపణలను ఈ ఆడియో టేపులు నిజమని నిర్ధారిస్తున్న నేపథ్యంలో, రేపు సర్వోన్నత న్యాయస్థానంలో బీరేన్ ఇరుక్కోవడం ఖాయం. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులకు, కమిటీలకు ఈ టేపులు ఇచ్చినా ఫలితం లేకపోవడంతో, కుకీ హ్యూమన్‌రైట్స్ ఆర్గనైజేషన్ (కోహుర్) సుప్రీంకోర్టును ఆశ్రయించాల్సి వచ్చింది. మణిపూర్‌లో 21 నెలలుగా జరుగుతున్నదేమిటో ఈ టేపులు తేల్చేశాయి. బీరేన్ తప్పుకోవాలని ఆదివాసీ తెగలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నందున, ఇప్పుడు వాళ్ల కాస్తంత శాంత పడవచ్చు. కనీసం ఇప్పుడైనా అందరూ కదిలి క్షతగాత్రంగా మిగిలిన మణిపూర్లో ఉపశమన చర్యలు తీసుకుంటారా? మాయమైన మనుషులు, ధ్వంసమైన ఇళ్లు, ఛిద్రమైన బతుకులు, మానప్రాణాలు తీసే మృగాళ్లు, జీవికకోల్పోయి ఎలా బతకాలో తెలియక కుమిలిపోతున్న కుటుంబాలు మణిపూర్ వర్తమాన ముఖచిత్రం ఇది. అందుకే ఆయుధాలు సమకూర్చుకుని అధికారంలో ఉన్నవారి అండదండలతో ఇన్నాళ్లనుంచీ రెచ్చిపోతున్న ముఠాల ఆటకట్టించటం తక్షణావసరం. వారూ వీరూ తేడా లేకుండా ప్రతీ మిలిటెంట్ గ్రూపునుంచీ ఆయుధాల స్వాధీనం జరగాలి. గాలివార్తలకు గ్రామాలు తగలబడుతూ, అనుమానాలు, భయాల మధ్య పరస్పర అవిశ్వాసంతో ఎవరికివారుగా ఉంటున్న అన్ని తెగలూ, జాతులూ సొంతిళ్లకు చేరి, సయోధ్యతో జీవించగలగాలి. ఇప్పుడు ముఖ్యమంత్రి పగ్గాలు ఎవరికి అప్పగిస్తారనేది కీలకమైన ప్రశ్న. ముఖ్యమంత్రి పదవిని చేపట్టేవారెవరైనా ప్రస్తుత సంక్షోభానికి చరమగీతం పాడగలిగే సత్తా ఉన్న నాయకుడై ఉండాలి. అల్లర్లకు కారణమైన ప్రధానవర్గాల నేతలను చర్చలకు రప్పించడమే కాదు, రాజకీయ నేతలు, ప్రభుత్వాధికారులతోపాటు పౌరహక్కుల నేతలకూ చర్చలలో ప్రాతినిధ్యం కల్పించడం ముఖ్యం. అంతకంటే ముందు, ఇరు వర్గాలు పోలీస్ స్టేషన్ల నుంచి అపహరించిన, అక్రమంగా కూడగట్టుకున్న ఆయుధాలన్నింటినీ ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. మైతీలు, కుకీలమధ్య సోదరభావం పాదుగొని, ఇకపై కలసి మెలిసి జీవించేందుకు అవసరమైన చర్యలు చేపడితే, నిరాశ్రయులైన ప్రజలు ధైర్యంగా స్వస్థలాలకు చేరుకోగలుగుతారు. మణిపూర్‌లో శాంతిసుమాలు విరబూసేందుకు ఆస్కారం ఏర్పడుతుంది. అప్పుడే శాంతి సామరస్యాలు వెల్లివిరుస్తాయి. సంక్షుభిత మణిపూర్ మళ్లీచిగురిస్తుంది. బీరేన్ కారణంగా నిలువుగా చీలిపోయిన సమాజం ఒక్కటికావాలి. ●

# ప్రజావాక్కు



### నేటి ఉచితాలు రేపు డిమాండ్లు

ఎన్నికలవాగ్దానాలలో ఉచితాలనుప్రవేశపెట్టి ఓట్లు దండుకోవడం అన్ని పార్టీలకు ఆనవాయితీగా మారిపోయింది. తరువాతి ఎన్నికలలో మరిన్ని ఎక్కువ ఉచితాలను ఇస్తే తప్ప ఓట్లుపడవు. అప్పట్లో ఎవరో కోర్టుకెక్కితే ఉచితాలు మా పరిధిలోకి రావనిచెప్పింది. ఇంట్లో కూర్చుంటే డబ్బు వట్టి పుణ్యాన వచ్చి పడుతుంటే పనులకెవరు వెడతారు. వెళ్ళినా గతంలోయిచ్చే దానిమీద మూడింతలు అడుగుతున్నారు. సోమరులను తయారు చేయడానికే ఉచితాలు అని కోర్టులే అంటున్నాయి. రాష్ట్ర ఖజానాను ఉచితాలు ఖాళీ చేస్తున్నాయి. ప్రభుత్వాలు ఉపాధి కల్పన చేయలేకపోతున్నాయి. దేశం మొత్తం మీద రాష్ట్రపతి పాలన ఒక ఏడాదిపాటు విధించి ఉచితాలను పూర్తిగా ఉపసంహరించాలి. పనిచేసే ఒపిక ఉన్న వారందరికి వయసుతో నిమిత్తం లేకుండా ఏదోఒక ఉద్యోగం చూపించాలి.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

### రాజీనామానే సరైన పరిష్కారం

ముఖ్యమంత్రి బెరెన్ రాజీనామాతో మణిపూర్ మంటలు ఇకనైనా చల్లారుతాయ్ అనిపిస్తుంది. అయితే ఒక వ్యక్తి రాజీనామాతో అంత మారిపోతుంది. ముఖ్యమంత్రి స్థానంలోని వ్యక్తేసమాజం నిలువునా చిలడానికి కారణమైనప్పుడు వెనుక కేంద్రంఅండదండలు ఉన్నప్పుడు స్పీకర్ స్థానంలోని వ్యక్తి సహా సొంతపార్టీ నేతలే వెనుకఅడుగు వేసిన నేపథ్యం రాజకీయం బయట పడుతుందని లేదా బజారున పడుతుందని భావించిన అధిష్ఠానం ఇకనైనా బీరేన్ను తప్పించాలి.

-భారత అవినాష్, జనగామ

### పూర్తి రోజు కాంప్లెక్స్‌లను నిర్వహించాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం ప్రతినెలా మూడవశనివారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఏర్పాట్లు చేస్తున్నట్లు పాఠశాల విద్యా శాఖ ప్రకటించింది. అయితే ఆ రోజు మెడికల్ లీవ్ తప్ప ఎటువంటి సెలవులు ఉపాధ్యాయులు వినియోగించుకోరాదని నిబంధన విధించడం సరికాదు. సెలవులు అవసరమైన ఉపాధ్యాయులు వినియోగించుకోవడానికి అవకాశం కల్పించాలి. అదే విధంగా ఉదయం పాఠశాల పూర్తి చేసి మధ్యాహ్నం పిల్లలకు భోజనాలు పెట్టించిన తర్వాత ఒంటి గంట లోపల క్లస్టర్ కు హాజరు కావాలని చెబుతున్నారు. కానీ ఇది సాధ్యం కాని పని.

-వాసిలి సురేష్, నెల్లూరు జిల్లా

### కృత్రిమ మేధోవిప్లవం

రానున్న కాలం కృత్రిమమేధదే. ప్రపంచాన్ని పాలించబోతోంది. అందుకు తగ్గట్టుగా సన్నద్ధత చూపని దేశం వెనకబడక తప్పదు. అదే సమయంలో దాన్ని విశ్వమానవ శ్రేయస్సుకి పూర్తిగా ఉపయోగపడేలా జాగ్రత్తవహించాలి. అందులో భాగంగా ఏభైకి పైగా దేశాలు కలిసి ఒక సదస్సు ఫ్రాన్స్‌లో నిర్వహించాయి. అందులో ముఖ్య భూమిక భారత్ తీసుకుంది. రెండో సమావేశం భారత్‌లో జరపబోతున్నట్లు ప్రకటించింది. ఎందుకీ సన్నద్ధత అంటే కృత్రిమమేధ సంబంధిత విజ్ఞానం ఏ ఒక్కరి దగ్గరో పోగుపడి వారి స్వార్థానికే ఉపయోగపడేలా కాకుండా అందరికీ అందడానికి. మేలైన పరిశోధనలు జరిగి, ఆ ఫలాలు ఉమ్మడిగా పొందడానికి. ఇంతవరకూ అమెరికా కృత్రిమ మేధ పరిశోధనల్లో ముందుంది. చాట్ జీపీటీ ద్వారా ప్రపంచానికి ఆ విజ్ఞాన ఫలాన్ని పరిచయం చేసినా, పరిశోధన కొనసాగేందుకు వీలైన సమాచారాన్ని, సాంకేతికతను మిగతా దేశాలకు దూరంగా ఉంచింది. లేదా బాగా ఖరీదైన వ్యవహారంగా ఉంచింది.

-డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

### ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెలుతున్నాయి!

ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దక్షిణ భారత తీర్థయాత్రలు పూర్తిగా వారి వ్యక్తిగతం! అయితే నలభై అయిదు రోజుల క్రితం ఇకపై నెలలో పద్నాలుగు రోజులు ప్రజల్లోనే ఉంటానని చెప్పారు. కానీ ఆ దిశగా అడుగు ముందుకు పడలేదు. ఉప ముఖ్యమంత్రి స్థాయిలో ఉన్నవారు కొంత నిబద్ధత కలిగి ఉండాలని ప్రజలు ఆశిస్తున్నారు! వారు ముఖ్యమంత్రికి కూడా అందుబాటులో లేదన్నది మరో వార్త. వారు తీవ్రమైన నడుం నొప్పితో ఉన్నారని, తనకు అందుబాటులో ఉన్నారని మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు! అయితే సోషల్ మీడియాలో కొంత మంది వారు సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారంటూ ప్రచారం చేశారు! సమాచార లోపం, సరైన వివరణలు లేకుంటే ప్రజలు తప్పుగా అర్థం చేసుకునే ప్రమాదం ఉంది?

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరు జిల్లా

### బిసిలకు న్యాయం చేయాలి

బిసి జనాభా లెక్కలను పునః పరిశీలిస్తామని, సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొనని వారికి మరో అవకాశం కల్పిస్తామని, బిసిలకు చట్టబద్ధతతో కూడిన 42 శాతం రిజర్వేషన్లు కల్పించాకే స్థానికసంస్థల ఎన్నికల నిర్వహిస్తామని మంత్రి ప్రకటించారు. గతంలో మాదిరిగా కాకుండా మాట నిలబెట్టుకోవాలి.

-బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

మనవి
ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## వారు మారకపోతే తాటతీస్తాం..

**- మంత్రి బాలవీరాంజనేయస్వామి వార్నింగ్**



**ఒంగోలు, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వం అక్రమ అరెస్టులు, కక్ష సాధింపులకు పాల్పడటం లేదని మంత్రి బాలవీరాంజనేయస్వామి స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్ ఎదుట మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకల్లో మంత్రి బాల వీరాంజనేయస్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ విచారణలో నిజమని నిర్ధారణ అయితేనే అరెస్టులు చేస్తున్నామని తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కూడా వైసీపీ నేత వల్లభనేని వంశీ దుశ్చర్యల గురించి మాట్లాడామని చెప్పుకొచ్చారు. పార్టీ కార్యాలయాలను కూడా వంశీ, వైసీపీ నేతలు తగులబెట్టారని ఆరోపించారు. ఫిర్యాదు చేసిన వ్యక్తిని కూడా కిడ్నాప్ చేసి తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారని మండిపడ్డారు. హామీలు ఇచ్చిన మేరకు ఏపీలో సూపర్ సిక్స్ పథకాలు అమలు చేస్తున్నామని ఉద్ఘాటించారు. వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పినా నాయకుల పరిస్థితి మారలేదని అన్నారు. రేపు కందుకూరులో స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు పాల్గొంటారని మంత్రి బాల వీరాంజనేయస్వామి తెలిపారు. వైసీపీ నేత వల్లభనేని వంశీ చరిత్ర మొత్తం అరాచకమయమని మాజీ మంత్రి జవహర్ ఆరోపించారు. గన్నవరం పార్టీ కార్యాలయం దాడి ఘటనలో 71వ నిందితుడిగా ఉన్న వంశీ తానంతట తానే వచ్చి కిడ్నాప్ కేసులో ఏ1గా ఇరుక్కున్నారని అన్నారు. కేవలం తాడేపల్లి ప్యాలెస్ పెద్ద సైకో జగన్‌ను సంతృప్తి పరిచేందుకు ఇష్టానుసారం విధ్వంసం సృష్టించారని అన్నారు. కేసు నుంచి తప్పించుకునేందుకు ఎస్సీ యువకుడు సత్యవర్ధన్‌ను బలిపశువును చేద్దామని చూసి అడ్డంగా దొరికారని అన్నారు. తన అహంకార ప్రదర్శనకు ఎస్సీ యువకుడిని తక్కువ మలకన చేయాలనుకున్నారని చెప్పారు. వంశీ లాంటి దుర్మార్గులను సంఘ బహిష్కరణ చేయాలని డిమాండ్ చేశారు. వంశీ లాంటి వారు జైల్లో ఉంటేనే సమాజానికి మంచిదని జవహర్ తెలిపారు.

## నాటి పాపాలకు నేడు శిక్ష అనుభవిస్తున్నారు..

*- తాటిపర్తి చంద్రశేఖర్‌కి విషయ పరిజ్ఞానం తక్కువ వితండవాదం ఎక్కువ*

*- వైపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు*



**యర్రగొండపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

అధికారమదంతో నాడు వైసీపీ నేతలు చేసిన అరాచకాలు అక్రమాలు దౌర్జన్యాలు, పాపాలకు నేడు శిక్ష అనుభవిస్తున్నారని, ఇవి కక్ష సాధింపులు ఎలా అవుతాయని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, యర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇన్‌చార్జ్ గూడూరి ఎరిక్షన్‌బాబు ఒక ప్రకటనలో ధ్వజమెత్తారు. నాడు వైసిపి నాయకుల బరితెగింపు రాజకీయాలకు నేడు మూల్యం చెల్లించుకుంటున్నారని అరాచకాలు చేసి అరెస్టులు చేస్తే మొసలి కన్నీరు కార్చే అలవాటు నిజాల్లో పాల్పవు అన్నారు. నాడు గన్నవరం ఎమ్మెల్యేగా వంశీ చేసిన అరాచకాలు అక్రమాలు అన్ని ఇన్ని కావు,వంశీ గన్నవరం టిడిపి కార్యాలయం పై పట్టపగలు రౌడి మూకల్ని పంపి దాడి చేయించి నా నేతల వాహనాలు తగులబెట్టించి దేశం మొత్తం చూసింది. కానీ ఇది తాటిపర్తి చంద్రశేఖర్ కి కనిపించకపోవడం విడ్డూరం చంద్రశేఖర్‌కి విషయ పరిజ్ఞానం తక్కువ వితండవాదం ఎక్కువ మైక్ ముందు ఉంది కదా ఇష్టానుసారం మాట్లాడితే ప్రజలు చూస్తూ ఊరుకోరు ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ కబ్జాలు,బెదిరింపులకు పాల్పడితే అరెస్టులు చేయరా జగన్‌రెడ్డి పాలనలో వ్యవస్థలన్నీ కుప్పకూలాయి రాష్ట్రంలోని సహజ వనరుల లూటీ చేసి ప్రజలను దోచుకున్నారు.ప్రభుత్వ భూములను ప్రజల ఆస్తుల్ని సైతం కొట్టేశారు అని అన్నారు. వైసిపి హయాంలో పుల్లలచెరువు మండలం సిద్దనపాలెంలో సుబ్బయ్య అనే వైసిపి నాయకుడు ఏకంగా గ్రామాన్ని తన పేరు మీద రిజిస్ట్రేషన్ చేయించుకుని తాకట్టు పెట్టి బ్యాంకులో రుణాలు తీసుకున్నాడు.దీన్ని ప్రశ్నించిన వారిని గ్రామం నుంచి వెలివేసాడు ఇలాంటి వ్యక్తిని అరెస్ట్ చేయకుండా సన్మానాలు చేస్తారా ఇలాంటి కబ్జా కోరులు, రౌడి మూకల్ని వెనకేసుకురావడానికి చంద్రశేఖర్‌కి సిగ్గనిపించడం లేదా తప్పు చేసిన వారిని ఆరెస్ట్ చేస్తే కులం అడ్డుపెట్టుకొని రాజకీయాలు చేస్తారా వైసిపి పాలనా కాలంలో అధికార మదంతో చేసిన ప్రతి ఒక్కరు మూల్యాం చెల్లించుకుంటారు తప్పు చేసిన వారెవరు తప్పించుకోలేరని ఎరిక్షన్‌బాబు అన్నారు.

## వృద్ధాశ్రమంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ఒంగోలులోని ఆశయం వృద్ధాశ్రమంలో జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బీజేపీ అనుబంధ సంఘమైన భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లా బాషా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్. సిద్దాంబీ కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆశయం వృద్ధాశ్రమం నిర్వాహకురాలు డాక్టర్ లీలారాణిని ఘనంగా సత్కరించడం జరిగింది. భారతీయ జనతా మజ్దూర్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు షేక్. ఖలీఫాతుల్లా బాషా మాట్లాడుతూ ఆశయం వృద్ధాశ్రమం నిర్వాహకురాలు లీలారాణి చాలా కాలంగా వృద్ధులను తన ఆశయం వృద్ధాశ్రమంలో తన కన్న బిడ్డల్లా చూసుకుంటూ వారికి అందిస్తున్న సేవలకు ఈ జాతీయ మహిళా దినోత్సవం రోజున ఘనంగా సన్మానం చేయడం జరిగిందని అన్నారు. తనకు ఎన్నో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఈ ఆశ్రమంలో సుమారు 70,80 ఏళ్ళు ఉన్న వృద్దులను వారి కన్నతల్లిగా చూసుకోవడం ఎంతో సంతోషం ఉందని ఆమెకు తమ సహాయ, సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మహిళాను అన్ని రంగలలో చైతన్య వంతులు చేసి నారి శక్తిని పెంచాలని అనేక సంక్షేమ పథకాలు ఇస్తున్నారని ముఖ్యం గా గ్రామాల్లో మరుగుదొడ్లు కుడా లేని దశలో మహిళ్ళలుఇబ్బంది పడ్తున్నచూసి స్వచ్ఛ భరత్ కార్యక్రమం భాగంగా మరుగుదొడ్లు నిర్మిచ్చారని, మహిళ్లలకు పూర్తిస్థాయిలో రక్షణకూడా కల్పించ్చారన్నారు ఇంకా ఈ కార్యక్రమంలో ఆశ్రమంలోని పలువురు వృద్ధులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మస్తాన్‌కు పలువురు ఘననివాళులు


**సంతమాతలపాడు, ప్రభాతవార్త**



సంతమాతలపాడు మండలం మైనంపాడు గ్రామంలో శుక్రవారం రాత్రి జరిగిన సంస్కరణ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు గొడుగు మస్తాన్ కు సంతనూతలపాడు ఎంపీపీ బుడంగుంట విజయ, నాగేశ్వరరావు దంపతులు, జడ్పిటిసి దుంపా రమణమ్మ, సంతనూతలపాడు మండల వైసీపీ కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి దంపతులు, వైసీపీ ఎంపీపీ తన్నీరు రాగమ్మ వైసీపీ సీనియర్ నాయకులు బోలినేని కృష్ణయ్య, మైనంపాడు సర్పంచి డి రమణ, ఎంపీటీసీ ఏ రాజకుమారి, మైనంపాడు గ్రామ అభివృద్ధి నాయకులు, టిడిపి నేత ఆళ్ల అవినాష్, జిల్లా సిపిఎం కార్యదర్శి షేక్ మాబు, జనసేన నాయకులు నూక తోటి ఈశ్వరరావు తదితరులు ఘన నివాళులర్పించారు. మస్తాన్ చిత్రపటానికి పూలమాలలు వేసి వారి కుటుంబ సభ్యులు, కుమారులు డాక్టర్ మస్తాన్, షేక్ అబ్దుల్లా, షేక్ కాలేషా లకు పలువురు తమ తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు, మద్దులూరు, లక్ష్మీపురం సర్పంచులు దర్శి నాగమణి, ఎం శైలజ, రామానాయుడు, చీమకుర్తి మండల వైసీపీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, సొసైటీ మాజీ అధ్యక్షులు దుంపా ఎల్లమందా రెడ్డి, ఎంపీటీసీ ఎస్.కె రంతుల్లా, సిపిఎం నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు, కే సుబ్బారావు, మండల సిపిఎం కన్వీనర్ కే పెద్దబ్బాయి, నియోజకవర్గ వైసిపి గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు దమ్మల శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ జి సుబ్బారావు,ఐ. వి సుబ్బయ్య, మాజీ సర్పంచ్ ఆర్ సీతారామయ్య,, గ్రామాల నాయకులు ఎస్ కే అల్లి సాహెబ్, బస్సు మస్తాన్, ఎస్.కె కాలేశా వలి, ఎం వెంకట్రావు, పెరుగు సుబ్బారావు, పి. రామారావు, గణేష్, ఆకుల బ్రహ్మయ్య, ఎం అమర్నాథ్, మండవ వెంకటనారాయణ, పూర్ణ, పెరుగు కృష్ణ, కత్తినేని శ్రీనివాస్ రెడ్డి, వల్లెపు శీను, కే నాగ ఆంజనేయులు కత్తి నేని శ్రీనివాస్ రెడ్డి, కరిచేటి నరసింహారావు, మన్నం వెంకట్రావు, పి గంగయ్య, టిడిపి, వైసిపి, జనసేన, కాంగ్రెస్ పార్టీ, సిపిఎం, నాయకులు, పలువురు ఉద్యోగులు, నూర్ భాషా సంఘ నాయకులు, తదితరులు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్, జిల్లా నూర్ భాషా సంఘం అధ్యక్షులు గురువు మస్తాన్ కు ఘన నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## వైసిపి నాయకుడు చిలుకూరి భాస్కర్ రెడ్డిని పరామర్శించిన మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్

**త్రిపురాంతకం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో వైసిపి నాయకుడు చిలుకూరి భాస్కర్ రెడ్డిని మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ శుక్రవారం భాస్కర్ రెడ్డి నివాసంలో పరామర్శించారు. చిలుకూరి భాస్కర్ రెడ్డి ఇటీవల పెరాలసిస్ రావడంతో గుంటూరు ఉదయ్ హాస్పిటల్ నందు చికిత్స పొంది త్రిపురాంతకం తన నివాసం నందు విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఆదిమూలపు సరేష్ తెలుసుకొని ఆయన నివాసానికి చేరుకొని ఆయనను ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. పిజియో థెరఫీ చేయించుకొని మంచిగా విశ్రాంతి తీసుకుంటూ త్వరగా కోలుకోవాలని మాజీ మంత్రి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కోట్ల సుబ్బారెడ్డి, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ ఛైర్మన్ రాచ గొర్ల సుశీల, వెంకట పిచ్చయ్య యాదవ్, తదితర నాయకులు, వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రకాశం



తెలుగు జాతీయ దినపత్రిక **వార్త**

## మద్దిపాడు పోలీస్‌స్టేషన్లో ఫోక్సో ఎస్సీ ఎస్టీ కేసునమోదు

**మద్దిపాడు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**

స్థానిక పోలీస్ స్టేషన్ లో శుక్రవారం రాత్రి ఫోక్ షో, ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం: మండల కేంద్రంలో ఒంగోలు నేతాజీ కాలనీకి చెందిన మాగంటి గోపి మద్దిపాడు సెంటర్ నందు పుల్కా పాయింట్ లో పనిచేస్తూ సంవత్సరం క్రితం ఒక బాలికను ఇంస్టాగ్రామ్ లో పరిచయమై మాయమాటలతో లోపరుచుకున్నాడు. ఈ నేపథ్యంలో ఈ నెల 9వ తేదీ ఆ బాలికను తీసుకొని వెళ్ళిపోయాడు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి వారి సెల్ఫోన్ డేటా ఆధారంగా వారిని కృష్ణా జిల్లా నూజివీడులో గుర్తించారు.శుక్రవారం ఉదయం స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి,ఈ నేపథ్యంలో ఒంగోలు మహిళా పోలీస్ స్టేషన్ నందు వారిని విచారణ చేయగా ఆ బాలికను శారీరక వేధింపులు గురిచేశాడని నిర్ధారించి ఒక దళిత బాలికను ఈ విధంగా చేయడం తో పాటు తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు అతనిపై ఎస్సీ ఎస్టీ కేసు, ఫోక్ షో కేసును నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై బి శివరామయ్య తెలిపారు.

## దామోదరం సంజీవయ్య జీవితాన్ని నేటి యువతకు ఆదర్శం

**- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి**

**ఒంగోలు, ప్రభాతవార్త**





ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ, మాల కార్పొరేషన్ ఛైర్మన్ విజయ్ కుమార్, పలు సంఘాల నాయకులతో కలిసి ఆయన పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదరికంలో పుట్టినప్పటికి ఉన్నత చదువులు, ఉన్నత వ్యక్తిత్వంతో ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు వంటి ఎన్నో పదవులను అధిష్టించిన వ్యక్తి సంజీవయ్య అన్నారు. ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి ఆయన ఎన్నో సంస్కరణలకు శ్రీకారం చుట్టారన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత విలువలు, అంకితభావానికి నిదర్శనం సంజీవయ్య జీవితం అన్నారు. ఆయన ఆశయాలను నేటి తరం నాయకులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు. మేయర్ మాట్లా డుతూ కష్టపడి అంచెలంచెలుగా ఎదిగి ముఖ్యమంత్రి స్థాయికి చేరుకొన్న సంజీవయ్య జీవితం ఎంతో మందికి ఆదర్శప్రాయ మన్నారు. ముఖ్యమంత్రి గా ఆయన వితంతు, వృద్ధాప్య పెన్షన్లు, లా -కమీషన్, ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్‌లు, అనేక భూ సంస్కరణల వంటి కార్యక్రమాలు చేపట్టిప్రజలకు ఎంతో సేవ చేశారని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సాంగిక సంక్షేమ అధికారి లక్ష్మా నాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ అర్జున్ నాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి అంజల, ఐసీడీఎస్ పీడీ హేనా సుజన్, మైనార్టీ కార్పొరేషన్ ఈడీ ధనలక్ష్మీ, దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడీ అర్చన, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదిలక్ష్మీ, ఏపీఎస్‌డబ్ల్యూఆర్‌ఈఎస్ జిల్లా కోఆర్డినేటర్ జయ, దళిత సంగాల నాయకులు నీలం నాగేంద్ర, బిళ్ళా చెన్నయ్య, దారా అంజయ్య, యాదాల బుజ్జి, కాకుమాను రవి, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి ద్వారా ప్రజలకు మేలు చేసే పనులు చేపట్టండి

**- డ్వామా పిడి జోసెఫ్ కుమార్**







**రాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**

ఉపాధిహామీ పథకం ద్వారా ప్రజలకు మేలు చేసే పనులను చేపట్టాలని డ్వామా(జిల్లా నీటి యాజమాన్య సంస్థ) ప్రాజెక్టు డైరెక్టర్ జి జోసెఫ్‌కుమార్ అన్నారు. 2023 ఏప్రెల్ 1 నుండి 2024 మార్చి 31 వరకు మండలంలో జరిగిన ఉపాధి హామీ పనులపై స్థానిక ఎంపిడిఓ కార్యాలయం ఆవరణంలో ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి అధ్యక్షతన ప్రజా వేధిక కార్యక్రమం నిర్వహించగా ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24 సంవత్సరానికి సంబంధించి ఉపాధిహామీ పథకం ద్వారా మండలంలో దాదాపు 473పనులు జరిగాయని ఈ పనులకు సంబంధించి రూ.9,32,51,914లు నిధులు ఖర్చుచేయడం జరిగిందన్నారు. జరిగిన పనులు సరిగ్గా జరియాగాయ లేదా ఏవైనా లోటుపాట్లు ఉన్నాయా అనే విషయాలపై సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేపట్టిందని తనిఖీ బృందం ద్వారా సేకరించిన సమాచారంతో ప్రజా వేదిక నిర్వహించి ప్రజల సమక్షంలో చర్చించడం జరిగిందన్నారు. జరిగిన పనుల్లో అక్కడక్కడా చిన్నపాటి తేడాలు ఉన్నాయని వాటికి సంబంధిత సిబ్బందిని వివరణ కోరామని నిజంగా ఏవైనా తేడాలు ఉన్నట్లు రుజువైతే వారి నుండి రికవరీ చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 2024-25సంవత్సరానికి సంబంధించి చేపట్టే పనులు ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలని నిరుపయోగ్యమైన పనులు చేపట్టి నిధులు వృదా చేయొద్దని అన్నారు. ముఖ్యంగా ప్రతి గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన సిబ్బందికి సూచించంఆరు. నిధులు మంజూరు చేయడం జరుగుతుందని శనివారం నుండి ఈ కార్యక్రమాల ప్రారంభానికి శ్రీకారం చుట్టడం జరుగుతుందని అన్నారు. స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా లక్ష ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్దేశించిందని అందులో భాగంగా మన జిల్లాలో 470 పంచాయితీల్లో 15వేల ఇంకుడు గుంతలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలు జారీ చేశారని ఆమె ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం శనివారం అనగా నేటి నుండి జిల్లా వ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగస్వాములను చేసి కార్యక్రమాలు ప్రారంభించాలని ఆయన సిబ్బందికి సూచించారు. ఇకపోతే పనులు కావాలని అడిగిన ప్రతిఒక్కరికి పనులు కల్పించాలని, చేసే పనులు సరిగ్గా ఉండాలని సిబ్బంది బాధ్యతగా పనులు చేయించాలని తెలిపారు. విధుల్లో నిర్లక్ష్యం వహించి ప్రజలచేత పిర్యాదులు వచ్చే విధంగా వ్యవహరించవద్దని అలా వ్యవహరించినందుకు మండలంలో 5మంది ఫీల్డ్ అసిస్టెంట్లను విధుల నుంచి తొలగించామని మిగతా సిబ్బంది అలాంటి పరిస్థితి తెచ్చుకోవద్దని అన్నారు. చిన్నగానిపల్లె, సోమిదేవిపల్లె, గుడిమెట్ట, సత్యవోలు, యడవల్లి ఫీల్డ్ అసిస్టెంట్లు తొలగించిన వారిలో ఉన్నారని ఆయన తెలిపారు. ఉపాధి ద్వారా చేపట్టే పనులు ప్రజాభీష్టం మేరకే జరగాలని స్థానిక నేతలు, ప్రజా ప్రతినిధులు, సిబ్బంది సంయుక్తంగా తీర్మాణించుకొని పనులను ఎంచుకొని వాటిని చేపట్టాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పిడి జోసెఫ్ కుమార్‌కు ఎంపిడిఓ ఎస్ వెంకటరామిరెడ్డి కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బందితో కలిసి స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయనను శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్‌టిఎఫ్ ఎం కోనయ్య, జిల్లా విజిలెన్స్ అధికారి పి ఝాన్సీ, అంబుడ్స్ మెన్ (విచారణ అధికారి) వై శ్రీకాంత్ రెడ్డి, బేస్తవారిపేట క్లస్టర్ ఉపాధి హామీ ఏపిడి ఎస్ భాస్కరరావు, ఎస్‌ఆర్‌పిటి వెంకటేశ్వరరావు, ఉపాధి హామీ ఏపిఓ పి మోషే, ఇన్చార్జి ఏపిఓ కె శ్రీనివాస్ రెడ్డి, ఈసి జే నాగేశ్వరరావు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఈజిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ కార్యాలయంలో అందుబాటులో లేని రెవెన్యూ సిబ్బంది

*- మిగతావారేరి అని ఆరా తీసిన సబ్ కలెక్టర్*

*- అందుబాటులో లేని సిబ్బంది పట్ల అసహనంతో అవాక్కైన సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్*

*- ఆకస్మికంగా తనిఖీ చేసిన మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకటత్రివినాగ్*

**పెద్దదోర్నాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



పెద్దదోర్నాల మండల రెవెన్యూ కార్యాలయాన్ని మార్కాపురం సబ్ కలెక్టఅన సహదిత్ వెంకట త్రివినాగ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ సమయంలో మండల రెవెన్యూ కార్యాలయంలో తహాశీల్దార్ కిన్నెర శాంతి, డిప్యూటీ తహాశీల్దార్ సాలమ్మ, వీఆర్వోలు, ఇతర సిబ్బంది అందుబాటులో లేరు. దీంతో సబ్ కలెక్టర్ అవాక్కయ్యారు. రెవెన్యూ అధికారుల కోసం కార్యాలయం వద్ద అర్జీదారులు వేచి ఉండటం సబ్ కలెక్టర్ గమణించారు. కార్యాలయంలో అందుబాటులో ఉన్న సిబ్బందిని మండల తహాశీల్దార్, డిప్యూటీ తహాశీల్దార్, మిగతా సిబ్బంది ఎక్కడ ఉన్నారు..? ఒక వేళ కార్యాలయానికి వచ్చి ఉంటే ఎందుకు ఇక్కడ లేరని సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్ సిబ్బందిని ఆరా తీశారు. దీంతో అయోమయంలో పడ్డ సిబ్బంది నీళ్ల నమిలారు. రెవెన్యూ సిబ్బంది పని తీరుపై సబ్‌కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు. చరవాణి ద్వారా తహశీల్దార్ ఎక్కడున్నారో



తెలుసుకునే ప్రయ త్నం చేశారు. తహాశీల్దార్, డిప్యూటీ తహాశీల్దార్, సర్వేయర్ చిన్న దోర్నాల గ్రామంలో భూ రీసర్వే కోసం వెళ్లారని సిబ్బంది చెప్పారు. తహాశీల్దార్ నిన్న కార్యాలయానికి వచ్చిందా..? అని సిబ్బందిని అడగ్గా తహాశీల్దార్ నిన్న రాలేదని తెలిపారు. దీంతో వీడియో కాన్ఫరెన్స్ అయినా నిర్వహించారా..? అని అడిగారు. విసి నిర్వహంచామని, కరెంటు లేదని సిబ్బంది తడబడి చెప్పడంతో ఆయన అసహనం వ్యక్తం చేశారు. వీడియో కాన్ఫరెన్స్‌లో నేనేమి చెప్పానని వీఆర్వో సునితను ప్రశ్నించారు. వీడియో కాన్ఫరెన్స్ వివరాలు వీఆర్వో సునీత సబ్ కలె క్టర్‌కు వివరించారు. తహాశీల్దార్ కార్యాలయంకు వచ్చిన అర్జీదారులను సబ్ కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. తాను రెండు రోజులుగా రెవెన్యూ కార్యాలయానికి వస్తున్నానని, తహాశీల్దార్ కార్యాలయానికి రాలేదని అర్జీదారుడు దేశవత్ కృష్ణ నాయక్ సబ్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించి సిబ్బంది పట్ల ఇకపై మాటలతో చెప్పనని పెన్ను పెడితే ఏమైతాదో తెలుసా అని సిబ్బందిని సున్నితంగా హెచ్చరించారు. ఎవరు విధులకు హాజరవుతున్నారో, ఎవరు ఏం చేస్తు న్నారో ప్రజల నుండి తనకు సమాచారం వస్తూనే ఉందని, ఇకపై క్షేత్రస్థాయిలో విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగు తుందని మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట్ త్రివినాగ్ తెలి పారు. సబ్ కలెక్టర్ తనిఖీ సమయంలో ఆర్ఐ ప్రసాద్, వీఆర్వో సునీత, కార్యాలయ సిబ్బందితో కొందరు ఉన్నారు.

## ద్విచక్ర వాహనదారుడు మృతి



**పొన్నలూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

పొన్నలూరు గ్రామానికి చెందిన పందిళ్ల మధుబాబు(27) శుక్రవారం రాత్రి సుమారు 7గంటల సమయంలో తన ద్విచక్ర వాహనంపై పొన్నలూరు నుండి కందుకూరు వెళ్తుండగా మార్గమధ్యంలో కోల్డ్ స్టోరేజీ వద్దకు వెళ్లే సరికి పోలంలో నుండి రోడ్డుపైకి ఒక్క సారిగా గేదెలు అడ్డురాగా వాహనదారుడు వాటిని గుద్దుకుని రోడ్డుపై పడి తలకు బలమైన గాయాలు అయి అక్కడిక్కడే మృతి చెందగా అంతట విషయం తెలుసుకున్న పొన్నలూరు ఎస్సై సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కందుకూరు గవర్నమెంట్ హాస్పిటల్‌కి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



## వికృత చేష్టలు చేసిన ఉపాధ్యాయుడికి గ్రామస్తులు దేహశుద్ధి

**కురిచేడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



వికృత చేష్టలు చేసిన ఉపాధ్యాయుడికి గ్రామస్తులు శుక్రవారం దేహశుద్ధి చేసిన ఘటన మండలంలోని వీవై కాలనీలో జరిగింది. తెలిసిన సమాచారం మేరకు.. వేముల వెంకటరవికుమార్ అనే ఉపాధ్యాయుడు పడమర నాయుడుపాలెం పరిధిలో గల వీవైకాలనీ ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నాడు. శుక్రవారం నాడు అదే పాఠశాలలో పని చేస్తున్న వంట మనిషిపై దురుసుగా ప్రవర్తించి చేయి చేసుకున్నాడు. ఈ క్రమంలో ఆమె జాకెట్ కూడా చిరిగింది. ఆమె ఎంత వాదించిన వినకుండా దాడిచేస్తూనే ఉన్నాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు అతనిని మందలించారు. అయినప్పటికి అతని తీరు మార్చుకోకుండా వారిపై కూడా తిరగబడ్డాడు. ఒకరిద్దరి పై చేయి చేసుకున్నాడు. దీంతో ఆగ్రహించిన గ్రామస్తులు సదరు ఉపాధ్యాయుడిని చెట్టుకు కట్టేసి బాగాదేహ శుద్ధి చేశారు. అనంతరం ఓ కరెంటు స్తంభానికి కట్టేసి కురిచేడు పోలీసులకు సమాచారం ఇచ్చి అప్పగించారు. గతంలో కూడా ఇతను దురుసు ప్రవర్తన వల్ల,



మాటల వల్ల సస్పెండ్ అయ్యాడు. అంతే కాకుండా ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థుల పట్ల కోపం ప్రదర్శిస్తూ దురుసుగా మాట్లాడుతుండేవాడని గ్రామస్తులు తెలిపారు. అతను పాఠశాలలో ఉండగా విద్యార్థులు పాఠశా లకు వెళ్లాలంటేనే భయపడుతున్నారని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన ఘటనలో గాయపడిన ఉపాధ్యాయుడిని పోలీసులు కురిచేడుకు తరలించి ఓ వైద్యశాలలో చికిత్స చేయించారు.

## రెవెన్యూ శాఖలో పదోన్నతి అర్హత కలిగిన వారికి శిక్షణా కార్యక్రమం

**మద్దిపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లాలో రెవెన్యూ శాఖలో పని చేస్తున్న పదోన్నతికి అర్హత కలిగిన 19 మంది జూనియర్ సహాయకులు, వీఆర్వోలు, సర్వే శిక్షణ ముగించుకొని తదుపరి జిల్లా ప్రణాళిక శాఖ వారి శిక్షణలో భాగంగామండలం పరిధి దొడ్డవరప్పాడులో రైతు నాగినేని వెంకటరావు పొలంలో పంట దిగుబడి ప్రయోగ పరీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉపగణాంకాధికారి ఎంవీ వాసుదేవరావు శిక్షకులకు పొలంలో దిగుబడిని ఎలా అంచనా వేయాలో శిక్షకులకు తెలియపరిచారు. ఇటువంటి పరీక్ష ద్వారానే పంట దిగుబడిని అంచనా వేస్తామని వారికి తెలిపారు. ప్రతికూల పరిస్థితుల్లో నష్టాన్ని అంచనా వేయాల్సిన క్రమంలో కూడా ఈ విధానం పనికొస్తుందని ప్రతి మండలంలో ఉండే సహాయ గణాంక అధికారి ఇటువంటి పరీక్షలు నాలుగు చోట్ల నిర్వహించి నష్టాన్ని అంచనా వేస్తారని అన్నారు. క్షేత్రస్థాయిలో శిక్షణ నిమిత్తం వీరందరిని తీసుకువచ్చినట్లు ఆయన తెలిపారు. శిక్షణ పొందుతున్న వారు సందేహాలను వ్యక్తం చేయగా ఆయన ఆ సందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో వారి వెంట మద్దిపాడు ఏఎస్ఓ విజయలక్ష్మి, సంతనూతలపాడు ఏఎస్ఓ సుధాకరరావు, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ ప్రసన్న, వీఆర్ఏ రాఘవులు పాల్గొన్నారు.

## 20న మండల స్థాయి అధికారులతో రివ్యూ

**మర్రిపూడి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని అన్ని శాఖలపై మండల స్థాయి అధికారులతో రాష్ట్ర మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య రివ్యూ చేయనున్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు ఈనెల 20న రివ్యూ జరగనుంది. కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు, జనసేన పార్టీ నాయకులు, బీజేపీ పార్టీ నాయకులు, ఎన్టీఏ కార్యకర్తలు పాల్గొనాల్సిందిగా కోరారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి - వైద్యాధికారి వీరబాబు

**మర్రిపూడి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని మర్రిపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి వీరబాబు అన్నారు. మండల కేంద్రమైన మర్రిపూడిలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. గౌడస్ కాలనీ, నడిగడ్డ, పడమటి బజారులో ఇల్లు తిరిగి జ్వర పీడితులను గుర్తించారు. వ్యాధులపై సూచనలు, సలహాలు ఇచ్చారు. 110 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. ఆయన వెంట ఏఎన్ఎంలు, ఎంఎల్‌పీహెచ్, స్టాఫ్ నర్స్, ఆశాలు పాల్గొన్నారు.

## బంగారు బాల్యం కార్యక్రమంలో భాగస్వాములు కావాలి

**వెలిగండ్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా ఆధ్వర్యంలో బంగారు బాల్యం కార్యక్రమంపై అధికారులతో శుక్రవారం ఉదయం సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీఓ షేక్ మహబూబ్ భాషా మాట్లాడుతూ అధికారుల సమన్వయంతో మండలంలో బంగారు బాల్యం కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు. ఐసీడీఎస్, స్కూల్ ఎడ్యుకేషన్, సమన్వయంతో పాఠశాలలో ఎటువంటి డ్రాపౌట్స్ లేకుండా చూడాలని కోరారు. ప్రతి పాఠశాలలో నోడల్ అధికారిణి నియమించి కార్యక్రమాలు సక్రమంగా జరిగే విధంగా చూడాలన్నారు. ఇమ్యూనైజేషన్ హెల్త్ చెకప్ సమయంలో ఐసీడీఎస్, హెల్త్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ మహబూబ్ భాషా, విద్యాశాఖ అధికారి దాస్ ప్రసాద్, ఈఓపీఆర్డీ ఒంగోలు అన్నమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు బీసీ కేటగిరి సబ్సిడీ రుణాలకు తుది గడువు

**మద్దిపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండల పరిధిలోని అన్ని గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈడబ్ల్యూఎస్, బీసీ కేటగిరి సబ్సిడీ రుణాల తుది గడువు నేటితో ముగిస్తుందని ఇన్‌ఛార్జి ఎంపీడీఓ ఎస్‌వీ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఈడబ్ల్యూఎస్, బీసీ వర్గాలకు అన్ని గ్రామాల్లో సబ్సిడీ రుణాల పొందేందుకు రాష్ట్ర ప్రభుత్వం సదుపాయం కల్పించిందని దరఖాస్తుల స్వీకరణ 15వ తేదీ శనివారం 5గంటల వరకు పొడిగించారని దరఖాస్తుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## నేడు 347 ఇంకుడు గుంతలకు శ్రీకారం

**మద్దిపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

శనివారం మండల పరిధిలో ఆయా గ్రామాలలో 347 ఇంకుడు గుంతలు తవ్వకం, ప్రారంభోత్సవాన్ని శ్రీకారం చుడుతున్నామని ఒంగోలు క్లష్టర్ డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు డైరక్టర్ వెంకటేస్వామి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల పరిధిలోని 22 గ్రామ పంచాయతీల్లో పలు గ్రామాల్లో మొత్తం 347 ఇంకుడు గుంతలను తవ్వి ప్రారంభిస్తామని ఈ ఇంకుడు గుంతలకు 6వేల రూపాయల ఖర్చును ఉపాధి హామీ నిధులతో ప్రభుత్వమే చెల్లిస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ అధికారులు అందరూ సహకరించాలని ఆయన కోరారు.

## రాష్ట్ర బడ్జెట్లో వెలుగొండ ప్రాజెక్టుకు 2 వేల కోట్లు కేటాయించాలి

- మండల రైతు సంఘం నాయకులు రాయల మాలకొండయ్య

**వెలిగండ్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



అన్ని రంగాల్లో అత్యంత వెనుకబడిన తీవ్రమైన కరువు, నిరంతరం వలసలకు గురి అవుతున్న ప్రాంతం పశ్చిమ ప్రకాశం. సాగునీరు లేక రైతుల ఆత్మహత్యలు నిరంతరం ఉంటున్నాయి. సురక్షితమైన తాగునీరు సైతం అందక కిడ్నీ సమస్య బాధితుల సంఖ్య అధికంగా ఉన్న ప్రాంతం పశ్చిమ ప్రకాశం ఈ ప్రాంత అభివృద్ధికి ఏకైక పరిష్కారం శ్రీ పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు పూర్తి కావడమే. దేశంలోనే అత్యంత తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు వచ్చే ఈ ప్రాజెక్టు పూర్తి చేయడానికి ప్రభుత్వాలు తగిన శ్రద్ధ వహించడం లేదని వారన్నారు. శుక్రవారం వెలిగండ్ల మండల కేంద్రంలో కరపత్రాలు పంపిణీలో భాగంగా వారు మాట్లాడుతూ వెలిగండ్ల మండలంలో 17600 ఎకరాలు పారుదలకు సిద్ధంగా ఉండగా, ఎనిమిది ఐరిగేషన్ చెరువుల కింద 4వేల ఎకరాలు కూడా ఉన్నాయని, ఈఎనిమిది ఐరిగేషన్ చెరువులకి నీరు వదిలితే భూగర్భ జలాలు పెరుగుతాయని, తాగునీటి వసతి అవకాశం ఉంటుందని వారన్నారు. పశ్చిమ ప్రకాశం వెనుకబాటు పోవాలంటే రాష్ట్ర బడ్జెట్లో వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2వేల కోట్లు కేటాయించి, 2025 వరద సీజన్ నాటికి వెలిగొండ ప్రాజెక్టు నీరు విడుదల చేయాలని, నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ వెంటనే చెల్లించాలని, యువతీ యువకులకు కటాఫ్ తేదీని పెంచాలని వెలుగొండ జలాల సాధనకై సిద్ధం కావాలని పరివాహక మండలాల ప్రజలకు ఏపీ రైతు సంఘం పిలుపునిచ్చారు. ఈనెల 20న మండల అధికారుల వద్దకు రాయబారాలు నడపనున్నామని మండలంలో ఉన్న రైతులు, ప్రజలు విరివిగా పాల్గొనాలని, ప్రజా ఉద్యమాలలో అన్ని తరగతుల ప్రజలు విరివిగా పాల్గొనాల్సిందిగా వారు విజ్ఞప్తి చేశారు.

## తొలితరం దళిత శిఖరం దామోదరం సంజీవయ్యకు ఘన నివాళులు

**త్రిపురాంతకం, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త) :**



పట్టణంలోని స్థానిక అంబేద్కర్ కాలనీ కళ్యాణమండపంలో శుక్రవారం దామోదరం సంజీవయ్య 104 జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ ఎం శ్రీనివాసరావు, ఎంపిపి గొట్టిముక్కుల రిజ్వా ప్రసాద్, ఎర్రగొండపాలెం నియోజకవర్గ మాల ఐక్యత వేదిక అధ్యక్షులు ఎలికల కోటేశ్వరరావు, ఉపాధ్యక్షులు అడిపె సుందర కుమార్లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర దళిత ముఖ్యమంత్రిగా, కేంద్ర మంత్రిగా, మంత్రిగా అత్యున్నత పదవులు నిర్వహించారని సంగీతం, సాహిత్యం, నాటక రంగంలో ప్రావీణ్యత సంపాదించిన నాయకుడు, హైదరాబాదు నగరం చుట్టూ పారిశ్రామిక వాడలను నెలకొల్పడానికి శ్రీకారం చుట్టిన నాయకుడు దేశంలో మొదటి సారి వృద్ధులకు పింఛన్లు పథకం తీసుకొచ్చిన గొప్ప నాయకుడని కొనియాడారు. రాజకీయాల్లో అడుగుముందుగా కుల వివక్షతను ఎదుర్కొన్నా నాయకుడని దేశంలో ఉన్నత పదవులు అనుభవించిన అతి సామాన్యంగా బ్రతికి రాజకీయాల్లో నీతిమంతునిగా పేరు తెచ్చుకున్న నాయకుడు దామోదరం సంజీవయ్య అని కొనియాడారు. దామోదరం సంజీవయ్య జయంతిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర ప్రజలు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలబాలికలందరికి ఆధార్ కార్డులు చేయించుకోవాలి

- యంపిడివో శ్రీనివాసులు

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం యర్రగొండపాలెం యంపిడివో కార్యాలయంలో బంగారు బాల్యం అనే కార్యక్రమంపై అధికారులకు యంపిడివో శ్రీనివాసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 0-5సంవత్సరాలలోపు ఉన్నటువంటి బాల బాలికలందరికి కూడా సకాలంలో బర్త్ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు తల్లిదండ్రుల సహాయంతో చేయించాలని ఆయన తెలిపారు. ప్రభుత్వం నుండి వచ్చె సదుపాయాలు కల్పించాలని ఆయన తెలిపారు. యంఇఓ పి.ఆంజనేయులు మాట్లాడుతూ బాల కార్మికుల్ని గుర్తించి తిరిగి బడిబాట పట్టించే విధంగా అవగాహన కార్యక్రమాలు చేసి బాలల అందరికీ మంచి బంగారు భవిష్యత్తును కలిగించాలని ఆయన తెలియజేశారు. అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు మాట్లాడుతూ గ్రామల్లో ఎక్కడైన బాల్యవివాహాలు జరగకుండా ఆవగాహన కార్యక్రమాలు ఎంతో అవసరం ఉందని వారు తెలిపారు. స్వచ్ఛంద సమస్థ ఎపియం మందా మరియ బాబు మాట్లాడుతూ బాలలకు అన్ని గ్రామాలలో స్కూళ్లకు సంబంధించిన ఆట స్థలాలు ఉండే విధంగా అధికారులు సహాయ సహకారాలు అందించాలని, గ్రామీన ప్రాంతంలో ఉండే చెంచు గిరిజనుల బాలలు చెడు వ్యవనాలకు దూరంగా ఉండే అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో యంపిడివో శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి ఈ.రాజశేఖరరెడ్డి, డాక్టర్ ఆదిత్య ఐసిడిఎస్ సూపర్ వైజర్లు ఎ.పద్మజ, కె.వి.సుబ్బమ్మ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతి,యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

- గూడూరి ఎరిక్షన్‌బాబు

**యర్రగొండపాలెం, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రనైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు జిల్లా ఉపాధి కార్యాలయం డీడప్ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం యర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆడిటోరియంలో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా య ర్రగొండపాలెం నియోజకవర్గ తెలుగుదేశంపార్టి ఇన్‌చార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు హజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకుల కోసం అధికారులతో, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడి మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశన్ని నిరుద్యోగులు ఉపయోగించుకోవాలని ఆయన అన్నారు. తాను నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతి, యువకుల కోసం ఎల్లపుడు అండగా ఉంటానని ఇటువంటి జాబ్ మేళా కార్యక్రమాలు ఇంకా ఈ నియోజకవర్గంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ రోజు జాబ్ మేళా కార్యక్రమంలో 20కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారని 270మంది నిరుద్యోగులు హాజరు కావడం జరిగిందని అందులో 96మంది వివిధ కంపెనీలలో ఉద్యోగాలకు సెలెక్ట్ కావడం జరిగిందన్నారు. ఇంక కొంతమంది కొన్ని కంనెనీలల్లో ప్రతినిధులు సెలెక్ట్ చేయడం జరుగుతుందన్నారు. సెలక్ట్ కాని వారి నిరుచ్ఛాహ పడవద్దని ఇంకా ఎన్నో జాబ్ మేళాలు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ జాబ్ మేళా కార్యక్రమంలో తహశీల్దార్ మల్లికార్జుననాయుడు, జె రవితేజ యాదవ్‌జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి, రజనీకాంత్ జేడియం, సిడ్‌ఆఫ్, జె.రాజారావు జిల్లా ఉపాధి కల్పనాధికారి, తెలుగుదేశంపార్టీ నాయకులు చేకూరి సుబ్బారావు, కామేపల్లె వెంకటేశ్వర్లు, యం.మంత్రు నాయక్, వేగినాటి శ్రీను, రెంటపల్లె సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటమార్పిడితో అధిక దిగుబడులు సాధ్యం

**సంతమాగులూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ఏటా పంట మార్పిడి విధానాన్ని అవలంబించాలని తద్వారా దిగుబడితో పాటు లాభాలు గడించవచ్చని ఉద్యానశాఖ అధికారి హనుమంతునాయక్ రైతులకు సూచించారు. శుక్రవారం సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడు, మామిళ్లపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన మిరప, బొప్పాయి తోటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మిరప, బొప్పాయి పంటలలో ఉన్న ప్రధాన సమస్యలు నల్ల తామర పురుగు, కాయకుల్లు, ఆకుమచ్చ, పూత రాలిపోవడం వంటి తెగుళ్ల నివారణకు చర్యలు వివరించారు. ముఖ్యంగా నల్ల తామర పురుగుకి కొన్ని రకాల పాత తరం మందులను పిచికారి చేసుకోవాలని సూచించారు. అలాగే సూక్ష్మపోషకాలు వాడకంపై దృష్టి పెట్టాలని చెప్పారు. కార్యక్రమంలో హార్టికల్చర్ కన్సల్టెంట్ కే.విష్ణుమూర్తి, రైతు సేవా కేంద్రం సిబ్బంది రవికిరణ్ పాల్గొన్నారు.

## సంజీవయ్య సేవలు చిరస్మరణీయం

**సంతమాగులూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన దివంగత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య సేవలు చిరస్మరణీయం అని గ్రంథపాలకుడు బాదం విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సంతమాగులూరులోని గ్రంధాలయంలో సంజీవయ్య 104వ జయంతి వేడుకలు నిర్వహించారు. ముందుగా విద్యార్థులు, గ్రామస్తులతో కలిసి సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారని పేర్కొన్నారు. నేటి రాజకీయ నేతలకు సంజీవయ్య ఆదర్శప్రాయమని చెప్పారు.

## వైసీపీ యూత్ అధ్యక్షులు సైకం రమణారెడ్డికి పితృవియోగం

- మాజీ ఎమ్మెల్యే ఉడుముల, పలువురు నివాళులు

**కొనకనమిట్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని నాగంపల్లిలో వైసీపీ మండల యూత్ అధ్యక్షులు సైకం రమణారెడ్డి తండ్రి తిరుపతిరెడ్డి(73) మృతి చెందాడు. ఈయనకు భార్య రమణమ్మ, ఇద్దరు కుమారులు, కూతురు కలిగి ఉన్నారు. ఈయన భౌతికకాయాన్ని కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాస్‌రెడ్డి, చిన్నారికట్ల మాజీ సర్పంచ్ ఉడుముల గురవారెడ్డి, సర్పంచ్ తాతిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీటీసీ కొండ్రు వెంకటేశ్వర్లు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉన్నం శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ తాతిరెడ్డి పెద్ద వెంకటరెడ్డి, జిల్లా పంచాయతీ రాజ్ వింగ్ ప్రధాన కార్యదర్శి తాతిరెడ్డి చలమారెడ్డి, సోషల్ మీడియా కోకన్వీనర్ కోటపాటి బ్రహ్మారెడ్డి, వెంకటరావు, నాగంపల్లి యూత్ నాయకులు వెలుగొండారెడ్డి, పాపిరెడ్డి పొనుగోటి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేటితో ముగియనున్న సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువు

**కురిచేడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**




వివిధ వ్యాపారాలు, వృత్తులకు ప్రభుత్వం వారు ప్రకటించిన సబ్సిడీ రుణాల దరఖాస్తు సమయం నేటితో ముగిస్తుందని కురిచేడు ఎంపీడీఓ సతీష్‌బాబు శుక్రవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఔత్సాహికులందరూ వారివారి గ్రామ సచివాలయాల్లో లేదా మీ సేవ కేంద్రాల్లో వారికి కావాల్సిన యూనిట్లను ఎంపిక చేసుకుని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

**ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలి:**

మండలంలోని ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద ఇంకుడు గుంటలు నిర్మించుకోవాలని ఎంపీడీఓ సతీష్ బాబు తెలిపారు. ఇందుకై ప్రభుత్వం రూ.6వేలు నగదును లబ్దిదారులకు ఇస్తుందని తెలిపారు. మండల ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని ఎంపీడీఓ పేర్కొన్నారు.

## నిరుపేద మహిళకు హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం

**మార్టూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



సుమారుగా 10 సంవత్సరాల నుంచి పెరాలసిస్ వ్యాధితో రెండు కాళ్లు ఒక చేయి పూర్తిగా పనిచేయని స్థితి, నోటిమాట కూడా సరిగా పలకలేని స్థితిలో ఉన్న సోదరికి మన హెల్పింగ్ హ్యాండ్స్ తరుపున రూ.5వేలు ఆర్థిక సాయంతో పాటు రెండో కిలోలు వంట నూనె, రెండు కిలోల కందిపప్పు, రెండు కిలోల చింతపండు, పది కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో హాజరైన జీహెచ్ నగర్ ఎక్స్ మెంబర్, కేబుల్ భాష తమ వంతు సహాయంగా సోదరి అనురాధకు రూ.2వేలు ఆర్థిక సమాయం చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన వారు కమిటీ అధ్యక్షులు పఠాన్ ఖాదర్‌వలి, కమిటీ సభ్యులు షేక్ హబీబా, కే.హరిబాబు(రిటైర్డ్ ఎస్సై), పుట్టా అయ్యప్ప స్వామి, కేబుల్ భాష, పుట్టా వెంకటేశ్వర్లు, ఎం.జనార్ధన్, సకల ఆంజనేయులు, కే.ఖాలేషా, చందోలు ఖలేషా, రఫి, దరువు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి గొట్టిపాటి జోక్యంతో సంతమాగులూరులో వెలుగు చూస్తున్న ఆక్రమణల 'కోట'

- హక్కులు 71.5 సెంట్లు నకిలీ పత్రాలు సృష్టించి ఆక్రమణలు
- 3.11 సెంట్లు తమ భూములు ఆక్రమణచర నుండి విడిపించాలని తహశీల్దార్‌కు మొరపెట్టుకున్న ఆర్వపల్లి కుటుంబీకులు

**బల్లికురవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



సంతమాగులూరు మండలంలో రెవెన్యూ రికార్డులు సక్రమంగా లేకపోవడంతో భూ అక్రమాలకు ఆక్రమణలకు అడ్డు అదుపు లేకుండా పోతుంది. కొండలు కుంటలు రోడ్లు చెరువులకు పట్టాదారు పాస్ పుస్తకాలు సృష్టించి బ్యాంకు రుణాలు పొంది తిరిగి చెల్లించకుండా పంగనామాలు పెడుతుంది. కొందరైతే, విలువైన భూములకు నకిలీ పత్రాల ద్వారా ఆన్‌లైన్ చేయించుకుని రియల్ ఎస్టేట్ దందాకు తెరలేపుతున్నది కొందరు. భూములపై హక్కులు ఉన్న వారికి తెలియకుండానే పేర్లు మారిపోతుండటం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తోంది. తమ భూములు తమ ఆధీనంల నుండి పేరు మారాయని తెలిసేలోపే జరగాల్సిన తంతంతా జరిగిపోయి చివరకి న్యాయస్థానం మెట్ల కాల్చి వస్తోంది. ఈ కోవలోనే సంతమాగులూరు సర్వే నెంబరు 171/1లో తమకు తెలియకుండా నకిలీ పత్రాలతో ఆక్రమణలు



చేశారని ఆరోపిస్తున్నారు. ఆర్వపల్లి కుటుంబీకులు ఈ విషయమై ఇటీవల గ్రామానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కు తమ గోడు వెల్లబోసుకోవడంతో సమగ్ర విచారణకు మంత్రి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. మంత్రి గొట్టిపాటి సూచన మేరకు ఆర్వపల్లి కుటుంబీకులు శుక్రవారం తహశీల్దార్ రవిబాబుకు వినతిపత్రం అందజేశారు. బాధితు కథనం ప్రకారం.. సంతమాగులూరు సర్వే నెంబరు 171/1లో ఏడు ఎకరాలకు పై చిలుకు విస్తీర్ణం ఉంది. అందులో ఆర్వపల్లి కుటుంబీకులకు పూర్వార్జితంగా హక్కులు కలిగిన భూమి 3.50 సెంట్లు ఉంది. గడ్డం, ఏటిగడ్డ వంచస్తులకు కూడా ఇందులో భూములు ఉన్నాయి. ఇదే సర్వే నెంబర్లు అదే గ్రామానికి చెందిన గుర్రం పుల్లయ్యకు హక్కు కలిగిన 71.5 సెంట్లు గ్రామానికి చెందిన కోట సుబ్రహ్మణ్యం గుర్రం పుల్లయ్య దగ్గర కొనుగోలు చేసి 16/03/2013న నరసరావుపేట సబ్ రిజిస్టర్ ఆఫీసులో డాక్యుమెంట్ నెంబరు 1543/2013 ద్వారా రిజిస్టర్ పొంది ఉన్నాడు. రికార్డుల ప్రకారం 71.50 సెంట్లు హక్కు కలిగిన కోట సుబ్రహ్మణ్యం ఇదే సర్వే నెంబర్‌లో తమ పూర్వికులకు కూడా భూమి ఉన్నట్లు నకిలీ పత్రాలు సృష్టించి 2016లో సుబ్రహ్మణ్యం పేరుతో ఎ 3.115 సెంట్లు రెవెన్యూ రికార్డులలో ఆన్‌లైన్ చేయించుకుని పట్టాదారు పాస్ బుక్ పొందారు. ఆ తరువాత కొంత కాలానికి భూములు తనవేనంటూ సర్వే చేయించి హద్ద రాళ్లు పాతుకునేందుకు ప్రయత్నం చేయగా భూములపై వారసత్వ హక్కుదారులు అడ్డుతగిలారు. అప్పట్లో అంతటితో ఆగి గుట్టు చప్పుడు కాకుండా కోర్టుకు వెళ్లి తాను పొందిన పట్టాదారు పాస్ పుస్తకం ఆధారంగా తనకు హక్కు కలిగిన భూమి తనకు స్వాధీన పరచాలని రెవెన్యూ వారికి ఆదేశాలు జారీ చేయించారు. రెవెన్యూ అధికారులు పోలీసు రక్షణతో కోట సుబ్రహ్మణ్యంకు హద్దులు వేశారు. ఐతే ఇప్పుడు తమకు వారసత్వంగా ఉన్న య3.50 సెంట్లు ఎక్కడ ఉన్నదో చూపాలని ఆర్వపల్లి కుటుంబం వారసులు ఎన్ని సార్లు రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయవడంతో ఇటీవల గ్రామానికి విచ్చేసిన మంత్రి రవికుమార్‌కు తమ గోడు వెళ్ళబోసుకున్నారు. సమస్యను సావదానంగా విన్న మంత్రి రవికుమార్ సుబ్రహ్మణ్యంకు ఆ భూములు ఎలా సంక్రమించారో విచారణ జరపాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం 171/1 సర్వే నెంబర్‌లో వారసత్వ భూమి హక్కు కలిగిన వారు తమ వద్ద ఉన్న ఆధారాలతో తమకు న్యాయం చేయాలని వినతిపత్రం అందజేశారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి గ్రామసభ

**బల్లికురవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని వేమవరం గ్రామంలో రైతులు సుదీర్ఘంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చొరువతో శాశ్వత పరిష్కారం లభించనుంది. ఆ వైపుగా తహశీల్దార్ రవి నాయక్ శాఖా పరంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటూ ముందుకు పోతున్నారు. ఈ క్రమంలో భాగంగానే శుక్రవారం రైతులు, ఎన్నెస్పీ అధికారులు, రెవెన్యూ అధికారులతో ప్రత్యేకంగా గ్రామ సభ ఏర్పాటు చేశారు. వివరాల్లోకి వెళ్తే.. సుదీర్ఘకాలంగా ఎన్నెస్పీ కాలువ, రైతుల భూములు ఒకే ఎల్‌పీఎంలో కొనసాగుతున్నాయి. ఫలితంగా గ్రామానికి చెందిన రైతులు బ్యాంకు రుణాలు పొందాలన్నా, ప్రభుత్వ పథకాలు రాయితీలు అందుకోవడానికి ఉమ్మడి ఎల్పీఎం కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందరి సహకారంతో సమస్యను త్వరలో పరిష్కరించనున్నట్లు తహశీల్దార్ రవి నాయక్ రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రహర్ష, ఆర్ఐ పోతురాజు, వీఆర్వోలు, సిబ్బంది ఉన్నారు.

## 25లోపు రైతులంతా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి

**బల్లికురవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని రైతులంతా రైతు సేవ కేంద్రాలలో తమ పేర్లు నమోదు చేయించుకోవాలని వ్యవసాయాధికారి కుమారి అన్నారు. శుక్రవారం ఆమె కొణిదెన, బల్లికురవ గ్రామాలలోని రైతు సేవా కేంద్రాలలో జరుగుతున్న రైతుల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులందరూ ప్రత్యేక గుర్తింపు నంబర్ కోసం మీ రైతు సేవా కేంద్రానికి వెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ముందుగా పీఎం కిసాన్ లబ్దిదారులు తప్పకుండా ఈనెల 25వ తేదీ లోపు రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోవాలన్నారు. ఈ గుర్తింపు సంఖ్య ద్వారానే అన్ని పథకాలకు అర్హత ఉంటుందని తెలిపారు. రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవడానికి పొలం పాస్ బుక్, ఆధార్ కార్డు జిరాక్స్, ఆధార్ లింకు అయిన ఫోన్ తీసుకుని రైతు సేవా కేంద్రానికి వెళ్లాలి. ఒక రైతుకు రెండు లేక మూడు గ్రామాలలో పొలం ఉంటే ఏదో ఒక గ్రామంలో రిజిస్టర్ చేయించుకుంటే సరిపోతుందన్నారు. రైతులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకొని 11 అంకెల ఐడీ పొందాలన్నారు.

## పిల్లలను కార్మికులుగా మారిస్తే చర్యలు తప్పవు

**బల్లికురవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



బడి ఈడు పిల్లలను బడులకు కాకుండా పనులకు పంపుతూ బాల కార్మికులుగామారిస్తే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ రవి నాయక్ హెచ్చరించారు. మండలంలోని మల్లాయపాలెం గ్రామంలో శుక్రవారం 11 సంవత్సరాలలోపు బాలుడిని గొర్రెలు కాసేందుకు పంపించటం, రెవెన్యూ గ్రామాల సందర్శనలో భాగంగా అటువైపుగా వెళ్తున్న తహశీల్దార్ రవినాయక్ బాల కార్మికుడిని గుర్తించి అతనిని పనిలో పెట్టుకున్న వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. అదే విధంగా గ్రామంలోని తల్లిదండ్రులకు ప్రత్యేక కౌన్సిలింగ్ నిర్వహించారు. బడి ఈడు పిల్లలను బడులకు పంపాలని, వీరి కోసం ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించారు. అలా కాకుండా పనులకు పంపితే చర్యలు తప్పవని అన్నారు. ఆయన వెంట డిప్యూటీ తహశీల్దార్ ప్రహర్ష ఎంవీ ఫౌండేషన్ ప్రతినిధి హరిహరరెడ్డి, తదితరులు ఉన్నారు.

## బంగారు బాల్యం..మిషన్ శక్తి సమర్ధవంతంగా నిర్వహించాలి

**మార్కాపురం, ఫిబ్రవరి 14,ప్రభాతవార్త**



బంగారు బాల్యం మిషన్ శక్తి కార్యక్రమాలను సమర్ధవంతంగా అమలు చేయాలని మార్కాపురం మున్సిపల్ కమీషనర్ నారాయణరావు అన్నారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని పొట్టి శ్రీరాములు సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి మాట్లాడారు .ఈ కార్యక్రమంలో పట్టణ ఎస్సై ఎం.సైదుబాబు, డిప్యూటీ తహశీల్దార్ ప్రభావతి, ఎంఈఓ రాందాస్ నాయక్, ఐసీడీఎస్, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బంగారు బాల్యం, మిషన్ శక్తి కార్యక్రమాల అమలు క్షేత్ర స్థాయిలో నిర్వహించాలని బాల్య వివాహాలు, బాలికపై లైంగిక దాడులు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, విద్యా వ్యవస్థ, వెట్టి చాకిరి, తదితర అంశాలపై గ్రామాలలో అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేలా కార్యక్రమాలు నిర్వహించాలని, క్షేత్ర స్థాయి చర్యలు ఏ పాటివో నివేదికలు సమర్పించాలని సూచించారు.

# పెన్షన్ల సృష్టి కర్త.. శ్రీ దామోదరం సంజీవయ్య...

## - గోవింద ప్రసాద్ మాదిగ..



దొనకొండ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త
తొలి దశలో ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా ఉన్న దామోదర్ సంజీవయ్య గారు నేడు అనుభవిస్తున్న టీచర్స్ గాని వృద్ధుల గాని వారి పెన్షన్లను సృష్టించిన మహోన్నత వ్యక్తి దామోదర్ సంజీవయ్య అని నవ్యాంధ్రమాదిగ చర్మకారులు డప్పు కళాకారుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవ లకుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ పేర్కొన్నాడు. దర్శి మండల పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి గోళ్ల పాటి సుధారాణి అచ్చయ్య అధ్యక్షతన జరిగిన దామోదర సంజీవయ్య 104వ జయంతి కార్యక్రమములో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కవల కుంట్ల గోవింద ప్రసాద్ మాదిగ మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య కర్నూలు జిల్లా కల్లూరు మండలం పెదపాడు గ్రామంలో 14 ఫిబ్రవరి 1942 సంవత్సరమున జన్మించినారన్నారు. ఈయన సామాన్య వ్యవసాయ కూలీ కుటుంబంలో జన్మించిన వ్యక్తి. ఈయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అవినీతిని అరికట్టేందుకు ఏసీబీ వ్యవస్థను తీసుకొచ్చిన మహోన్నత వ్యక్తి అన్నారు. దళితుల కోసం వేల ఎకరాలు భూ పంపిణీ చేసిన ముఖ్యమంత్రిగా ఆయనకు ఖ్యాతి ఉంది. కాపు కులాన్ని బీసీల జాబితా నుండి తొలగిస్తే వారిని తిరిగి బీసీల్లో చేర్చిన ఘనత దామోదరం సంజీవయ్యకే దక్కుతుందన్నారు. మండల్ కమిషన్ కు ముందే బీసీ కులాలకు రిజర్వేషన్ల అమలు చేసిన మహోన్న త వ్యక్తి దామోదరం సంజీవయ్య అన్నారు. రాష్ట్రంలోని ఎస్సీ. ఎస్టి. బిసి మైనార్టీ లందరూ దామోదరం సంజీవయ్య చూపిన బాటలో నడవాలని బహుజనులు రాజ్యాధికారం పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గర్నెపూడి ప్రేమ్ కుమార్. ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రాచపూడి కరుణానిధి. దళిత నాయకులు గొల్లపాటి అచ్చయ్య. మురికిపూడి ప్రభాకర్. దంతులూరి కోటేశు. పలువురు దళిత నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# కేంద్ర మంత్రిని కలిసిన రోడ్డ వెంకటరావు



దొనకొండ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త
ఒంగోలులోని బాలాజీ తిరుమల రావు ఫంక్షన్ హాల్ నందు బిజెపి ప్రకాశం జిల్లా అధ్యక్షులు జగ్గం శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మని శుక్రవారం దొనకొండ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రోడ్డ వెంకట్రావు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను దృశ్యాలతో సన్మానించారు, అనంతరం కేంద్ర మంత్రితో దొనకొండలో పలు సమస్యలపై విన్నవించారు , ముఖ్యంగా దొనకొండ స్టేషన్ నందు ఎక్స్ప్రెస్ రైలు నిలుపుదల గురించి మాట్లాడడం జరిగింది ఆయన దానిపై స్పందించి హామీ ఇవ్వడం జరిగిందని రోడ్డ వెంకట్రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి దొనకొండ నాయకులు పోతురాజు వెంకట్రామయ్య , మండల అధ్యక్షులు మూఢమంచు మునయ్య,మండల బీసీ సెల్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఉచితంగా వాటర్‌బాటిళ్ళు పంపిణీ





రాచర్ల, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
మండలంలోని అనుములపల్లి గ్రామంలో ఈనెల 17వ తేదీన జరుగబోయే శ్రీశ్రీశ్రీ జీవనమూర్తి స్వామి జెండా మహోత్సవం సందర్భంగా చిన్నగానిపల్లె గ్రామానికి చెందిన తెలుగుదేశంపార్టీ యువ నాయకులు కరిపిరెడ్డి శివారెడ్డి 3500వాటర్ బాటిళ్ళు అందిస్తున్నట్లు తెలిపారు. జెండా మహోతనసవం సందర్భంగా భక్తులకు తనవంతుగా ఈ కార్యక్రమం చేపట్టినటులన ఆయన తెలిపారు. అంతేకాకుండా భక్తుల సౌకర్యార్థం ఇంకా ఏమైనా తన పరిధిలో సహాయ సహకారాలు అందించేందుకు కృషిచేస్తానని తెలిపారు. జెండా మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యనిర్వాహకులకు కూడా తాను సంపూర్ణ సహకారం అందిస్తానని ఆయన తెలిపారు.

# కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మను సత్కరించిన బీజేపీ నేత కోటిరెడ్డి



సంతనూతలపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
ఒంగోలులోని బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో శుక్రవారం నాడు జిల్లా బీజేపీ అధ్యక్షులుగా ఎస్.శ్రీనివాసరావు ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల సహాయ మంత్రి శ్రీనివాస వర్మను సంతనూతలపాడు మండల బీజేపీ నాయకులు దుంపా కోటిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాలేటి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి సంజీవయ్యకు పలువురు ఘన నివాళులు



సంతనూతలపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతిని పురస్కరించుకుని సూంతనూతలపాడు టీడీపీ కార్యాలయంలో శుక్రవారం నాడు టీడీపీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. సంజీవయ్య అతి చిన్న వయసులో ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టడం ఎంతో హర్షనీయమని సంతనూతలపాడు మండల టీఎన్టీయుసీ అధ్యక్షులు మందాడి వెంకటేశ్వర్లు ఈ సందర్భంగా పేర్కొన్నారు. తొలి దళిత ముఖ్యమంత్రి సంజీవయ్య అని ఆయన వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో సంజీవయ్య పలు మంత్రి పదవులను నిర్వహించాలని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సంజీవయ్య పేరుతో పోస్టల్ స్టాంప్‌ను విడుదల చేయటం ఎంతో గర్వనీయమని వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సంజీవయ్య చిత్రపటానికి వెంకటేశ్వర్లు తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పార్లమెంట్ టీఎన్‌టీయుసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పావులూరి నారాయణస్వామి చౌదరి, టీడీపీ నాయకులు కొప్పోలు శ్రీనివాసరావు తదితరులు సంజీవయ్యకు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

## నిరుద్యోగ మహిళలు ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణకు దరఖాస్తులు సమర్పించాలి

సంతనూతలపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
సంతనూతలపాడు మండల ఎండ్లూరు డొంక వద్ద గల మహిళా ప్రాంగణంలో జరిగే ఉచిత కంప్యూటర్ కోర్స్ శిక్షణా తరగతులకు నిరుద్యోగ మహిళలు ఈ మేరకు దరఖాస్తులు సమర్పించాలని మహిళా ప్రాంగణ జిల్లా మేనేజర్ వై.అంజమ్మ శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. మూడు నెలల పాటు మహిళలకు ఈ ప్రాంగణంలో ఉచితంగా కంప్యూటర్ కోర్స్ శిక్షణ తరగతులను నిర్వహించనున్నట్లు మేనేజర్ అంజమ్మ పేర్కొన్నారు. 15-45 సంవత్సరాల వయసు గల నిరుద్యోగ మహిళలు దీనిని సద్వినియోగపరుచుకోవాలని కోరారు. వివరాలకు మొబైల్ నెంబరు 9963005209ను సంప్రదించాలని జిల్లా మేనేజర్ అంజమ్మ తెలిపారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు సెగ్గేము శ్రీనివాసులును సన్మానించిన దోర్నాల బీజేపీ నాయకులు



పెద్దదోర్నాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
ప్రకాశం జిల్లా బీజేపీ నూతన అధ్యక్షుడిగా శుక్రవారం ఒంగోలులో ప్రమాణ స్వీకారం చేసిన సెగ్గేం శ్రీనివాసులును పెద్దదోర్నాల బీజేపీ మండల అధ్యక్షుడు సురవరం గండి వీరారెడ్డి ఆధ్వర్యంలో దోర్నాల బీజేపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ ప్రమాణ స్వీకారోత్సవానికి విచ్చేసిన కేంద్ర ఉక్కు గనుల భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మను కలిసి శాలువాతో సత్కరించారు.

# విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవు

## - విద్యుత్ శాఖ ఒంగోలు విజిలెన్స్ ఈఈ తిమ్మిసెట్టి హైమావతి



అర్ధవీడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
అర్ధవీడు మండలంలోని పలు గ్రామాల్లో 40 బృందాలుగా విద్యుత్ వినియోగదారుల గృహాలు, వాణిజ్య సముదాయాలపైన శుక్రవారం రోజున విద్యుత్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యుత్ శాఖ వారు మండలంలో 2371 సర్వీసులను తనిఖీ చేశారు. వీరిలో అక్రమంగా విద్యుత్ వినియోగించుకుంటున్న 68 సర్వీసులను గుర్తించారు. వారికి రూ.3,15,000 అపరాధ రుసుం విధించారు. విద్యుత్‌ను సరైన పద్ధతిలో వాడుకొని వాటి యొక్క చెల్లింపులు సరైన సమయాన చెల్లించి విద్యుత్ శాఖ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని విద్యుత్ శాఖ సాంకేతిక సహాయకులు వెంకట నరసయ్య ప్రజలకు తెలిపారు. ఈ తనిఖీల్లో మార్కాపురం విద్యుత్ శాఖ ఈఈ పీవీ నాగేశ్వరరావు, విజిలెన్స్ డీఈ తిమ్మిసెట్టి హైమావతి, కంభం మార్కాపురం, గిద్దలూరు డీఈఈ కే.శ్రీనివాసులు, సియా నాయక్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లకమ్మ ప్రాజెక్ట్‌తో పాటు ముంపు వాసులనూ

## వైసిపి ప్రభుత్వం ముంచేసింది

- 5 ఏళ్ళ అరాచక పాలనతో తట్టమట్టి పని కూడ చేయలేదు
- గుండ్లకమ్మ నిర్వాసితులను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుంది
- ముంపు గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన
- రూ.20 లక్షలతో రోడ్లు, సైడ్ డ్రైన్ల నిర్మాణం పూర్తి
- విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్





కొరిశపాడు , ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
ఒక్కసారి అంటే 5ఏళ్ళు అధికారమిచ్చిన ప్రజలకు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి నరకం చూపెట్టారని విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని కొరిశపాడు మండలంలో గుండ్లకమ్మ ప్రాజెక్టు ముంపుకు గురైన యర్రబాలెం గ్రామంలో మంత్రి గొట్టిపాటి శుక్రవారం పర్యటించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రు. 20లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, సైడ్ డ్రైన్లను ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అద్దంకి నియోజకవర్గ పరిధిలోని ఏడు ముంపు గ్రామాల ప్రజలతో సమావేశమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గుండ్లకమ్మ ముంపు గ్రామాల్లో రోడ్లు, త్రాగునీరు, పాఠశాలలు, దేవాలయాల నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలను వెంటనే కల్పించాలని, సంబంధిత అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు ఏప్పుడు ఏ అవసరం వచ్చినా తాను అండగా వుంటానని మంత్రి గొట్టిపాటి హామి ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ముంపు గ్రామాలను ఆదుకుంటుందని అభయమిచ్చారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ 5ఏళ్ళు అధికారం అనుభించినా గుండ్లకమ్మ ప్రాజెక్టు నిర్వాసితుల మీద జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలోని వైసిపి ప్రభుత్వం కనీస కనికరం చూపలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తట్టమట్టి పని కూడ చేయలేదని దుయ్యబట్టారు. ప్రాజెక్టుతోపాటు నిర్మాసితులను కూడ జగన్‌రెడ్డి నట్టేట ముంచి గాలికొదిలేశాడని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి చేసిన తప్పుల ఇప్పుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి శాపాలుగా మారాయని తెలిపారు. వైసిపి ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రంలో ఎక్కడి ప్రాజెక్టులు అక్కడే ఆగిపోయానని స్పష్టం చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా వున్నా బడుగు, బలహీన వర్గాలను ఆదుకోవడంలో కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. గుండ్లకమ్మ నిర్వాసితుల సమస్యల ఎప్పుడో పరిష్కారం అవ్వాల్సి వున్నా, వైసిపి ప్రభుత్వ తప్పిదాలతో పనులు ఆలస్యమయ్యి ముంపు గ్రామాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని వెల్లడించారు. గుండ్లకమ్మ నిర్వాసితులకు న్యాయం చేసి, వారికి అండగా వుంటామని, ఈ సందర్భంగా గొట్టిపాటి స్పష్టం చేశారు. అనంతరం యర్రబాలెం గ్రామంలోని ఎస్సీ కాలనీని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా పలు సమస్యలను కాలనీ వాసులు మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. కాలనీలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను గొట్టిపాటి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డిఓ తూమాటి చంద్రశేఖర్ నాయుడు, ప్రాజెక్ట్ ఎస్‌డిసి జ్యోతి, ఈఈ శ్రీహరి, డిఈ కరిముల్లా, ఇరిగేషన్ ఈఈ ఎం రవి, డి.శివ నాగరాజు, ఆర్‌డబ్ల్యూసిడిఏ శ్రీనివాసరావు, హౌసింగ్ ఖాదర్‌వలి, కొరిశపాడు తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, ఎంపిడిఒ రాజ్యలక్ష్మి, గ్రామసర్పంచ్ నాగరాజు, టిడిపి నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరావు, సింగమనేని శ్రీనివాసరావు,మండలటిడిపిఅధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ, మొరవినేని ప్రభాకరరావు,పాల్గొన్నారు.

# రీ సర్వేను పరిశీలించిన ఆర్డీఓ



కొరిశపాడు , ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
మండలంలోని దైవాలరావూరు గ్రామంలో గత కొన్ని రోజులుగా రెవిన్యూ అధికారులు రీ సర్వే నిర్వహిస్తున్నారు. చీరాల ఆర్డిఓ తూమాటి చంద్రశేఖర్ నాయుడు శుక్రవారం సర్వే జరుగుతున్న భూములను కొరిశపాడు తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి కలిసి సర్వే జరుగుతున్న భూములను పరిశీలించి సర్వే అధికారులకు తగు సూచనలు ఇచ్చారు. గతంలో వలె కాకుండా రైతుల సమక్షంలో వారి భూములకు ఖచ్చితమైన కొలతలు వేసి, వారికి తెలియజేసి ఎలాంటి పొరపాట్లు జరగకుండా భూమి విస్తీర్ణ నమోదు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో వారి వెంట రీ సర్వే డిటి రవికాంత్, మండల సర్వేయర్ మహేష్ బాబు, విఆర్‌ఒలు లక్ష్మీనరసింహా, మారుతి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అనమనమూరు ముంపు గ్రామ సమస్యలపై

## మంత్రిని కలిసిన మాజీ జడ్‌పిటిసి జంపు అదిశేషు



అద్దంకి , ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
అనమనమూరు గ్రామం 15 సంవత్సరాల క్రితం ముంపుకు గురి అయిన ఎస్సీ కాలనీ వాసులు ప్రభుత్వం వారు ఇచ్చిన స్థలాలో నివసిస్తున్నారు. అయితే ఇప్పటికీ స్మశానానికి స్థలం కేటియించలేదు, దానికి స్థలం కేటాయించమని కోరడం జరిగింది. అలానే అనమనమూరు మెయిన్ విలేజికి పేజిలో 2లో ఇళ్ళకి నష్ట పరిహారం ఇచ్చారు. స్థలాలు కేటాయించారు. కానీ వారికి కేటాయించిన స్థలాలు సరిగా లేని అందువలన గ్రామ ప్రజలు అక్కడికి వెళ్ళుటకు ఇష్టపడుటలేదు. ఆ విషయం మంత్రి గొట్టిపాటి దృష్టికి తీసుకొని వెళితే అక్కడే వుండటకు సాధ్య, అసాధ్యాలు పరిశీలించి వాళ్ళు అక్కడే వుండే విధంగా తగు ఏర్పాట్లు మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఎస్‌డిసిని అదేశించారు.

## రోటరీ ఆధ్వర్యంలో దామోదరం సంజీవయ్య 105వ జయంతి



అద్దంకి , ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
రోటరీ కార్యాలయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి దళిత ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య 105వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య రాష్ట్రానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆయన పేరు మీదే మన అద్దంకిలో సంజీవ నగర్ ఏర్పాటు చేశారని అధ్యక్షులు చప్పిడి వీరయ్య పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, ఎజి షేక్ మహమ్మద్ రఫీ, చిన్ని మురళీ కృష్ణ, జాగర్లమూడి శివ కుమారి, నర్రా శ్రీలక్ష్మి, కాకర్ల వెంకటేశ్వర్లు, అళహరి హరి ప్రసాద్, గురుశేఖర్, పసుపులేటి ఆంజనేయులు, పుట్టంరాజు తులసిదాసు, సందిరెడ్డి శ్రీనివాసరావు, తమ్మన శ్రీనివాసరావు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షులు సగ్గెం ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన మండల నాయకులు



కొనకనమిట్ల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
బీజేపీ జిల్లా అధ్యక్షులుగా సెగ్గెం శ్రీనివాసరావు నూతనంగా ఎన్నికైన సందర్భంగా శుక్రవారం ఒంగోలులో జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమానికి మండల బీజేపీ అధ్యక్షులు కదము చిన్న వెంకటేశ్వర్లు(కేవీఆర్) ఆధ్వర్యంలో పలువురు నాయకులు వాహనంలో తరలి వెళ్లారు. మాజీ మండల అధ్యఓఉలు కిలారి శ్రీను, నాయకులు వై.ప్రసన్నాంజనేయులు, రంగస్వామి, అశోక్, పార్స్ మాల్ తదితరులు వెళ్లారు.

# ట్రాన్స్‌ఫార్మర్ చోరీ పట్టించుకోని అధికారులు

## - ఎండుతున్న పంటలు



తాళ్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
మండలంలోని బెల్లంకొండవారిపాలెంలో గత మూడు నెలలు కొంద పొలాల్లో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను దొంగలు పగల కొట్టి రాగి తీగ తీసుకెళ్లారు. చోరీ గురైన విషయాన్ని రైతులు గమనించి పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. విద్యుత్ అధికారులు చోరీ గురైన ట్రాన్స్ ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయకపోవడంతో పంటలు ఎండిపోతున్నాయని రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేకుండా పోయింది. ఇకనైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసి పంటలను కాపాడాలని రైతులు కోరుతున్నారు.

# బాల్య దశ నుండే విద్యాభివృద్ధి మెరుగుపడాలి



బల్లికురవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు బాల్యం నుండి వారిలో విద్యాభివృద్ధి మెరుగుపడే విధంగా కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీడీపీఓ సుధా అన్నారు. పోషణ్ బి పడాయి బి కార్యక్రమం రెండో రోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. కొప్పెరపాడు ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్నఈ కార్యక్రమంలో ఆమె పలు సూచనలు చేశారు. పిల్లల సంరక్షణ, విద్యాబోధనలో అనుసరించాల్సి న తీసుకోవాల్సి న విధి విధానాలను వివరించారు. ప్రధానంగా పిల్లల్లో ఐదు రకాల అభిరుచులను మెరుగుపరిచేందుకు తీసుకోవాల్సి న అంశాలను ప్రస్తావించారు. రెండోవ రోజు గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి మమత, సంతమాగులూరు వైద్యాధికారి నిర్మల్ కుమారులు పాల్గొని పిల్లలలో సూక్ష్మ లోప నివారణలు, పౌష్టికాహారం పరిసరాల పరిశుభ్రత గర్భిణీ స్త్రీలు వెయ్యి రోజుల్లో తీసుకోవాల్సి న జాగ్రత్తలను వివరించారు. బల్లికురవ, కొప్పెరపాడు సెక్టార్లలోని 40 మంది అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. సూపర్‌వైజర్లు సలోమి, విజయలక్ష్మిలు కార్యక్రమాలు పర్యవేక్షించారు.

# వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి గొట్టిపాటి



బల్లికురవ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
మండలంలోని ఉప్పుమాగులూరు గ్రామానికి చెందిన కక్కెర పూర్ణయ్య కుమార్తె వివాహ రిసెప్షన్ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అభివృద్ధి శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంకుడు గుంతను ప్రారంభించనున్న మంత్రి, కలెక్టర్



కొండపి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా కొండపి మండలంలోని నలుగు పంచాయితీల్లో ఇంకుడు గుంతలు మంజూరయ్యాయి. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమవుతున్న సందర్భంగా మండలంలోని పెదకండ్లగుంట పంచాయితీ లోని జూళపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను ప్రారంభించడానికి రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియలు ప్రారంభిస్తారని ఎంపిడిఓ రామాంజనేయులు తెలిపారు. శుక్రవారం జూళ్ళపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇంకుడు గుంతను డిపిఓ గొట్టిపాటి వెంకట నాయుడు వచ్చి పరిశీలించారు. అక్కడ ఏర్పాట్లు డిపిఓ స్వయంగా పరిశీలించారు. శనివారం ఉదయం 8గంటలకు మంత్రి, కలెక్టర్ చేతులమీదుగా ప్రారంభించటానికి సిద్దంగా ఉందని డిపిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఓ వెంట అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ మడియాలేశ్వర స్వామి పంచమ వార్షికోత్సవానికి అన్నాను ఆహ్వానించిన ఉత్సవ కమిటీ



మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్ కాలనీలోని గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త అన్నా రాంబాబు స్వగృహం నందు శుక్రవారం శ్రీ మడియాలేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు గిద్దలూరు రజక అభివృద్ధి సంఘం కమిటీ సభ్యులు కలిశారు. ఫిబ్రవరి 23వ తేదీన గిద్దలూరు పట్టణం కొంగలవీడు మార్గానగల శ్రీ పరివార దేవత సమేత శ్రీ మడియాలేశ్వర స్వామి పంచమ వార్షికోత్సవ మహోత్సవం ఈనెల 23వ తేదీ జరుగనున్న నేపథ్యంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబును ఆలయ ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు కలిసి ఉత్సవంలో పాల్గొనాలని ఆహ్వానిస్తూ శ్రీశ్రీశ్రీ మడియాలేశ్వర స్వామి వారి మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు.

# ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులు అవగాహన కలిగి ఉండాలి

## - అవగాహన కార్యక్రమంలో ఏఓ మెర్సీ



బేస్తవారిపేట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త
మండలంలోని నేకునాంబాద్, చెట్టిచర్ల గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీపై రైతులు అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయ శాఖాధికారిణి జక్కం మెర్సీ అన్నారు. ఆయా గ్రామాల్లో రైతులకు ఫార్మర్ రిజిస్ట్రీపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ బేస్తవారిపేట మండలంలోని రైతులందరూ వారికి సంబంధించిన రైతు సేవా కేంద్రాలలో సిబ్బందిని సంప్రదించి ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ వెబ్సైట్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఇలా రిజిస్ట్రేషన్ చేయించుకొని రైతులకు ఒక విశిష్ట గుర్తింపు సంఖ్య కేటాయించబడుతుందని తెలిపారు. పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, మొదలగు పథకాలు ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ఉన్న వారికి మాత్రమే లబ్ది చేకూరుతుందని తెలిపారు. కావునా పొలం కలిగిన ప్రతి రైతు ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్ నందు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖాధికారి జక్కం మెర్సీ, విఏఏలు సత్యనారాయణ, జ్యోతి, గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులపై దృష్టి సారించండి

## - డీఎస్పీ లక్ష్మీ నారాయణ




తాళ్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
పెండింగ్ కేసులపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని దర్శి డీఎస్పీ బి.లక్ష్మి నారాయణ అన్నారు. శుక్రవారం పోలీసు స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌లోని రికార్డులను పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖపై ప్రజలకు నమ్మకం కలిగించేలా సిబ్బంది వ్యవహారించాలన్నారు. పాత నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మహిళలు, చిన్న పిల్లలపై జరిగే నేరాలు, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించి పనితీరు మెరుగుపరుచుకోవాలన్నారు. టెక్నాలజీని ఉపయోగించుకుని నేరాలను నియంత్రించాలని చెప్పారు. రోడ్డు భద్రతా నియమాలపై వాహనదారులకు అవగాహన కల్పించాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే పిటిషనర్లతో గౌరవంగా నడుచుకోవాలన్నారు. సీసీ కెమెరాలు నేర నియంత్రణకు దోహదం చేస్తాయని తెలిపారు. ప్రజలను చైతన్యపరిచి వారి గృహాలు, పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేలా చూడాలన్నారు. సాయంత్రం వేళల్లో పోలీసు స్టేషన్ సిబ్బంది విజిబుల్ పోలీసింగ్‌లో పాల్గొనాలన్నారు. వాహన తనిఖీలు రాత్రి వేళ గస్తీ ముమ్మరంగా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ముందుగా గుంటి గంగ భవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కాగా స్టేషన్ ఆవరణంలో సిమెంట్ తో ఫ్లోరింగ్ చేయించి, మొక్కలు నాటించి సుందరంగా తీర్చిదిద్దడంతో ఎస్సై ఎస్.మల్లిఖార్జునరావును డీఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై జి.మోహన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఏబీసీ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు




తాళ్లూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త
ఒంగోలు మాడరన్ ఐ హాస్పిటల్, రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో తాళ్లూరులోని ఏబీసీ పాఠశాలల శుక్రవారం ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 619 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, 54 మందికి కంటి సమస్య ఉన్నట్లుగా గుర్తించారు. ఈ కార్యక్రమంలో కంటి వైద్యులు మారం వెంకటరమణారెడ్డి, డి.అర్పణ షాఫర్, పాఠశాల కరస్పాండెంట్ తూము శ్రీనివాస్‌రెడ్డి, డైరక్టర్ కే.కాలేషా బాబు, ప్రధానోపాధ్యాయుడు ఎం.వెంకటేశ్వరరావు, పీఆర్వో సురేంద్ర, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకున్న అధికారులు

**- మూడు రోజుల్లో సమస్య పరిష్కారానికి టీడీపీ అదికార ప్రతినిధి**

**చీరాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**





వేటపాలెం మండలం చల్లారెడ్డిపాలెం పంచాయతీ పరిధిలోని కరణం బాలరాం కాలనీలో ప్రభుత్వం మంజూరు చేసిన అన్వేషణ స్థలాల్లో ఇళ్ల నిర్మించుకుంటున్న చేనేత కార్మికులను శుక్రవారం ఉదయం రెవెన్యూ అధికారులు అడ్డుకోవడంతో స్థానికులకు రెవెన్యూ అధికారులకు వాపోపవాదనలు తీవ్రం కావడంతో పోలీసులు రంగ ప్రవేశం చేశారు. సర్వే నెంబరు 75/3 సోన పోరంబోకు భూమిని ఇక్కడ నుంచి ప్లాట్స్ వేసిన ప్రైవేటు వ్యక్తులు ఎటువంటి చర్యలు చేపట్టని రెవెన్యూ అధికారులు, ప్రభుత్వం మంజూరు చేసిన నివేశన స్థలంలో ఇళ్ల నిర్మాణాన్ని అడ్డుకోవడం రెవెన్యూ అధికారుల పక్షపాత వైఖరికి నిదర్శనం అని చేనేత కార్మికుడు కర్ణ కృష్ణ మోహన్ ఆరోపించారు. రెవెన్యూ అధికారులకు స్థానికులకు ఘర్షణ వాతావరణం నెలకొనడంతో సమాచారం తెలిసిన స్థానిక ఎమ్మెల్యే కుమారుడు , చీరాల టీడీపీ అదికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ గ్రామస్తుల వద్దకు వచ్చి సమస్య తెలుసుకున్న అనంతరం మూడు రోజుల్లో సమస్య పరిష్కారం చేయాలని రెవెన్యూ అధికారులను కోరడంతో పరిస్థితి సర్దుమనిగింది.

**రెవెన్యూ అధికారులపై స్థానికుల ఆగ్రహం:**

గతంలో ప్రభుత్వం ఇచ్చిన నివేశన స్థలాల్లో ఇళ్ల నిర్మించుకుంటున్న చేనేత కార్మికులను రెవెన్యూ అధికారులు అడ్డుకుంటున్నారని దేశాయిపేట గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. 2003 సంవత్సరంలో ఇచ్చిన నివేశన స్థలాల్లో ఇళ్ల నిర్మాణం చేపట్టనీయకుండా అప్పటి ఎమ్మెల్యే కరణం బలరాం ఆధ్వర్యంలో న్యాయస్థానం అనుమతులు పొంది రెవెన్యూ, పంచాయతీ రాజ్, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో రోడ్లు నిర్మాణం చేసి విద్యుత్ సౌకర్యం ఏర్పాటు చేశారని స్థానికులు చెబుతున్నారు. ప్రైవేటు వ్యక్తులు లేఅవుట్లు పేరుతో అక్రమాలకు పాల్పడుతుంటే అడ్డుకోలేని రెవెన్యూ అధికారులు సామాన్యులను కావాలని ఇబ్బందులు పాలు చేస్తున్నారని స్థానిక చేనేత మహిళా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## అధికారులు.. మాకు దారి చూపరూ

**వేటపాలెం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



దేశాయిపేట పంచాయతీ పెట్రోల్ బంకు వెనుక ఎస్సీ కలనీలోని రోడ్లు ఆక్రమణకు గురై స్థానికులను భాగా ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. వివరాల్లో కి వెళ్తే.. ఎస్సీ కాలనీ వాసులు రోడ్డు ఆక్రమణ గురించి పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికి వారి సమస్య పరిష్కరించబడలేదు. రోడ్డు సగం ఆక్రమణకు గురి కాగా మిగిలిన సగం ఆక్రమనకు గురి కాక మిగిలిన సగం చిట్ల చెట్లతో నిండిపోయి దారి పూర్తిగా మూసుకుపోయిన వైనం కనిపిస్తుంది. రాత్రి సమయంలో ఆ రోడ్లపై వాహనాల ప్రయాణం నల్లేరు మీద నడకలా మారింది. ప్రమాదాలు జరుగుతున్న ఆ రోడ్లపై మరణాలు సంభవిస్తే తప్ప అధికారులు స్పందించరేమో అని స్థానికులు వాపోతున్నారు. గల్లీ ఆక్రమణదారులతో పంచాయతీ అధికారులు లాలూచీపడి ఎన్ని సార్లు ఫిర్యాదులు చేసినప్పటికి గల్లీని పట్టించుకోవడం లేదు అని స్థానికులు అనుమానం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గల్లీ ఆక్రమణలను తొలగించి ప్రమాదాల నుండి కాపాడాల్సిందిగా కోరారు.

## గోమాతలను రక్షించండి - మున్సిపల్ కమీషనర్‌కు వినతి

**చీరాల టౌన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



గోమాతలను రక్షించాలని గోపరిరక్షణ సభ్యులు శుక్రవారం స్థానిక మున్సిపల్ కమీషనర్ అబ్దుల్ రషీద్‌ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గో పరిరక్షణ సమితి సభ్యులు మాట్లాడుతూ చీరాల నియోజకవర్గంలో ప్రధాన కూడలిలో విచ్చలవిడిగా తిరుగుతూ సరైన పోషణ లేక జబ్బున పడి చనిపోతున్నాయని అటువంటి గోమాతలను సురక్షిత ప్రాంతాలైన గోశాలకు తరలించాలని అదే విధంగా గోవుల యజమానులు వాటిని విరివేయకుండా పరిరక్షించుకోవాలని రోడ్లపై ఎక్కువ సంఖ్యలో గోవులు తిరుగుతున్నాయని, వీటిని కట్టడి చేసేందుకు గోమాతలను గోశాలకు తరలించాలని వారు కోరారు. స్పందించిన కమీషనర్ మాట్లాడుతూ గోవులను సంరక్షించేందుకు గోశాల ఏర్పాటు చేయటానికి తల సేకరణ చేసి అక్కడ గోవులను ఉంచేందుకు ఏర్పాటు చేద్దామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చీరాల గోపరి రక్షణ సమితి నాయకులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## అధికారుల ముందు హాజరైన మద్దిపాడు సర్పంచ్


**మద్దిపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ఈనెల 5వ తేదీన స్థానిక మద్దిపాడు పంచాయతీ పరిధిలో సర్వే నెంబరు 49/1 సీ 4 ఎకరాల్లో గ్రామ కంఠంలోని చిల్లచెట్లను అక్రమంగా నరికి తరలిస్తున్నారని జిల్లా కలెక్టర్, జిల్లా ఉన్నతాదికారులకు గ్రామస్తులు, పంచాయతీ పాలక వర్గం సభ్యులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ క్రమంలో జిల్లా ఉన్నత స్థాయి అధికారుల ఆదేశాల మేరకు మండల విస్తరణ అధికారి కే.రఘుబాబు పంచాయతీ కార్యదర్శి షేక్ నూరుల్లా, గ్రామ సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లును గ్రామ పంచాయతీ కార్యాలయంలో 14వ తేదీన శుక్రవారం నాడు విచారణ చేపట్టనున్నట్లు గత వారం రోజుల కిందట ఇరువురికి నోటీసులు జారీ చేయడం జరిగింది. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో ఈవోఆర్డి చేపట్టిన విచారణకు సర్పంచ్ మద్దిరాల వెంకటేశ్వర్లు హాజరయ్యారు. పంచాయతీ కార్యదర్శి షేక్ నూరుల్లా ప్రమాదంలో గాయపడిన నేపథ్యంలో హాజరు కాలేదు గ్రామ సర్పంచ్ ఎం.వెంకటేశ్వర్లు వివరణ ఇస్తూ గత సంవత్సరం నవంబర్ నెలలో జరిగిన గ్రామ పంచాయతీ సాదారణ సమావేశం నందు గ్రామ పంచాయతీ నందలి జంగిల్ క్లియరెన్స్ చేయుటకు గ్రామ పంచాయతీ పాలక మండలి ఆమోదం తెలిపిందని, అవగాహన లోపం వలన సదరు గ్రామ కంఠ భూమి నందు జంగిల్ క్లియరెన్స్ చేయుటకు ప్రతిపాదించడం జరిగిందని, గ్రామ పంచాయతీ అనుమతి లేకుండా కొదుతున్న చిల్లచెట్లను తాము స్వాధీనం చేసుకున్నామని, సదరు చిల్లచెట్లతో పాటు మిగిలిన చెట్లను ఉన్నతాదికారుల అనుమతితతో బహిరంగ వేలం ద్వారా విక్రయించి గ్రామ పంచాయతీ ఆదాయం పెపుదలకు చర్యలు తీసుకుంటామని వివరణ ఇచ్చినట్లు సమాచారం. పూర్తి వివరాల్లో వెళ్తే.. ఈనెల 5వ తేదీన మద్దిపాడు పంచాయతీలోని సర్వే నెంబరు 49/1 సీ పంచాయతీ గ్రామ కంఠం ఖాళీ స్థలం నందు గల చిల్లచెట్లను కొందరు అక్రమంగా కొట్టుకుని తీసుకొని వెళ్తున్నారని, సదరు అక్రమ చర్య వలన మద్దిపాడు గ్రామ పంచాయతీ లక్షలలో ఆదాయం కోల్పోతుందని, సదరు అక్రమ చర్యను తక్షణమే నిలుపుదల చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని గ్రామ నివాసి మద్దా లక్ష్మీ నారాయణ జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం, ఉన్నతాధికారుల ఆదేశం మేరకు పంచాయతీ కార్యదర్శి షేక్ నూరుల్లా సదరు చెట్ల అక్రమ నరికివేత నిలువరించిన విషయం అందరికి విధితమే. సదరు పంచాయతీ నందు తీర్మాణాల్లో అవగాహన లోపం అని చూపుతూ పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు తప్పు దోరణలో వ్యవహారించారని గ్రామంలో ఆరోపణలు ఉన్నాయి. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా తక్షన చర్యలు తీసుకోవాలని, గ్రామ పంచాయతీ వారు నిర్వహించబోయే వేలం ద్వారా వచ్చిన ఆదాయంతో గ్రామ పంచాయతీ వారి గ్రామ కంటం 4 ఎకరాల ఖాళీ స్థలం చుట్టూ ఫెన్సింగ్ వేసి సదరు ఖాళీ స్థలంలో అటవీ శాఖ వారి సలహాతో గ్రామ పంచాయతీనకు ఆదాయం నిచ్చు సబాబు, జమాయిల్, చెట్లను పెంచి గ్రామ పంచాయతీ ఆదాయం పెంపుదలతో పాటు సదరు ఖాళీ స్థలం ఎవరు ఆక్రమించకుండా ఉండేందుకు అవకాశం ఉంటుందని పంచాయతీ పాలక మండలి సభ్యులు గతంలో ఈవోఆర్డీ కొండపి రఘుబాబు తెలిపారు. ఈ క్రమంలో ఈవోపీఆర్డీ గ్రామ సర్పంచ్ ఎం.వెంకటేశ్వర్లునుదేశించారు గ్రామ పంచాయతీకి చెందిన స్థలం నందిలి చిల్లచెట్లఅక్రమ నరికివేత్తపై జిల్లా ఉన్నతాధికారులకు విచారణ అధికారి త్వరలో విచారణనివేదిక అందజేయనున్నట్లు ఈవోపీఆర్డీ కొండపి రఘుబాబు తెలిపారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాలక మండలి సభ్యులు మద్దిపాడు పంచాయతీలోని గ్రామ కంఠ భూమిలో ఆదాయ వనరులు సమకూరే మొక్కలు నాటి పంచాయతీ ఆదాయాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని గ్రామస్తులు అంటున్నారు తెలిసినది.

## గ్యాస్ వినియోగంపై అవగాహన

**టంగుటూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



టంగుటూరు మండలం తూర్పునాయుడుపాలెం గ్రామంలోని జడ్పీహెచ్ హైస్కూల్ ఆవరణలో గ్యాస్ వినియోగంపై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టంగుటూరు మండల నిర్మల గ్యాస్ ఇండియన్ మేనేజర్ బాలాజీబాలు ఆధ్వర్యంలో యూనియన్ వారు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా విద్యార్థులకు గ్యాస్ వినియోగం గురించి ప్రమాదాల గురించి వివరించారు. జిల్లా అధికారులు పాఠశాల విద్యార్థులకు ప్రయోజనకరంగా ప్రమాదాలపట్ల అవగాహన కల్పించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చెత్తను తయారు చేసే కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ జనార్ధన్

**ముండ్లమూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆర్.జనార్ధన్ పెద్ద ఉల్లగల్లు గ్రామ పంచాయతీలోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రమును శుక్రవారం ఆకస్మికంగా విజిట్ చేయడం జరిగింది. పెద్ద ఉల్లగల్లు గ్రామ పంచాయతీ నందు గ్రీన్ అంబాసీడర్‌ల ద్వారా తీసుకురాబడిన ప్లాస్టిక్ డబ్బాలను వారు అమ్మడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ అన్ని గ్రామ పంచాయతీలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రములు అన్ని ఉపయోగంలోకి తీసుకొని వస్తున్నారని గ్రీన్ అంబాసిడర్ల ద్వారా గ్రామాల్లో ఉన్న చెత్తను ఇంటి నుండి సేకరించి సదరు చెత్తను ఎస్‌డబ్ల్యూపీసీ షెడ్డు వద్దకు తరలించి వర్మి తయారీ కార్యక్రమమును చేపట్టవలెనని సూచనలు జారీ చేశారు. సదరు కార్యక్రమం నందు పెద్ద ఉల్లగల్లు గ్రామ పంచాయతీ సర్పంచ్ జనమాల నాగేంద్రం, పంచాయతీ కార్యదర్శి జె.రాజరాజేశ్వరి, సచివాలయ సిబ్బంది, గ్రీన్ అంబాసీడర్లు పాల్గొన్నారు.

## కెల్లంపల్లిలో పొలంబడి

**ముండ్లమూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని కెల్లంపల్లి గ్రామం నందు జీఏపీ పొలంబడి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా శనగ పంటను సందర్శించిన సహాయ వ్యవసాయ సంచాలకులు దర్శి కే.బాలాజీ నాయక్ రైతులతో మాట్లాడుతూ పంట కోత సమయం దగ్గర పడినందున పంటలో పురుగు మందుల అవశేషాలు లేకుండా చూసుకోవాలని తెలియజేశారు. విత్తన నమూనాలను సర్టిఫికేట్ ఏజెన్సీ వారు పరీక్షించినప్పుడు వారి నాణ్యతా ప్రమాణాల ప్రకారం ఉన్నచో ఎఫ్‌పీఓ వారు మద్దతు ధర కన్నా అధిక ధరకు కొనుగోలు చేసి వారికి సర్టిఫికేట్ ఇస్తారని తెలియజేశారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ శనగలో ప్రస్తుతం తీసుకోవాల్సిన సస్యరక్షణ గురించి రైతులకు సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు గిరిబాబు, రైతులు పాల్గొన్నారు.

## దామోదరసంజీవయ్య అడుగుజాడల్లో నడవాలి

**- ఎంపీపీ గోళ్లపాటి సుధారాణి**

**దర్శి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



స్థానిక దర్శి ఎంపీపీ ఛాంబర్లో ఎంపీపీ గోళ్ళపాటి సుధారాణి అధ్యక్షతన దళిత తొలి ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య 104వ జయంతి సభ జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా నవ్యాంధ్ర మాదిగ చర్మ కారుల డప్పు కళాకారుల పోరాట సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు కవలకుంట్ల గోవింద్ ప్రసాద్ మాదిగ, రాష్ట్ర దళిత సేన దర్శి నియోజకవర్గ అధ్యక్షులు గర్నెపూడి ప్రేమ్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్, కరుణానిధి, కోటేష్, సత్యం పాల్గొన్నారు.

**వ్యవసాయ పరిశోధన స్థానంలో:**

దర్శిలోని వ్యవసాయ పరిశోధన స్థానం నందు మాజీ ముఖ్యమంత్రి దామోదర సంజీవయ్య జన్మదిన వేడుకలను కేవీకే ప్రధాన శాస్త్రవేత్త సంధ్యారాణి అధ్యక్షతన నిర్వహించారు. తొలుత సంజీవయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు వరప్రసాదరావు, హరిత, భరత్, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వేని పరిశీలించిన ఫారెస్ట్ ఆఫీసర్ జాన్సన్

**ముండ్లమూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో జరుగుతున్న రీ సర్వేని శుక్రవారం జిల్లా ఫారెస్టు ఆఫీసర్ జాన్సన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రజలకి అనుకూలంగా తమ భూముల దగ్గర రైతుల్ని ఉంచుకొని రీ సర్వేని చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఎల్.లక్ష్మీనారాయణ, ఆర్ఐ ఎస్ఎల్ మూర్తి, సీనియర్ అసిస్టెంట్ శేషగిరిరావు, మండల సర్వేయర్ కోటమరాజు, సచివాలయ సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఎస్సై మురళి

**దర్శి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆధ్వర్యంలో గురువారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీసు సెషన్ నిర్వహించారు. ఈ సెషన్ లో దర్శి ఎస్సై మురళి ద్వితీయ స్థానంలో నిలిచారు. అందుకు గాను ఎస్పీ దామోదర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్న ఎస్సై మురళి. ఈ సందర్భంగా ఎస్సై మురళిని దర్శి పోలీసు సిబ్బంది, దర్శి మండల ప్రజలు దర్శి నగర పంచాయతీ పరిధిలోని శివరాజ్‌నగర్ గ్రామ యువత శుక్రవారం దర్శి పోలీసు స్టేషన్‌లో ఎస్సై ఎం.మురళిని ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఇలాంటి ప్రశాంత పత్రాలు మరెన్నో భవిష్యత్తులో అందుకోవాలని మంచి స్థాయికి ఎదగాలని పోలీసు సిబ్బంది, మండల ప్రజలు కోరారు.

## కనిగిరి ఆర్డీఓ కార్యాలయం వద్ద ధర్నాను జయప్రదం చేయండి

**- ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.వీరారెడ్డి**

**పామూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని పీసీపల్లి మండలాలన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలోకి చేర్చాలని కోరుతూ ఈనెల 17న కనిగిరి, మార్కాపురం ఆర్డీఓ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాను విజయవంతం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కే.వీరారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక గుజ్జుల యలమందారెడ్డి భవన్‌లో ధర్నాకు సంబంధించిన కరపత్రికను వీరారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాలోని వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు తాగునీరు, సాగునీరు అందించుట కొరకు సీపీఐ ఆధ్వర్యంలో గుజ్జుల యలమందరెడ్డి, పూల సుబ్బయ్య, సానికొమ్ము కాశిరెడ్డి, కోటపాటి గురుస్వామిరెడ్డి, రావులపల్లి చెంచయ్యతో పాటు అనేక మంది కమ్యూనిస్టులు, మేధావులు, చట్టసభలతో పాటు ప్రజా ఉద్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును సాధించడం జరిగిందన్నారు. ఈనెల 17న ఆర్డీఓ కార్యాలయం వద్ద జరుగుతున్న ధర్నాలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సయ్యద్ మౌలాలి, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతల ప్రభాకర్, రైతు సంఘం నాయకులు పేరం రఘునాథరెడ్డి, వజ్రాల సుబ్బారావు, రాగిపాటి సూరిబాబు, ఇర్రి వెంకటరెడ్డి, ఆకుల మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## గిద్దలూరు కోర్టు పరిధిని కర్నూల్ హైకోర్టులో కలపాలని న్యాయవాదుల నిరసన

**గిద్దలూరు రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**



రాష్ట్ర విభజన తరువాత మొదట కర్నూలులో హైకోర్టు ఏర్పాటు చేయాలని అనుకున్న అప్పటి ప్రభుత్వం ఆ తరువాత అమరావతి హైకోర్టు ఏర్పాటు చేయడం జరిగిందని అయితే రాయల సీమ నుండి అమరావతిలోని హైకోర్టుకు కక్షిదారులు, న్యాయవాదులు చేరుకోవాలంటే అనేక అవస్థలు పడుతున్నారని గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. రాష్ట్ర ప్రజలు, న్యాయవాదులు అనేక పోరాటాల ఫలితంగా కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం సహకరించిందని, అయితే ఈ మధ్య కాలంలో కొందరు ప్రకాశం జిల్లాను అమరావతి హైకోర్టులో ఉంచాలని కోరుతుండటంతో పలువురు ప్రజలు ఆందోళన చెందుతున్నారని, గతంలో కూడా గిద్దలూరు కర్నూలు జిల్లాలోని ప్రాంతమని కావున ప్రస్తుతం గిద్దలూరు నియోజకవర్గంను కర్నూలు బెంచ్‌లో కలపాలని గిద్దలూరు బార్ అసోసియేషన్ సభ్యులు డిమాండ్ చేస్తూ శుక్రవారం వారి విధులను బహిష్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు పాలుగుళ్ళ శేషశయనారెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఉస్మాన్ షరీఫ్, ట్రెజరర్ ముత్తుముల రంగారెడ్డి, సీనియర్ న్యాయవాదులు వల్లెల వెంకటరామిరెడ్డి, పిడతల రాజశేఖర్ రెడ్డి, తురగా అంజనీకుమార్, మొఘల్ హజేరాంబి, కె హిమశేఖర్ రెడ్డి, కె రవిప్రకాష్ బాబు, దాసరి సంగీతరావు, కటారు పోలిరెడ్డి, తిరుమల ప్రసాద్, గిరి, పోలయ్య, సిద్దయ్య, రైడర్ బాబు, అహల్య, ఫాజిల్, అదిల్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు

**కనిగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



కనిగిరి పురపాలక సంఘం కార్యాలయంలో శుక్రవారం దామోదరం సంజీవయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఛైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, కమీషనర్ డానియేల్ జోసెఫ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పదవి చేపట్టి పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చిన గొప్ప నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య అని అన్నారు. కమీషనర్ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రానికి దామోదరం సంజీవయ్య చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రసాద్, హెల్త్‌ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు, పురపాలక సంఘం సిబ్బంది, మెప్మా సీఎంఎం కే.రఘు, సిబ్బంది, పారా లీగల్ వాలంటీర్ గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరక్టర్ రమేష్‌బాబు, జీఎస్‌అండ్‌జీడీకే ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవకుమార్, డాక్టర్ నాయబ్ రసూల్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉండేల వారి పెండ్లిసందడిలో పాల్గొన్న దద్దాల

**కనిగిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో గల కొత్తూరులో ఉండేల రామిరెడ్డి- రత్తమ్మ దంపతుల కుమారుడు ఉండేల వెంకటేశ్వరరెడ్డి పెండ్లి సందడిలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణయాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పల్నాటి భాస్కర్‌రెడ్డి, ఆవుల తిరుపతిరెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి, శ్యామల సాంబిరెడ్డి, నారాయణరెడ్డి, ఈర్ల శ్రీను, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, మడతల వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చీరాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**

పందిళ్ళపల్లి, చీరాల రూరల్, చల్లారెడ్డిపాలెం విద్యుత్ సబ్ స్టేషన్స్ నందు మరమ్మత్తుల కారనంగా కొత్తపేట, కొత్తరెడ్డిపాలెం, రామచంద్రాపురం, చల్లారెడ్డిపాలెం, అక్కయ్యపాలెం, లక్ష్మీపురం, పొట్టి సుబ్బయ్య పాలెం, కటారివారిపాలెం గ్రామాల్లో నేడు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏఈఈ తెలిపారు. కావున ప్రజలు సహకరించాలని కోరారు.

## కటారివారిపాలెం గ్రామస్తులతో మద్దులూరి ముఖాముఖి

**చీరాల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



మండలంలోని కటారివారిపాలెం గ్రామం నందు గ్రామ పెద్దలతో చీరాల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ ముఖాముఖి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ సమస్యలను మహేంద్రనాథ్‌కు వివరించారు. రోడ్లు, ఇళ్ల స్థలాలు, కరెంటు, మంచినీటి సదుపాయం తదితర సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. త్వరితగతిన సమస్యలను పరిష్కరిస్తానని మహేంద్రనాథ్ హామీ ఇచ్చారు. అధికారులకు వారి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

## బంగారు బాల్యంపై అవగాహన

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



నాగులుప్పలపాడు పరిషత్ కార్యాలయంలో బంగారు బాల్యంపై ఎంపీడీఓ మహాలక్ష్మీ అధ్యక్షతన మండల టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ 0-6 పిల్లల ఆధార్ కార్డు అప్‌డేషన్, ఇతర అంశాలపై చర్చించితీర్మాణించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డి, ఏఓ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్, కానిస్టేబుల్, ఎమ్మార్వో, ఎంఈఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## గుండ్లకమ్మలో ఇసుక తవ్వకాలు ఆపండి

**నాగులుప్పలపాడు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**



చదలవాడ పంచాయతీ పరిధిలోని గుండ్లకమ్మ వాగులో అక్రమంగా ఇసుక తవ్వకాలు సాగిస్తున్నట్లు మాజీ సర్పంచ్ కొల్లాంజనేయులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చదలవాడ వాగుపోరంబోకులో పేదలకు పట్టాలు ఇచ్చి ఉన్నారని, తాగునీటి బావులు బోర్లు కలవని ఆ ప్రాంతంలో అధికార పార్టీకి చెందిన వారు మద్దిరాలపాడు గ్రామానికి చెందిన రాంబట్ల చౌదరి అధికార పార్టీ ఎమ్మెల్యే పేరుతో అక్రమ తవ్వకాలు సాగిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

వాగులో చెట్ల పెంపకం: గుండ్లకమ్మ వాగులో ఒక వైపు ఇసుక తవ్వకాలు మరో వైపు ఆక్రమణలు యధేచ్ఛగా జరుగుతున్నాయని మాజీ సర్పంచ్ కొల్లాఆంజనేయులు శుక్రవారం తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. ఆయన ఫిర్యాదు మేరకు వీఆర్వోని పరిశీలించి నివేది ఇవ్వాలని ఆదేశించారు.

## ఎంపిడివో కార్యాలయంలో బంగారు బాలోత్సవాలు కార్యక్రమం

**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



ఎంపిడిఓ కార్యాలయంలో బంగారు బాలోత్సవాలు కార్యక్రమం పట్టణంలోని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం వివిధ శాఖల మండల అధికారులతో బంగారు బాలోత్సవాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌పిఓవై భాగ్యవతి మాట్లాడుతూ బాల కార్మికులు లేని, బాల్య వివాహం రహిత, అక్షర చైతన్య, ఆరోగ్య ప్రదమైన ప్రకాశం జిల్లా ఆవిష్కరణే లక్ష్యంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా దృష్టి పెట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా 15ఏళ్ళలోపు బాలలపై బాలలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి బంగారు బాల్యం కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. సంతోష, ఆరోగ్య, సురక్షితమైన బాల్యాన్ని వారికి అందించడం కోసం అందరూ పాటుపడాలని కోరారు. బాలల ఆధార్ పూర్తి స్థాయిలో ఎన్‌రోల్‌మెంట్ చేయించాలని బాల్య వివాహాలు అరికట్టుట, బాలల పోషకాహారం లోపం లేకుండా చూచుకొనుట, బాలలందరికీ టీకాలు వేయించడం, డ్రాప్‌అవుట్ స్టూడెంట్‌ని తిరిగి స్కూళ్ళలో చేర్చుట, తదితర అంశాలపై చర్చిండం జరిగింది. ఈ చర్చలో డిఎల్‌పిఓ వై భాగ్యవతి, మండల తహశిల్దార్ కె చిరంజీవి, రూరల్ సబ్‌ఇన్‌స్పెక్టర్ అంకంరావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి శ్రీనివాసులు, ఎంఈఓలు రాందాస్ నాయక్, శర్వాణి, పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ రోహిత్ నాయక్, ఐసిడిఎస్ సూపర్‌వైజంచ్, ఏటిఎం వెలుగు పిచ్చయ్య, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, మహిళా పోలీసులు, మండల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హయరింగ్ సెంటర్లను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారులు

**మార్కాపురం రూరల్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**



మండలంలోని అన్ని గ్రామాల యందు శుక్రవారం కమ్యూనిటీ హాయరింగ్ సెంటర్ల ద్వారా గ్రూప్ సభ్యులకు ఇచ్చిన వ్యవసాయ పరికరాలను జిల్లా ఆత్మ పిడి విజయనిర్మల తనిఖీ చేయం జరిగింది. ఈ సందర్భంగా ఆమె గ్రూప్ సభ్యులు సక్రమంగా నెల వారి కంతులు బ్యాంక్ యందు సక్రమంగా కడుతున్నారా లేదా అని తెలుసుకోవడం జరిగింది. రికార్డులు సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడం జరిగింది. అలాగే రైతులు నిర్ణయించుకున్న కనీస ధరకు గ్రామాలలోని ఇతర రైతులకు అద్దెకు ఇస్తున్నారా లేదా అని గ్రామాలలోని రైతులను అడిగి ఆమె తెలుసుకున్నారు. గ్రూప్ సభ్యులను కలిసి వారితో మాట్లాడి వివరాలను సేకరించడంతోపాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, పరికారాల అద్దె వివరాల ధరల పట్టికను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాలాజీ నాయక్, జేడిఏ కార్యాలయ టెక్నికల్ ఏఓ శ్రీనివాస నాయక్, మార్కాపురం ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులు, మండలంలోని విఏఏలు, గ్రామాల రైతులు పాల్గొన్నారు.



15-02Pg5exHMNWJQEC.qxd:15-02Pg5exHMNWJQEC.qxd 01/01/01 9:09 AM Page 1



## దామోదరం సంజీవయ్య జీవిత ప్రస్థానం స్ఫూర్తిదాయకం సిఎం చంద్రబాబు



సంజీవయ్య చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** నిజాయితీకి, నిరాడంబరత్వానికి, విలువలకు మారుపేరైన దామోదరం సంజీవయ్య 104వ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్య మంత్రి దామోదరం సంజీవయ్య జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి సీఎం చంద్రబాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. దేశంలోనే తొలి దళిత ముఖ్యమంత్రిగా పనిచేసిన సంజీవయ్య జీవిత ప్రస్థానం ఆద్యంతం స్ఫూర్తిదాయకం, ఆదర్శనీయమని అన్నారు. ఆ మహానుభావుని జయంతి వేడుకలను అధికారికంగా జరుపుకోవడం తెలుగు జాతికి గర్వకారణమన్నారు. ఆయన దేశసేవను, దళిత జనోద్ధరణను స్మరించు కుందామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. సంజీవయ్య పాలన విధానం స్ఫూర్తిదాయక మన్నారు. ఎన్డీఏ కూటమిలో దళితులకు పూర్తి స్థాయి న్యాయం అందించడం జరుగుతుంద న్నారు. వారికి,విద్యా, వైద్యం, ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో ప్రాధాన్యతను ఇస్తా మన్నారు.ప్రతి అంశంలోను వారికి ప్రాధాన్యతను అందిస్తామన్నారు.

# ఆర్థిక వృద్ధికి హస్తకళారంగమే బలమైన ఆధారం

### కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్



కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్‌కు స్వాగతం తెలుపుతున్న రాష్ట్ర చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** భారతదేశ ఆర్థిక వృద్ధిలో హస్తకళ రంగం కీలక భూమిక పోషిస్తోందని కేంద్ర చేనేత జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. శుక్రవారం న్యూఢిల్లీలో జరిగిన భారత్ టెక్స్ 2025లో ఆంధ్రప్రదేశ్ పావిలియన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏపీ చేనేత జౌళి శాఖ కమిషనర్ రేఖా రాణి, పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గిరిరాజ్ సింగ్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యుత్తమమైన హస్తకళ సంప్రదాయాలకు నిలయంగా ఉందన్నారు. ఈ కేంద్రం మన కళాకారుల నైపుణ్యానికి అద్దం పడుతుందన్నారు పరిశ్రమ పునరుద్ధరణ, మార్కెట్ విస్తరణ, స్థిరమైన అభివృద్ధికి అనుగుణంగా, శిల్పకారులను మద్దతు ఇవ్వడంపై . ప్రభుత్వ దృష్టి సారించిందన్నారు. రేఖా రాణి మాట్లాడుతూ భరత్ టెక్స్ వేదిక ద్వారా ఆంధ్రప్రదేశ్ కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అవ కాశం పొందు తార న్నారు. అంతర్జాతీయ మార్కెట్‌కి అను సంధానం కావడంతోపాటు, శిల్పకారుల స్థిరమైన అభివృద్ధికి ఈ ప్రదర్శన దోహదపడుతుందని వివరించారు. పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు మాట్లాడుతూ, హస్తకళలు కేవలం సంప్రదాయం మాత్రమే కాదని, వేలాది కుటుంబాలకు జీవనోపాధి మార్గమని పేర్కొన్నారు. ఈ ప్రదర్శన ద్వారా కళాకారుల మార్కెట్ విస్తరించి వారికి తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. భరత్ టెక్స్ 2025లో ఆంధ్రప్రదేశ్ పావిలియన్ సందర్శకులకు అందుబాటులో ఉంటూ, నైపుణ్య కలిగిన శిల్పకారుల ప్రత్యక్ష ప్రదర్శనలు, రాష్ట్ర సంప్రదాయ వస్త్ర సంపదను పరిశీలిన, ప్రామాణిక హస్తకళ వస్త్రాలను కొనుగోలు చేసే వీలును కల్పించనుంది. రాష్ట్రంలోని వెంకటగిరి, మంగళగిరి, ధర్మవరం, ఉప్పాడ, కలంకారి వంటి ప్రసిద్ధ హస్తకళ వస్త్ర సంపదను ఇక్కడ ప్రదర్శిస్తుండగా, దేశీయ, అంతర్జాతీయ వేదికలపై ఆంధ్రప్రదేశ్ హస్తకళ కళాకారులకు గుర్తింపు కల్పించడం, మార్కెట్ అవకాశాలను పెంచడం ఈ ప్రదర్శన ముఖ్య లక్ష్యంగా ఉంది. కార్యక్రమంలో ఎంఎస్ ఎంఇ కార్పొరేషన్ సిఇఒ, లేపాక్షి ఎండి ఎం. విశ్వ, చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు శ్రీకాంత్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మహా కుంభమేళాకు ప్రత్యేక రైళ్లు

**గుంతకల్లు రైల్వే,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగరాజ్(అలహాబాద్)లో జరుగుతున్న మహా కుంభమేళాకు దక్షిణ మధ్య రైల్వే చర్లపల్లి-దానాపూర్-చర్లపల్లి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి దానాపూర్ వెళ్లే నెంబర్ 07121ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 17వ తేదీ సోమవారం మధ్యాహ్నం 3.10గంటలకు చర్లపల్లి నుంచి బయలుదేరి దానాపూర్‌కు మంగళవారం రాత్రి 11.55గంటలకు చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో దానాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07122 ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ ఈ నెల 19వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.15గంటలకు దానాపూర్ నుంచి బయలుదేరి గురువారం రాత్రి 11.45గంటలకు చర్లపల్లి చేరుకుంటుంది. ఈ రైళ్లు మార్గమధ్యలో కాజీపేట,పెద్దపల్లి రామగుండం, మంచిర్యాల,బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్‌నగర్,బల్హార్షా,చంద్రాపూర్, సేవగ్రామ్,ఇటార్సీ, పిపారియా, జాబల్‌పూర్, కత్ని, సత్నా,మాణిక్ పూర్, ప్రయాగరాజ్(అలహాబాద్), మిర్జాపూర్, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ(మొగల్ సరాయ్),బక్సర్,అరా స్టేషన్లలో నిలుస్తాయి.

# తిరుమల సమాచారం

## శ్రీవారిని దర్శించుకున్న కర్ణాటక జడ్జి జస్టిస్ వెంకటేశ్‌నాయక్



**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శుక్రవారం ఉదయం కర్నాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకటేశ్‌నాయక్ కుటుంబంతో కలసి దర్శించుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయం వద్దకు విచ్చేసిన ఆయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అమరావతి నిర్మాణంపై దుష్ప్రచారం తగదు

### - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి


**శాంతిపురం, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ప్రజారాజధాని అమరావతి నగర నిర్మాణంపై వైకాపా దుష్ప్రచారం తగదని తెదేపా రాష్ట్ర అధికార ప్రతినిధి గౌనివారి శ్రీనివాసులు పేర్కొన్నారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాల కల్పతరువు అమరావతి నగరం అన్నారు. రాజధానిలో అభివృద్ధి పనులను కూటమి ప్రభుత్వం వేగవంతం చేస్తోందన్నారు. రైతుల మిగులు భూముల ద్వారా ప్రభుత్వానికి రెండు లక్షల కోట్లు వస్తాయన్నారు. రాజధాని నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వ నిధులు అవసరం ఉండదన్నారు. రాజధాని పునర్నిర్మాణ పనులకు 48012కోట్లకు అనుమతులు మంజూరైనట్లు చెప్పారు. వైకాపా పాలనలో అమరావతి విధ్వం సానికి గురైందన్నారు.

ప్రభుత్వ భవనాలు, ప్రధాన రోడ్ల నిర్మాణాలు, మౌలిక వసతులకు టెండర్లు పిలుస్తు న్నారన్నారు. పదేళ్ల తర్వాత అమరావతిలో భూముల ధరలు సైతం ఎకరా 50కోట్లకు చేరుతుందన్నారు.

## బెజవాడలో డిజిటల్ ఎవిడెన్స్‌పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్

### - హాజరుకానున్న హోం మంత్రి వంగలపూడి అనిత

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** నేటి ఉదయం 9.30 నుండి సాయంత్రం 6 గంటల వరకు లబ్బీపేట, వైవి రావు ఆస్పత్రి రోడ్ లోని ఎస్ఎస్ కన్వెన్షన్ పక్కన ఉన్న జిఆర్‌టి హోటల్స్‌లో డిజిటల్ ఎవిడెన్స్ ప్రాముఖ్యత గురించి రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ నిర్వ హిస్తున్నట్లు డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ బైరా రామకోటేశ్వరరావు శుక్రవారం తెలిపారు. ఈ వర్క్ షాపుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిం చనున్నారని పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమీషనర్ రాజశేఖరబాబు గౌరవ అతిథిగా హాజ రవుతారని, సాయంత్రం ఈగిల్ డైరెక్టర్, ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఆకే రవికృష్ణ కూడ ముగింపు వర్కు షాప్‌కి ముఖ్య అతిథిగా హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ వర్క్ షాపుకు రాష్ట్రం నలుమూలల నుండి 150 మంది ప్రాసిక్యూటర్స్ హాజరుకానున్నారని ఆయన పేర్కొన్నారు.



తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి, చిరంజీవి, బాలకృష్ణలను ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి

# తెలంగాణ సిఎంకు శ్రీకాళహస్తి శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

### పలువురు సినీనటులను స్వాగతించిన ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఈ నెల 21 నుంచి ప్రారంభమయ్యే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అతిథుల స్వాగతాలను ఈ ఏడాది శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.వారం రోజులుగా ఆయన అతిథుల ఆహ్వానాల్లో తలమునకలై ఉన్నారు. రెండు రోజుల పాటు విజయవాడలో ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుతో పాటు పరిపాలనలోని మంత్రులను ఆహ్వానించిన ఆయన నాలుగురోజుల పాటు ఢిల్లీలో తిష్టవేసి కేంద్రమంత్రులు, ఎంపిలను ఆహ్వానించారు.శుక్రవారం ఆయన తెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసి కలంకారి కండువాతో సత్కరించి శివయ్య ఉత్సవాలకు సంబందించి ఆహ్వానపత్రికను అందించారు. అలాగే హైదరాబాదులోని సినీ నటులను ఆహ్వానించారు.ఈ నేపథ్యంలో జనంలో మంచి ఫాలోయింగ్ ఉన్న నందమూరి బాలకృష్ణ, చిరంజీవి, నితిన్‌లను ఆహ్వానించారు. బాలకృష్ణకు శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి అవగాహన ఉండటంతో చిరంజీవికి శ్రీకాళహస్తి దివ్యక్షేత్రం ప్రాశస్త్యం గురించి వివరించారు.ఆలయం ప్రాధాన్యత గురించి వివరించారు. అతిథిగా రావాలని ఆహ్వానించారు. సుధీర్‌రెడ్డి వెళ్ళిన చోట ఆయనకు మంచి ఆదరణ లభిస్తుంది. ఇంకా ప్రభాస్‌ను ఆహ్వానించనున్నారు.ఎలాగైనా ఈ శివరాత్రి బ్రహ్మోత్సవాలను నభూతో అన్నట్లు నిర్వహించుటకు శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి కంకణ బద్దులై పరుగులు తీస్తున్నారు.అంతేకాక ఆలయం అభివృద్ధిలో మార్పు, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో మార్పులకు శ్రీకారం చుట్టారు. లైటింగ్ పూల అలంకరణలో ప్రత్యేకతను చాటుకోవాలని పరుగులు తీస్తున్నారు.

# రంజాన్ మాసం వస్తోంది: ఉపవాసదీక్షలకు సిద్ధం కండి

### హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు



**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 14 ప్రభాతవార్త** ముస్లింలు ప్రపంచ వ్యాప్తంగా పవిత్రంగాను,భక్తి భావానికి నిదర్శనంగా భావించే రంజాన్ మాసం వస్తుందని ఉపవాసదీక్షలకు సిద్ధం కావాలని హాఫీజే ఖుర్ ఆన్ మౌలానా రేహాన్ సాహెబ్ పిలుపు నిచ్చారు. షబ్బెబరాత్ సందర్భంగా గురువారం రాత్రి శ్రీకాళహస్తిలోని 14 మసీదుల్లో భక్తి శ్రద్దలతో నమాజులను ఆచరించారు. మసీదులు భక్తులతో కిట కిట లాడాయి. జామియామస్‌జిద్‌లో మౌలానా రేహాన్,నూర్ఏ మస్‌జిద్‌లో హాఫీజే ఖుర్ ఆన్ మౌలాన మహమ్మద్ ఆలి సాహెబ్‌లు షబ్బె బరాత్ సందర్భంగా ప్రార్థన్యతను వివరిస్తూ ఈ రాత్రి అల్లాహ్ ఆ ఏడాదిలో ప్రతి ఒక్కరికి ఏడాదిలో ఇచ్చే వరాలను నిర్ధారిస్తారన్నారు. వ్యాపారాల్లో లాభాలు,కుటుంబానికి సంబం ధించిన అంశాలు,ఆయుషుకు సంబంధించి అల్లాహ్ దైవ దూతలకు సూచిస్తారని వివ రించారు. అంతేకాక ఈ రాత్రి ఎంతో మహోన్నతమైనదన్నారు, భక్తి శ్రద్దలతో అల్లాహ్ వద్ద కన్నీరుమున్నిరుగా తాము తెలిసి తెలియక చేసిన తప్పులను మరో సారి చేయనంటూ వేడుకుంటే క్షమించే రాత్రిగా వివరించారు. అయి తే ఈ రాత్రి కూడా ఇద్దరి ప్రార్థనలను అల్లాహ్ ఆమోదించరని వివరిస్తూ విగ్రహారాధన, ఇతరులకు సంబందించి చెడుగా ఆలోచించే వారి ప్రార్థనలను ఆమోదించరని వివరించారు. కాబట్టి నిత్యం దేవుడు ఒక్కడే అని ఆతనే సర్వం నడుపుతున్న శక్తి అని ఆతనితో సమానంగా మరొకరు లేదని ఆరాధనకు ఆతనొక్కడే అర్హుడని నమ్మాలన్నారు. అంతేకాక పరనిందతో దూరంగా ఉండాలన్నారు. ఈ రాత్రి వరాల జల్లు, పాపవిమోచనానికి సంబంధించి ప్రార్థించే సుదినంగా వివరించారు. శుక్రవారం మధ్యాహ్నం ప్రార్థనలకు మసీదులు కిట కిట లాడాయి. ఈ సందర్భంగా హాఫీజే ఖుర్ ఆన్ రేహాన్ జామియా మస్‌జిద్‌లో ప్రార్థిస్తూ మనిషి తన జీవిత రహస్యాన్ని తెలుసుకోలేక తల్లడిల్లుతున్నా దన్నారు. ఈ ప్రపంచం మనిషికి ‘ ఓ మజిలీ’ అని మరచిపోరాదన్నారు.మానవుని జీవితం, శరీరం అశాశ్వతమైనదనే వాస్తవాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. మనకు మరణం తధ్యమని మరణం తరువాతిదే శాశ్వత జీవితం అని ఆ జీవితం స్వర్గధామం కావాలని అల్లాహ్‌ను ప్రార్థించాలని సూచించారు. షాబాన్ తరువాత వచ్చే రంజాన్ మాసం క్రమశిక్షణకు నిదర్శనం అన్నారు. నమాజు,ఉపవాసదీక్షలు త్రికరణశుద్దిగా ఆచరించాలన్నారు.ఎవరైతే అల్లాహ్ గురించి భయపడతారో వారు మంచివైపే పయనిస్తారన్నారు. మంచిపనులే చేస్తారన్నారు. రోజంతా ఉపవాస దీక్షతో పాటు ఐదుపూటల నమాజును ఆచరిస్తారన్నారు. ఇలాంటి మాసం మరొకటి లేదన్నారు.

### రాజధాని అమరావతిలో మౌలిక సదుపాయాలకు

## రూ.2906 కోట్ల వ్యయంతో ఎడిసిఎల్ టెండర్లు

**రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 15 ప్రభాతవార్త** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నా టెండర్ పిల్చేందుకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వడంతో తాజాగా రాష్ట్ర ప్రభుత్వం రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా శుక్రవారం 2906.06 కోట్లరూపాయల వ్యయంతో టెండర్లు పిలిచింది. ఈ మేరకు అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ టెండర్ ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం 202526 ఆర్థిక సంవత్సరం బడ్జెట్లో కూడా రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. రాజధాని నిర్మాణంలో భాగంగా మిగిలిన పనులకు టెండర్లు పిల్చే ప్రక్రియను తాజాగా మరల ప్రారంభించింది. ఇప్పటికే 38 వేల కోట్ల పైబడి నిధులతో టెండర్లు పిలిచారు. రాజధానిలో ఇప్పటికే పిలిచిన వివిధ పనులకు సంబంధించిన టెండర్లు గడువు కూడా దాదాపు పూర్తికా వచ్చింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి పనుల్లో భాగంగా మిగిలిన వాటికి కూడా టెండర్ల ప్రక్రియను చేపట్టింది. తాజాగా పిలిచిన పనుల్లో ఈ2 రోడ్డుకు 151.27 కోట్లు, ఈ4 రోడ్డుకు 496.18 కోట్లు, ఈ7 రోడ్డుకు 354.84 కోట్లు, ఈ 11 రోడ్డుకు 15.38 కోట్లు, ఈ 13 రోడ్డుకు 199.29 కోట్లు, ఈ 15 రోడ్డుకు 186.18 కోట్లు, ఎన్ 8 రోడ్డుకు 581.55 కోట్లు, ఎన్ 13 రోడ్డుకు 245.50 కోట్లు కేటాయించి టెండర్లు పిలిచారు. దాదాపు ఈ టెండర్ పనుల్లో ఉన్నవన్నీ రోడ్లు, డ్రైనేజీ, వాటర్ పైప్ లైన్ ,సైకిల్ ట్రాక్, అవెన్యూ ప్లాంటేషన్ తదితర మౌలిక సదుపాయాలు ఉన్నాయి. 2906 కోట్ల అంచనా వ్యయంతో పిలిచిన ఈ టెండర్ పనులు టెండర్ల ప్రక్రియ శుక్రవారం ప్రారంభమైంది.టెండర్ లో పాల్గొనేందుకు మార్చి 3 చివరి గడువు. ఇదే రోజున టెక్నికల్ బిడ్లు కూడా ఓపెన్ చేసి టెండర్లను ఖరారు చేస్తారు.

## ఇకపై పర్యాటక శాఖ ద్వారా తిరుమల శ్రీ వారి దర్శన భాగ్యం..

### టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ వినతికి స్పందించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి దర్శన సౌకర్యాలను గతంలో మాదిరిగా పర్యాటక శాఖ పరిధిలో పునరుద్ధరించేందుకు ఆ శాఖ నిర్ణయించింది, ఆంధ్రప్రదేశ్ సచివాలయంలో జరిగిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దర్శన సౌకర్యాల విషయమై ముఖ్యమైన చర్చ జరిగింది గత కాలంలో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక దర్శన ప్యాకేజీలను అందించడం జరిగేది. అయితే, గత ప్రభుత్వ హయాంలో జరిగిన అక్రమాలు మరియు అవకతవకల కారణంగా ఈ సదుపాయాన్ని రద్దు చేయవలసి వచ్చింది. దీని వలన పర్యాటక శాఖకు గణనీయమైన ఆదాయ నష్టం వాటిల్లింది. ఈ పరిస్థితిని సమీక్షించిన ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ , ఈ అంశాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యమంత్రి ఈ విషయంపై సానుకూలంగా స్పందించి, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)తో సమన్వయం చేసుకొని దర్శన ప్యాకేజీలను పునరుద్ధరించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయంతో భక్తులకు మరింత సులభంగా శ్రీవారి దర్శనం లభించడమే కాకుండా, పర్యాటక శాఖకు కూడా అదనపు ఆదాయం లభించనుంది. దీనివల్ల రాష్ట్ర పర్యాటక రంగ అభివృద్ధికి ఊతం లభిస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా: ప్రత్యేక దర్శన ప్యాకేజీల ప్రణాళిక రూపకల్పన భక్తుల సౌకర్యార్థం అదనపు సేవల కల్పన పారదర్శక నిర్వహణ విధానాల అమలు ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థ ఏర్పాటు.

# విజయవాడలో నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవం ఆంధ్రప్రదేశ్ 2025 ఘనంగా ప్రారంభం



విజయవాడలో నాబార్డ్ గ్రామీణ భారత మహోత్సవం ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధిం** నైపుణ్యం కలిగిన కళాకారులకు, స్వయం సహాయక సంఘాల సభ్యులకు జీవనోపాధి అవకాశాలను కల్పించడమే ఆశయంగా గ్రామీణ్ భారత్ మహోత్సవ్ - ఆంధ్రప్రదేశ్ 2025” ను ఏర్పాటు చేసినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. విజయవాడ లోని మేరీస్ స్టెల్లా ఇండోర్ స్టేడియం లో ఏర్పాటు చేసిన గ్రామీణ్ భారత్ మహోత్సవ్ - ఆంధ్రప్రదేశ్ 2025” ను జిల్లా కలెక్టర్ లక్ష్మీశ జ్యోతి ప్రజ్వలనతో శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాబార్డ్, ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం విజయవాడ వారు ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లే ఈ ఏడాది కూడా గ్రామీణ్ భారత్ మహోత్సవ్ - ఆంధ్రప్రదేశ్ 2025” లో భాగంగా రాష్ట్ర స్థాయి చేనేత మరియు హస్త కళల ప్రదర్శనను ఏర్పాటు చేయటం సంతోషంగా ఉందన్నారు. కళాకారుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కృషి చేస్తున్నాయన్నారు. సాంప్రదాయ చేనేత, హస్తకళలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ఆఫ్‌ఫార్మ్ ప్రొడ్యూసర్స్ ఆర్గనైజేషన్ ఉత్పత్తులను ప్రోత్సహించడానికి, నాబార్డ్ మార్కెటింగ్ చేసేందుకు పెద్ద ఎత్తున చర్యలు తీసుకుంటుందన్నారు. నాబార్డు గ్రామీణాభివృద్ధిలో పోషిస్తున్న కీలక పాత్రను ప్రశంసిస్తూ, రైతులు, స్వయం సహాయక బృందాలు, మరియు సూక్ష్మవ్యా పారులు తమ ఉత్పత్తులను విస్తృత మార్కెట్లకు తీసుకెళ్లేందుకు ఇలాంటి ప్రదర్శనలను వినియోగించుకోవాలని సూచించారు. ఫిబ్రవరి 14 నుండి 23 వరకు జరగనున్న ఈ ప్రదర్శనలో, దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన గ్రామీణ కళాకారులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించే అరుదైన అవకాశం పొందు తారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సాంప్రదాయ హస్తకళల్లో మంగళగిరి పట్టు, ఉప్పాడ, పొందూరు ఖద్దరు, తెలంగాణ ప్రత్యేకతలైన నారాయణపేట సిల్క్ కాటన్ చీరలు, అలాగే శ్రీకాకుళంలోని సిక్కోలు కాటన్ చీరలు ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నాయన్నారు. తిరుపతికి చెందిన బాలాజీ హస్త కళలు, ధర్మవరం పట్టు చీరలు, శ్రీ బాలాజీ కాటన్ సిల్క్, కొండపల్లి, ఏటికొప్పాక వంటి సంప్రదాయ కళాఖండాలతో పాటు, తమిళనాడు నుండి ప్రత్యేకంగా వచ్చిన నవసారిగై వీసీశివీ పట్టు చీరలు కూడా ఈ ప్రదర్శనలో ప్రాముఖ్యత సంతరించుకున్నాయన్నారు. నాబార్డు సీజీఎం ఎం. ఆర్. గోపాల్ (ఏపీ) మాట్లాడుతూ గ్రామీణ భారతదేశ అభివృద్ధి కోసం నాబార్డు చేస్తున్న సమగ్ర కృషిని వివరించారు. గ్రామీణ రైతులు, మత్స్యకారులు, చేనేత కళాకారులు, మరియు చిరు వ్యాపారస్తుల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచేందుకు సహకారం అందిస్తూ, కొత్త ఆర్థిక నమూనాలను, సహకార సంస్థల బలోపేతాన్ని, గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధిని నాబార్డు ముందుకు తీసుకెళ్తోందన్నారు.

నాబార్డు (ఏపీ) జనరల్ మేనేజర్, డా. కె.వి.ఎస్. ప్రసాద్ హాజరైన అతిథులకు మరియు కళాకారులకు స్వాగతం పలుకుతూ.. ఈ మహోత్సవం గ్రామీణ కళాకారులకు విస్తృత మార్కెట్ అవకాశాలు కల్పించే వేదికగా నిలుస్తుందన్నారు.

# బకాయిల విడుదలకు ముఖ్యమంత్రి గ్రీన్ సిగ్నల్: మంత్రి సవిత

**సచివాలయం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త:** పెండింగ్ ట్యూటర్స్ హానరోరియంకు సంబంధించి 485హస్టళ్ళలో 2024మార్చి వరకు గత ప్రభుత్వం పెట్టిన రూ.2.02కోట్ల బకాయిలు, విడుదల చేసినందుకు బిసి సంక్షేమ శాఖ మంత్రి సవిత సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ ఏడాది ఫిబ్రవరి వరకు చెల్లించాల్సి ఉన్న రూ.2.33కోట్ల బకాయిలు మొత్తం కలిపి రూ.4.35కోట్లు చెల్లించాలి ఉందని అధికారులుసీఎం దృష్టికి తీసుకురాగా,వెంటనే చెల్లించేందుకు అనుమతి ఇచ్చారు.డైట్ చార్జెస్‌కు సంబంధించి రూ.185.27కోటు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు వివరించగా ప్రస్తుతం రూ.110.52కోట్ల చెల్లింపుకు సీఎం అంగీకారం తెలిపారు.అదే విధంగా కాస్మోటిక్ బిల్లులు రూ.29కోట్లు చెల్లించాలని ఆదేశించారు.హాస్టళ్ళ విద్యుత్ సరఫరాకు సంబంధించిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే చెల్లించాలని సూచిం చారు. సత్యసాయి జిల్లాలోని నసనకోట, ఆత్మకూరు బిసి సంక్షేమ బాలికల పాఠశాలలను రెసిడెన్షియల్ బిసి గర్ల్స్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేసేందుకు సీఎం సుముఖత వ్యక్తంచేశారు. కుప్పంలోనూ బిసి బాలికల రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు.

ఈ విషయంపై రాష్ట్ర బిసి సంక్షేమ సంఘం నాయకులు కేశాని శంకరరావు బిసి ఉద్యోగ సంఘం నాయకులు దాసరి దయానందరాజు బిసి సంక్షేమ శాఖమంత్రిని కలసి కృతజ్ఞతలు తెలిపారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్

**విజయవాడ, ఫిబ్రవరి14,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ప్రవేశపెడుతూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. డాక్యుమెంట్ల రిజిస్ట్రేషన్ కోసం ముందస్తుగా అప్పాయింట్‌మెంట్ తీసుకునేలా డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆన్‌లైన్ డేటా ఎంట్రీ సిస్టమ్ ద్వారా ప్రజలు వివరాలు నమోదు చేసుకునే అవకాశం కల్పించింది. ఆన్ లైన్ డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా డిజిటల్‌గా రిజిస్ట్రేషన్ కోసం టోకెన్ తీసుకునే అవకాశం ఉంది. తద్వారా డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్‌లు, లేదా వివాహ రిజిస్ట్రేషన్ లాంటి వివిధ సేవలను ఎంపిక చేసుకునే వీలు ఉంటుంది. ఈ వ్యవస్థ ద్వారా టోకెన్ తీసుకోగానే సబ్ రిజిస్ట్రార్‌కు ప్రత్యేక క్యూ ఆర్ కోడ్ జనరేట్ అవుతుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. స్లాట్ బుకింగ్ సేవలను ఉచితంగానే అందించనున్నట్టు తెలిపింది. డైనమిక్ క్యూ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా నమోదు అయిన స్లాట్‌ను రద్దు చేసుకుంటే రూ.100, సమయం మార్పు చేస్తే రూ.200 చెల్లించాలని స్పష్టం చేసింది. ఈ వ్యవస్థ ద్వారా స్లాట్ బుకింగ్ చేసుకున్న ముందు రోజే ఆన్‌లైన్ ద్వారా డాక్యుమెంట్‌లను అప్లోడ్ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్‌కు సంబధించిన ఫీజులు చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాల్లో పేర్కొంది. ఎనీవేర్ రిజిస్ట్రేషన్ ప్రాతిపదికన ఈ సిస్టమ్ ద్వారా అప్లోడ్ చేసిన డాక్యుమెంట్లను పరిశీలించి ఆమోదం తెలియజేయాలన్నారు.

## విజయవాడలో సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు చేయాలని సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ (సీఏటీ) నిర్ణయించింది. ఈ మేరకు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ చైర్మన్ శుక్రవారం ప్రకటించారు. హైదరాబాద్ బెంచ్‌కు చెందిన సర్క్యూట్ బెంచ్‌ను విజయవాడలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 17వ తేదీ ఉదయం 11.00 గంటలకు వర్చువల్ విధానంలో ఈ సర్క్యూట్ బెంచ్‌ను ప్రారంభించాలని ముహూర్తం ఖరారు చేసినట్లు తెలిపారు. అయితే ఇప్పటి వరకు సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ కోసం హైదరాబాద్ కేంద్రంగా అఖిల భారత సర్వీసు అధికారులు తరచు వెళ్లేవారు.

ఇక విజయవాడలో సర్క్యూట్ బెంచ్ ఏర్పాటు కావడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతోన్నాయి. అఖిల భారత స్థాయి అధికారులు..

ప్రభుత్వ బదిలీలు తదితర అంశాలపై సెంట్రల్ అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయిస్తారు.

15-02pg6exHMNWJQE.qxd:15-02pg6exHMNWJQE.qxd 01/01/01 9:22 AM Page 1



## స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణపై క్లారిటీ ఇచ్చిన కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ

**ఒంగోలు, ప్రభాతవార్త** విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేసే ఆలోచన కేంద్రానికి లేదని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి శ్రీనివాస వర్మ స్పష్టం చేశారు. శుక్రవారం ప్రకాశం జిల్లాలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ కొన్ని కారణాల వల్ల నష్టాల్లో ఉందన్నారు. దేశంలో అత్యున్నతమైనది విశాఖ స్టీల్‌ప్లాంట్ అని ఆయన అభివర్ణించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఆంధ్రప్రదేశ్ ప్రజల మనోభావాలు దెబ్బతిన్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దృష్టిలో పెట్టుకుని విశాఖ స్టీల్ ప్లాంట్‌కి రూ.11,400 కోట్లు ఆర్థిక ప్యాకేజీని కేంద్రం కేటాయించిందని గుర్తు చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కృషితోనే విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ప్రత్యేక ప్యాకేజీ వచ్చిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో విశాఖ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని చెప్పారు. స్టీల్ ప్లాంట్‌ని నష్టాల్లో నుంచి లాభాల్లోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నామని కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ వివరించారు. మరో వైపు కేంద్ర ఉక్కు శాఖమంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఇటీవల విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌లో పర్యటించారు. ఆ క్రమంలో సిబ్బందితో ఆయన సమావేశమయ్యారు. ఈ సంస్థ ప్రైవేటీకరణ జరగదని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికిభరోసా ఇచ్చారు. కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి విశాఖపట్నం పర్యటనలో ఆయన వెంట శ్రీనివాస వర్మ ఉన్నారు. అలాగే ఈ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం భారీగా నిధులు సైతం కేటాయిస్తుందన్న సంగతి తెలిసిందే. 2019లో విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు అడుగులు పడ్డాయి. ఆ సమయంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైసీపీ ప్రభుత్వం.. ఈ సంస్థ ప్రైవేటీకరణను అడ్డుకోలేకపోయింది. అంతే కాకుండా కేంద్రంతో ఈ అంశంపై వైసీపీ ఎంపీలు సైతం కనీసం ఎప్పుడు చర్చించలేదు. ఇటువంటి పరిస్థితుల్లో స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు ఆందోళనలకు దిగారు. వారికి అండగా నిలబడేందుకు నాటి అధికార ప్రజా ప్రతినిధులు సైతం చొరవ చూపలేదు. అయితే ఒకటి రెండు సార్లు మాత్రం విశాఖపట్నం వేదికగా.. నిరసనలు తెలిపేందుకు గత అధికార పార్టీల నేతలు దీక్షకు దిగి మమ అనిపించారు.

అయితే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఏపీ ఓటరు కూటమికి పట్టం కట్టాడు. దీంతో చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అదికాక కూటమిలో బీజేపీ సైతం భాగస్వామ్యం కావడంతో.. ఆంధ్రప్రదేశ్‌పై కేంద్రం ప్రత్యేక దృటస్టి సారించింది.

అందులో భాగంగా రాజధాని అమరావతి నిర్మాణం, రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి భారీగా కేటాయింపులు జరుపుతోంది. ఆ క్రమంలో

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను నిలుపుదల చేసేందుకు కేంద్రం తనదైన శైలిలో ముందుకు వెళ్తోంది.

## అమరావతి బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి నిబంధనలు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని విస్తృతంగా అభివృద్ధిచేయడానికి ,ప్రచారానికి అవసరమైన బ్రాండ్ అంబాసిడర్లను వివిధ దశల్లో నియమించాలని నిర్ణయించినట్లు మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి ఎస్.సురేష్ కుమార్ వెల్లడించారు. శుక్రవారం అమరావతి రాజధానికి బ్రాండ్ అంబాసిడర్లను ఎంగేజ్ చేసుకొనేందుకు సంబంధించిన నియమ నిబంధనలను ఆయన అమరావతిలో విడుదల చేశారు. అందుకు సంబంధించిన జీవో 107ను జారీ చేశారు.అనంతరం ఏపి మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేష్ కుమార్ మాట్లాడుతూ.. ఏపీ సీఆర్డీయే ఇచ్చిన ప్రపోజల్స్‌ను ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. బ్రాండ్ అంబాసిడర్ల నియామకానికి ప్రపంచంలో అత్యధిక ఫోకస్ కలిగి ఉండడంతో పాటు అభివృద్ధి, కొత్తదనం తదితర అంశాలను ప్రాతిపదికగా తీసుకొని వెల్లడిస్తామన్నారు. బ్రాండ్ అంబాసిడర్లు.. గొప్ప కమిట్‌మెంట్‌తోపాటు రాజధాని ప్రాంతంలో స్థానికులతో కలిసి పని చేయాలని చెప్పారు. ఇక అమరావతి బ్రాండ్ అంబాసిడర్లుగా నామినేషన్లను సిఎం చంద్రబాబు నాయుడు, సిఎం కార్యాలయం ద్వారా ఎంపిక జరుగుతోందని వివరించారు. అయితే అమరావతికి అంబాసిడర్‌గా ఎంపికైన వారికి ఏడాది పాటు టర్మ్‌గా నిర్ణయించినట్లు వెల్లడించారు. అంతేకాకుండా.. ఏపీసీఆర్డీఏ, అమరావతిల ఇమేజ్‌ను పెంచేలా బ్రాండ్ అంబాసిడర్ల పాత్ర ఉండాలని అభిప్రాయపడ్డారు.

## కాలినడకమార్గంలో మళ్లీ చిరుత!

### - మొన్న ఘాట్ రోడ్లో ఏనుగులు - భయంతో వణుకుతున్న భక్తులు




**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:**శేషాచలం అటవీప్రాంతంలో చిరుతల సంచారం మళ్ళీ మొదలైంది. ఎప్పుడో వస్తాయి పోతాయి అనుకుంటే అంతా పొరబడినట్లే. గత దశాబ్దకాలంగా తిరుమల కాలినడక మార్గాల్లో, ఘాట్‌రోడ్లలో తరచూ చిరుతలు సంచరిస్తూ భక్తులను భయాందోళనకు గురిచేస్తున్నాయి. గత మూడునెలల క్రిందట చిరుతల సంచారంతోఏకంగా రాత్రి 9గంటల తరువాత ఉదయం 6గంటల వరకు ఘాట్‌లో ద్విచక్రవాహనాల ప్రయాణాన్ని నిషేధించిన టిటిడి తాజాగా కాలినడకమార్గంలో గురువారం రాత్రి 7వమలుపు వద్ద చిరుతపులి సంచరించడంతో భక్తులు వణికిపోయారు. చిరుత ఆనవాళ్ళను గుర్తించే పనిలో అటవీశాఖ అధికారులు నిమగ్నమయ్యారు. భక్తులను అప్రమత్తం చేస్తున్నారు. కాగా గతంలో కాలినడక మార్గంలో ఏకంగా ఓ చిన్నారిని రెండేళ్ళక్రిందట హతమార్చడం, మరో బాలుడు తీవ్రంగా గాయపడి మృత్యుంజయుడవడం తెలిసిందే. అటవీప్రాంతాన్ని ఆనుకునే ఉన్న చోట చిరుతపులి సంచారం ఉన్నట్లు తెలుస్తోంది. తిరుమల శేషాచలంఅటవీప్రాంతాన్ని ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. ఒక మొదటి,రెండవ ఘాట్‌రోడ్లు చాలావరకు అటవీప్రాంతంలోనే ముడిపడిఉన్నాయి. ఈ నేపథ్యంలో తరచూ ఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. నాలుగేళ్ళక్రిందట రెండోఘాట్‌లో చివరిమలుపు వద్ద తిరుమలకు చెందిన ట్రాఫిక్ పోలీసులు, స్థానికులు ద్విచక్రవాహనంలో వెళుతుండగా వెంబడించి దాడిచేసిన ఘటన గుర్తుఉంది. అలాగే శ్రీవారిమెట్టుమార్గంలో ఏకంగా బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది. మొదటిఘాట్‌లో మోకాళ్ళపర్వతం సమీపంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి సమీపంలో నడకదారిలో వస్తున్న భక్తులపై గత ఏడాది దాడికి ప్రయత్నించి వాహనాల రాకతో పరుగులుతీసింది. తిరుమలకు వచ్చే భక్తులకు చిరుతల భయం పట్టుకుంది. శేషాచలం అటవీప్రాంతంలో గత ఏడాది వరకు దాదాపు 300వరకు చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణనచేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. ఆహారం కోసం అడవిలో దారితప్పి నడకమార్గాల్లో, ఘాట్‌రోడ్లపై వస్తుంటాయని, ఆ సమయంలో మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని, అక్కడక్కడా ఇద్దరు ముగ్గురు వస్తుంటే దాడిచేస్తున్నాయనేది టిటిడి అధికారుల, అటవీశాఖ వర్గాల వాదన. నడకమార్గాల్లో చిరుతపులులు, ఏనుగుల సంచారం తీవ్రంగా ఉంది. అటవీప్రాంతాన్ని ఆనుకుని వున్న నడకమార్గాల్లో రక్షణగోడలచుట్టూ ఇనుపకంచె ఏర్పాటుచేస్తే ఇలాంటి ప్రమాదం ఉండదు. అయితే టిటిడి అధికారులు ఆ దిశగా దృష్టిసారించలేదనేది అర్థమవుతుంది. ఇంకా మొదటిఘాట్‌లో అధికభాగం అటవీప్రాంతానికి, నడకమార్గానికి ఆనుకునే ఉన్నాయి.

## పోలవరం, అమరావతికి భారీగా నిధులు

### బడ్జెట్‌లో కేటాయింపు: ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని ప్రాధాన్యతరంగాలకు, సంక్షేమాభివృద్ధికి,ఆర్థికార్జనకు ప్రాముఖ్యతను ఇస్తూ బడ్జెట్‌లో నిధులు కేటాయిస్తామని ఏపీ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ స్పష్టం చేసారు.కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తొలిసారి ప్రవేశ పెట్టనున్న పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్ కసరత్తు తుదిదశకు చేరుకుంది. బడ్జెట్ కేటాయింపులపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ శాఖల వారీ సమీక్షలు నిర్వహించారు.శుక్రవారం పరిశ్రమలు, హోం, పౌరసరఫరాల శాఖల మంత్రులతో పయ్యావుల సమావేశం అయ్యారు.ఇప్పటికే సీఎం చంద్ర బాబుతో పయ్యావుల కేశవ్ సమావేశమయి,బడ్జెట్ రూపకల్పనపై కీలకంగా చర్చించారు.ఈ క్రమంలో తమ తమ శాఖల కేటాయింపులపై టీజీ భరత్, అనిత, నాదెండ్ల మనోహర్ లు ఆర్థిక మంత్రికి ప్రతిపాదనలు అందజేసారు.. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూనే మేనిఫెస్టోలో అమలు చేయాల్సిన అంశాలు, ఇతర ప్రభుత్వ ప్రాధాన్యతలతో బడ్జెట్ రూపకల్పన పూర్తికావొచ్చింది. సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లుగా బడ్జెట్ రూపకల్పన సాగుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 28వ తేదీన ఉభయసభల్లో ప్రవేశపెట్టనున్న వార్షిక బడ్జెట్‌కు సంబంధించి ఇప్పటి వరకూ 28 శాఖల సమీక్షలను ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ పూర్తి చేశారు. బడ్జెట్ రూపకల్పనపై ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముమ్మర కసరత్తు కొనసాగిస్తున్నారు. వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులతో ప్రీబడ్జెటరీ సమావేశాలు నిర్విరామంగా చేపట్టారు. ఉదయం నుంచి అర్థరాత్రి వరకు వివిధ శాఖల మంత్రులు, కార్యదర్శులతో సాగిన వరుస భేటీల్లో తమతమ శాఖలకు కావాల్సిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆయా శాఖల మంత్రులు, ఉన్నతాధికారులు ఆర్థిక మంత్రికి సమర్పించారు. ఆయా శాఖలు ఇచ్చిన ముఖ్యమైన బడ్జెట్ ప్రతిపాదనలను పరిగణ నలోకి తీసుకోవాలని ఆర్థిక శాఖ ఉన్నతాధికారులకు పయ్యావుల సూచించారు. విద్యా, వైద్యారోగ్య శాఖల్లో కేంద్రం నుంచి నిధుల లభ్యత ఎక్కువగా ఉండే అవకాశం ఉందనే అంశాన్ని ఆర్థిక శాఖ పరిశీలిస్తోంది. కేంద్ర పథ



బడ్జెట్‌లో భారీగా నిధులు కేటాయింపుపై అధికారులతో సమావేశం నిర్వహిస్తున్న ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్

కాలను సద్వినియోగం చేసు కునేలా బడ్జెట్ కసరత్తులు చేప ‍దుతున్నారు. ఖర్చు పెట్టిన కేంద్ర నిధులకు యూసీల జారీ ప్రక్రియను త్వరితగతిన చేపట్టా లని మంత్రి పయ్యావుల అధికారులకు సూచిం చారు. కేంద్రం నుంచి నిధులను రాబట్టుకునేలా కేంద్ర బడ్జెట్‌ను అధ్యయనం చేయాలని నిర్ణయించారు. ఆర్థిక శాఖ ముందు మంత్రి నారాయణ ప్రతిపాదనలు: ఇప్పటికే దేవాదాయ, క్రీడలు, వ్యవసాయ, పంచాయతీ రాజ్, కాలుష్య నియంత్రణ, సెర్ప్, ఎంఎస్ఎంఈ, మున్సిపల్, రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్, గృహ నిర్మాణం, ఐ అండ్ పీఆర్, ఇంధన శాఖలతో పయ్యావుల వరుస సమీక్షలు నిర్వహించారు. మున్సిపల్ శాఖలోని అన్ని విభాగాలకు సంబంధించి మంత్రి నారాయణ ఆర్థిక శాఖ ముందు ప్రతిపాదనలు ఉంచారు. అమరావతితో పాటు పట్టణాల అభివృద్ధికి సంబంధించిన కీలక శాఖ కావడంతో కేటాయింపుల విషయంలో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. అత్యంత కీలకమైన విద్యుత్ శాఖకు కేటాయింపుల పరంగా అధిక ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి గొట్టిపాటి రవి పయ్యావులను కోరారు. విద్యుత్ శాఖ అనుబంధ విభాగాలకు సంబంధించిన కేటాయింపుల ప్రతిపాదనలను ఈ సందర్భంగా ఆర్థిక శాఖ అధికారులకు అందజేశారు. మేనిఫెస్టో హామీలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు ఉండాలన్న సీఎం చంద్రబాబు ఆదేశాల ప్రకారం కేటాయింపులు జరగాలని మంత్రి గొట్టిపాటి కోరారు. రెవెన్యూ శాఖకు సంబంధించిన రీసర్వే ఇతర ప్రాజెక్టుల కోసం కేటాయింపులు చేయాల్సిందిగా రెవెన్యూ శాఖ కోరింది. మంత్రుల ప్రతిపాదనలన్నింటిని పరిగణనలోకి తీసుకుంటామని ఆర్థిక మంత్రి పయ్యావుల స్పష్టం చేసారు. పోలవరం ప్రాజెక్టు, అమరావతి రాజధాని నిర్మాణాలకు సంబంధించి బడ్జెట్‌లో నిధులు ఉంటాయని తెలిపారు.

## తులసిబాబుకు హైకోర్టులో ఎదురుదెబ్బ - రఘురామ కస్టోడియల్ టార్చర్ కేసు!

**విజయవాడ.ఫిబ్రవరి14,ప్రభాతవార్తప్రతినిధి:** నర్సాపురం మాజీ ఎంపిగా ఉన్న సమయంలో ఏపీ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజుపై థర్డ్ డిగ్రీ ప్రయోగం కేసులో కామేపల్లి తులసిబాబుకు ఏపీ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తులిసిబాబు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం డిస్మిస్ చేసింది. ఈ కేసులో కీలక నిందితులు అరెస్ట్ కావాల్సి ఉండటంతో బెయిల్ ఇవ్వలేమని హైకోర్టు తేల్చిచెప్పింది. ఈ కేసులో తనకు బెయిల్ ఇవ్వాలంటూ ఇరవై రోజుల క్రితం తులసిబాబు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. జిల్లా కోర్టులో కాకుండా హైకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు తులసిబాబు. ఈ పిటిషన్‌పై హైకోర్టులో విచారణకు రాగా.. ఈ కేసులో కీలక నిందితులను అరెస్ట్ చేయాల్సి ఉన్నందున బెయిల్ ఇవ్వలేమని హైకోర్టు అభిప్రాయపడింది. మరికొంతమంది కీలక నిందితులు కూడా అరెస్ట్ కావాల్సి ఉంది. ఇందులో అప్పటి ఇంటలిజెన్స్ బాస్ పీఎస్ఆర్ ఆంజనేయులుతో పాటు అప్పటి సీఐడీ డీజీ పీవీ సునీల్ కుమార్, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసులో ఇప్పటికే అరెస్ట్ అయిన విజయ్ పాల్‌కు మాత్రం జిల్లా కోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. అంతకు ముందు విజయ్ పాల్‌కు కూడా జిల్లా కోర్టు, హైకోర్టు, సుప్రీం కోర్టు కూడా బెయిల్ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఆయన మరలా జిల్లా కోర్టులో బెయిల్ కోసం పిటిషన్ దాఖలు చేసారు. దాదాపు రెండు నెలల తర్వాత విజయ్ పాల్‌కు బెయిల్ మంజూరు అయింది. ప్రస్తుతం కీలక నిందితుడిగా ఉన్న తులసిబాబును కూడా ఒంగోలు పోలీసులు అరెస్ట్ చేశారు. ఒంగోలు ఎస్పీ ఇప్పటికే రెండు సార్లు విచారణ జరిపారు. ఈ విచారణలో ఆయన ఎటువంటి సహకారం అందించలేదని, అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేదని పోలీసులు పిటిషన్ ఫైల్ చేశారు. నిన్న ఉదయం నుంచి సాయంత్రం వరకు కూడా తులసిబాబును ఒంగోలు ఎస్పీ విచారించారు.



## రాజకీయ నేతల ముసుగులో నేరస్తులు ప్రజాస్వామ్యానికే ముప్పు

### - ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి 14,ప్రభాతవాక్తప్రతినిధి:** రాజకీయ నేతల ముసుగులో నేరస్థులు ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీలో గత ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తులు ఇప్పుడు కొత్తదారులు వెతుక్కుంటున్నారని ఆయన మండిపడ్డారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో అందుబాటులో ఉన్న పార్టీ నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశం అయ్యారు. ఏపీలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలు, అలాగే టీడీపీ కార్యకర్తల సంక్షేమంపై పార్టీ నేతలతో ఆయన ప్రధానంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎవరికి మద్దతు ఇవ్వాలనే అంశంపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసేందుకు సీఎం చంద్రబాబు నిర్ణయించారు. ఎంపీ భరత్, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, ఏఎస్ రామకృష్ణలతో కమిటీ ఏర్పాటుకు ఆయన నిర్ణయం తీసుకున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణగుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవాలని చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. కష్టపడి పని చేసి భారీ మెజారిటీతో కూటమి అభ్యర్థులు ఆలపాటి రాజా, పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలిపించాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అలాగే పార్టీ కార్యకర్తల సంక్షేమంపైనా నేతలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఇప్పటివరకూ కార్యకర్తల సంక్షేమానికి ఎంత ఖర్చు పెట్టింది, చెల్లించాల్సినవి ఇంకెన్ని ఉన్నాయనే అంశాలను నేతలతో చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. "నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదం. అలాంటి వారిని గుర్తించి ఏరివేయాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లపాటు రాష్ట్రం రావణకాష్టంగా మారింది. తప్పులు మీద తప్పులు చేసి ప్రజలు, ప్రతిపక్షాలను హింసించారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. అది చాలదన్నట్లు ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలని తాపత్రయ పడుతున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు కనిపిస్తున్నారు. ఆటవిక రాజ్యంలో దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యల జరిగాయన్నారు. నేరస్థులు రాజకీయం ముసుగులో ఉంటే ప్రజాస్వామ్యానికి ఎంతో ప్రమాదం. అలాంటి వారిని గుర్తించి ఏరివేయాల్సిన అవసరం ఉంది. గత ఐదేళ్లపాటు రాష్ట్రం రావణకాష్టంగా మారింది. తప్పులు మీద తప్పులు చేసి ప్రజలు, ప్రతిపక్షాలను హింసించారు. ఐదేళ్లపాటు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి.. అది చాలదన్నట్లు ఇప్పుడు కొత్తదారులు వెతుకుతున్నారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించాలని తాపత్రయ పడుతున్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం ఎంతటివారినైనా ముంచేందుకు ఏమాత్రం వెనుకాడడం లేదు. నా దళితులు నా దళితులు అంటూనే వారిని నట్టేట ముంచే రకాలు కనిపిస్తున్నారు. ఆటవిక రాజ్యంలో దాడులు, ఊచకోతలు, విధ్వంసాలు, హత్యలు జరిగాయి.

## 2 కోట్ల 51లక్షల పైన ఖరీదు ఉన్న యాపిల్ ఐ ఫోన్‌లు యాక్ససరీస్ స్వాధీనం : సిపి రాజశేఖరబాబు

### - భారీ దోపిడీని పట్టుకున్న అధికారులకు ప్రశంసలు

**విజయవాడ క్రైం,ఫిబ్రవరి 14,ప్రభాతవార్త** విజయవాడ నగరంలో జరిగిన ఒక భారీ దోపిడీని పోలీసులు ఎట్టకేలకు ఛేదించి యాపిల్ ఐ ఫోన్‌లను పట్టుకున్నారు. వాటి విలువ సుమారు 2 కోట్ల పైనే ఉంటుందని,దానికి సంబంధించిన వివరాలను శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో సిపి రాజశేఖరబాబు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 6న విజయవాడ,ఎనికేపాడు లోని గద్దె దుర్గా ప్రసాదరావుకు చెందిన గోడౌన్ లోని ఇంగ్రం మైక్రో ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వేర్ హౌస్‌లో గుర్తు తెలియని వ్యక్తులు చొరబడి ఐరన్ రూఫింగ్ షీట్‌ను కట్టర్‌తో కట్ చేసి లోనికి చొరబడి సిసి కెమేరా వైర్లను తొలగించి, అట్ట పెట్టెలలో ఉన్న రూ.2కోట్ల51లక్షల23వేల072 పైన విలువల గల 271 యాపిల్ ఐ ఫోన్‌లను,వివిధ రకాల యాక్సరీస్‌ను చోరీ చేసినట్లు వేర్ హౌస్ ఇంఛార్జి అయిన ఎండి ఫరూక్ అహ్మద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పటమట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు అయ్యిందని వెల్లడించారు. ఈ కేసును సెంట్రల్ క్రైం పోలీసులకు బదిలీ చేసామన్నారు. వారు సంఘటనా స్థలంలో ఆధారాలను సేకరించి దర్యాప్తు ప్రారంభించారని దానిలో భాగంగా సిసిఎస్ బృందాలు నేరస్థలానికి దగ్గరలోని కెమేరాలను పరిశీలించగా, ఒక తెల్ల మారుతీ ఎర్టిగా కారు అనుమానాస్పదంగా తిరుగుతున్నట్లుగా తెలుసుకున్నారన్నారు. కారు గురించి మాట్రిక్స్ సిసి కెమేరాల డేటాను కమాండ్ కంట్రోల్‌లో పరిశీలించగా అది ఉత్తరప్రదేశ్‌కు చెందిన కారు నెంబరు అని తెలిసిందన్నారు. దాంతో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సదరు కారు,అందులో ప్రయాణించేవారి కదలికలను పసిగట్టామని, అందుబాటులో ఉన్న సాసారం టోల్ ప్లాజా,బీహార్ స్టేట్ వద్ద శివసాగర్ పోలీస్‌స్టేషన్ అధికారి అయిన నితీష్‌కుమార్ సింగ్,డెహ్రి జిల్లా ఎస్పి అయిన రోషన్‌కుమార్ ,బీహార్ రాష్ట్ర పోలీసులకు సదరు నిందితుల పరారీ సమాచారాన్ని తెలియపర్చిమన్నారు. వారి సహకారం కోరగా,వారు వెంటనే స్పందించి శివసాగర్ పోలీస్ స్టేషన్ అధికారి అయిన నితీష్‌కుమార్ సింగ్,డెహ్రి జిల్లా ఎస్పి,బీహార్ రాష్ట్ర పోలీసులు తమ నుండి పొందిన సమాచారంతో వారిని అదుపులోకి తీసుకొని దోపిడీ చేసిన 271 ఐ ఫోన్‌లను నేరస్థుల నుండి వశపర్చుకొని, స్థానిక కోర్టులో హాజరుపెట్టి, కోర్టు ద్వారా నేరస్థులను దోపిడీ సొమ్మును విజయవాడ పోలీసులకు అప్పగించారన్నారు. సదరు నేరస్థులను, దోపిడీ సొమ్మును,విజయవాడ కోర్టులో హాజరుపెట్టామని తెలిపారు. నేరస్థులు దోపిడీ చేసిన 271 యాపిల్ ఐ ఫోన్‌లు, యాక్సెసరీస్‌లను నేపాల్ లోని ఖాట్మండ్ సిటీ నందు అమ్మకానికి తగిన ఏర్పాట్లు చేసుకున్నా రని, ఈ కేసులో పట్టుబడని నిందితుడైన రంజిత్ దీనికి ఏర్పాట్లు చేసుకున్నాడని వెల్లడించారు. దోపిడీ చేసిన సెల్ ఫోన్‌లను కంపెనీ ద్వారా ఐఎంఇఐలను బ్లాక్ చేస్తే అది ఇండియాకే పరిమితమవుతుందని, దాంతో నిందితులు దోపిడీ చేసిన 271 యాపిల్ ఐ ఫోన్‌లను నేపాల్ లోని ఖాట్మండ్ సిటీ నందు అమ్మకానికి ఏర్పాటు చేసుకున్నారని వెల్లడించారు. ఈ కేసులో మొదటి నిందితుడైన డీప్ చంద్ ప్రజాపతి ఇంటరు వరకు చదువుకొని స్వంతంగా కారు ట్రావెల్స్‌ను పెట్టుకున్నాడు. అతని స్నేహితులైన మాయ జయప్రకాష్,సునీల్‌కుమార్ సరోజ్, బ్రిజేష్‌కుమార్‌లతో కలిసి ఏదైన నేరం చేసి డబ్బు సంపా దించాలని అనుకున్నాడు. దాంతో జయప్రకాష్,సునీల్‌కుమార్ సరోజ్‌లు గత నెల 20 అతని షాపు వద్దకు వచ్చి విజయవాడకు చెందిన ఒక గోడౌన్ లొకేషన్‌ను రంజిత్‌నే స్నేహితుడు తమకు పంపాడని,అందరం వెళ్ళి యాపిల్ ఐ ఫోన్‌లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు, అక్కడి గోడౌన్‌లో చోరీ చేస్తే వాటిని రంజిత్ నేపాల్ లోని ఖాట్మండ్ సిటీలో విక్రయిస్తాడని, దాంతో తమకు బారీగా డబ్బు వస్తుందని ఆశ



స్వాధీనం చేసుకున్న చోరీ సొత్తు యాపిల్ ఐ ఫోన్‌లతో సిపి రాజశేఖరబాబు

పెట్టారు. దాంతో ప్రజాపతి తన ఎర్టిగా కారును చోరీకి తీసుకువస్తానని ఒప్పుకున్నాడు. ఖర్చులకు కావల్సిన డబ్బును జయప్రకాష్,సరోజ్‌లు సమకూరుస్తామన్నారు. బ్రిజేష్‌కుమార్,మిథిలేష్ కుమార్,సురేంద్ర కుమార్ పటేల్‌లు కూడ ఖర్చులకు తాము కూడ సమకూరుస్తామని చెప్పారు. దాంతో వారందరూ ఉత్తరప్రదేశ్ నుండి బయలుదేరి విజయవాడకు వచ్చి నేరం చేసి తిరిగి వెళ్ళిపోతుండగా బెజవాడ పోలీసులు ఇచ్చిన సమాచారం మేరకు బీహార్ పోలీసులు వారిని పట్టుకొని విజయవాడ పోలీసులకు అప్పగించారని తెలిపారు. కేసులో రెండవ నిందితుడైన జయప్రకాష్ గతంలో అనేక చిల్లర చోరీలు చేసాడు కాని ఇతనిపై ఎక్కడా కేసులు నమోదు కాలేదని వెల్లడించారు. మూడవ నిందితుడైన సరోజ్ ఆర్టీఓ ఆఫీసులో ఏజెంట్‌గా పనిచేస్తుండేవాడని, 4వ నిందితుడైన బ్రిజేష్ కుమార్ ఉగ్ర ఆర్టీఓ ఆఫీసులో ఎజెంటా పనిచేస్తుండేవాడని రెండవ నిందితుడైన సరోజ్‌కు అత్యంత సన్నిహితుడని పేర్కొన్నారు.5వ నిందితుడైన మిథిలేష్‌కుమార్ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడని,6వ నిందితుడైన సురేంద్ర కుమార్ పటేల్ కూడ కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారన్నారు.

## ఎర్రచందనం ముద్దాయికి ఐదేళ్ల జైలు

### - రూ. 6లక్షల జరిమానా

**తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త** ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో అరెస్టయిన ముద్దాయికి ఆర్ఎస్ఎస్ ఏడీజే కోర్టు న్యాయమూర్తి నరసింహ మూర్తి ఐదేళ్ల జైలు శిక్ష, రూ. 6లక్షల జరిమానా విధిస్తూ శుక్రవారం తీర్పునిచ్చారు. టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ లో క్రైమ్ నెంబరు 25/2016 కేసులో ముంగిలిపట్టు బీటు పరిధిలో తమిళనాడు విల్లుపురం జిల్లాకు చెందిన జయపాల్‌ను టాస్క్ ఫోర్సు అధికారులు అరెస్టు చేశారు. ఈ కేసు విచారణలో భాగంగా టాస్క్ ఫోర్స్ హెడ్ ఎల్.సుబ్బారాయుడు ప్రత్యేక కార్యాచరణతో, ఎస్పీ పీ.శ్రీనివాస్ పర్యవేక్షణలో ఈ కేసు విచారణ దశలో ఉండగా, ప్రత్యేక శ్రద్ధ తీసుకుని, ప్రాసిక్యూషన్ ద్వారా పగడ్బందీగా సాక్ష్యాధారాలను నిరూపించి, శిక్ష పడేలా చేయడానికి దోహద పడ్డారు. దీంతో న్యాయమూర్తి ముద్దాయికి ఐదేళ్ల జైలు శిక్ష, రూ.6లక్షలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు. కోర్టు ఆదేశాల మేరకు నిందితుని నెల్లూరు సెంట్రల్ జైలులో అప్పగించడం జరిగింది. ముద్దాయిలకు శిక్ష పడే విధంగా కృషి చేసిన కోర్టు సిబ్బందిని టాస్క్ ఫోర్సు అధికారులు అభినందించారు. రిజర్వు అటవీ ప్రాంతంలోని విలువైన సహజ సంపదైన ఎర్రచందనం చెట్లను నరికి అక్రమ రవాణా చేసే నేరస్థులకు ఇది ఒక హెచ్చరికగా ఉంటుందని ఎస్పీ తెలిపారు.

## నాణ్యతా ప్రమాణాలపై విశాఖలో బిఐఎస్ శిక్షణా కార్యక్రమం

**విజయవాడ, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** విజయనగరం, శ్రీకాకుళం, మన్యం జిల్లాల్లోని పాఠశాలల్లో ప్రామాణిక క్లబ్‌లకు మార్గదర్శకత్వం వహిస్తున్న దాదాపు 40 మంది సైన్స్ ఉపాధ్యాయులకు విశాఖలో లెర్నింగ్ సైన్స్ వయా స్టాండర్డ్స్ అనే అంశంపై ఒక రోజు శిక్షణా కార్యరకమాన్ని బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ విజయవాడ శాఖ నిర్వహించింది. విశాఖపట్నం పాఠశాల విద్యాశాఖ ప్రాంతీయ జాయింట్ డైరెక్టర్ బి విజయ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ




శిక్షణా కార్యక్రమంలో అవగాహన కల్పిస్తున్న బిఐఎస్ అధికారులు

వర్క్‌షాప్‌లో సాధారణంగా వుపయోగించే ఉత్పత్తుల ఉదాహరణలతో శాస్త్రీయ చట్టాలు మరియు సూత్రాల ఆచరణాత్మక అనువర్తనాలను వివరించారు. ప్రామాణిక క్లబ్ పాఠశాలల సైన్స్ ఉపాధ్యాయులు మరియు మార్గదర్శకులు విద్యార్థులకు పాఠ్య ప్రణాళికలను అందించేలా బోధిస్తూ సమాజ అవగాహన కల్పించడానికి మరింత దోహదం చేస్తుందన్నారు. మరో ముఖ్య అతిథి శ్రీకాకుళం విద్యాశాఖాధికారి ఎస్ తిరుమల చైతన్య మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు నాణ్యత, ప్రమాణాల ప్రాముఖ్యతలను వాటి ఆవశ్యకతను తెలుసుకోవడం ద్వారా నిజజీవిత పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోడానికి వారికి పాఠ్యప్రణాళికలు ఒక సాధనంగా ఉపయోగపడతాయన్నారు. బిఐఎస్ విజయవాడ సైంటిస్ట్ సి/ డిప్యూటి డైరెక్టర్ డి వివేక్‌వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఈ విధానం ద్వారా విద్యార్థులు సైన్స్ రంగంలో రాణించడానికి మరింత సమాజానికి అర్థవంగా దోహదపడుతుందన్నారు. ప్రామాణీకరణ, సర్టిఫికేషన్ పథకాలు, పరీక్ష, శిక్షణ మరియు ప్రమాణాల ప్రమోషన్ కార్యకలాపాలను బిఐఎస్ ఏవిధంగా నిర్వహిస్తుందో ఆహుతులకు వివరించారు. జివిపి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, స్టాండర్స్ క్లబ్, ప్రొఫెసర్, మెంటర్, డా మంచికంటి శ్రీనివాస్ మాట్లాడుతూ పాఠశాలల పిల్లల్లో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంచడానికి బిఐఎస్ అభివృద్ధి చేసిన వివిధ ఉత్పత్తుల పాఠ్యప్రణాళికలను వివరించారు. బిఐఎస్ స్టాండర్డ్స్ ప్రమోషన్ ఆఫీసర్ డి కృష్ణవీర్ వర్మ, బిఐఎస్ అధికారి జి అనిల్ కుమార్, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి బిఐఎస్ వెబ్‌సైట్, ఇ-బిఐఎస్, కేర్‌యాప్, సమాచారాన్ని యాక్సెస్ చేయడానికి ఉపయోగించడానికి ఆన్‌లైన్ ఎక్స్ఛేంజ్ ఫోరం అయిన మనక్‌రథ్ వివరాలు తెలిపారు. నాణ్యత ప్రమాణాలు, శాస్త్రీయ చట్టాలు, సూత్రాలపై వివరణాత్మక ప్రదర్శనలు, ఉదాహరణలతో నాణ్యత ప్రమాణాలపై అవగాహన కల్పించారు.

15-2P□g7exHMNWJQE.qxd:15-2P□g7exHMNWJQE.qxd 01/01/01 9:25 AM Page 1



## హెచ్ఐవి ఎయిడ్స్ పై కళాజాత ప్రోగ్రామ్స్

**- రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ టి.మంజుల**

**విజయవాడ,ఫిబ్రవరి14,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఎయిడ్స్ పై కళాజాత కార్యక్రమాలు విస్తృతంంగా నిర్వహిస్తున్నట్లు జాయింట్ డైరెక్టర్, ఏపీ ఎయిడ్స్ నియంత్రణ మండలిడాక్టర్ టి. మంజుల తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో గ్రామీణ, పట్టణ ప్రజల్లో హెచ్ఐవి ఎయిడ్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డాక్టర్ టి. మంజుల వివరించారు.

ఈ సందర్భంగా శుక్రవారం చిగురు బాలల ఆశ్రమంలో ఆమె మాట్లాడుతూ హెచ్ఐవి ఎయిడ్స్ పట్ల ప్రజల్లో విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టడం ద్వారా అవగాహన కల్పించడానికి తద్వారా హెచ్ఐవి నివారణా మార్గాలపై శిక్షణ ఇస్తున్నామన్నారు.

అందులో భాగంగా గుంటూరు జిల్లా వెంకటపాలెంలో ఉన్న చిగురు బాలల ఆశ్రమంలో మూడు రోజుల పాటు కళాజాత ప్రోగ్రాం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ప్రతి జిల్లాలో నుండి రెండు బృందాలను ఏర్పాటు చేసి వారికి అవగాహన ఎలా కల్పించాలి అనేదానిపై శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామన్నారు.

## బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా గౌతంకుమార్



**విజయవాడ ఫిబ్రవరి 14ప్రభాతవార్త ప్రతినిధి:** బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నమయ్య జిల్లా మదనపల్లెకు చెందిన బందెల గౌతంకుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ అధినాయకత్వం గురువారం ఢిల్లీలో ఆయన ఎంపికను ఖరారు చేసింది.రాష్ట్ర బిఎస్పీ వర్గాలు విజయవాడలో బందెల గౌతంకుమార్ సమాచారాన్ని వెల్లడించింది. మదనపల్లె పట్టణానికిచెందిన గౌతంకుమార్ ఎంబీఏ చదివాక విద్యార్థి, ప్రజా సంఘాల నాయ కుడిగా పనిచేసి, 2017లో బీఎస్పీలో కార్యకర్తగా చేరారు. 2019లో రాష్ట్ర కోశాధికారిగా అదే ఏడాది రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నియామకం అయ్యారు. తాజాగా రాష్ట్ర అధ్యక్షుడిగా నియమి తులయ్యారు. ఆయన నియ మకాన్ని ఇక్కడి బీఎస్పీ కమిటీ ధృవీకరించింది. గౌతంకుమార్ బిఎస్పీ పక్షాన దళిత.బహుజన వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నారు.

## ఇపిటిఆర్ఐని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి కొండా సురేఖ

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** గచ్చిబౌలిలోని రాష్ట్ర పర్యావరణ పరిరక్షణ, శిక్షణ సంస్థ (ఈపీటీఆర్ఐ)ని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ఆకస్మికంగా తనిఖీ చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలో గుర్తింపు తెచ్చుకునే సంస్థ సమస్యల నిలయంగా మార దంపై సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ సంస్థని గాడిలో పెట్టాలని... తగిన అవసరాలు ఏంటో సమగ్రంగా తమకు నివేదిక అందజేయాలని ఈపీటీఆర్ఐ సంస్థ డైరెక్టర్ జనరల్ అహమద్ నదీంకి ఆదేశాలు జారీ చేశారు. ఉద్యోగస్తుల సమస్యలను అడిగి తెలుసుకొని తక్షణ పరిష్కార మార్గాలను అన్వేషించాలని సూచించారు. స్వయం ప్రతిపత్తి కలిగిన సంస్థకి గవర్నమెంట్ సంస్థల ద్వారా ప్రైవేట్‌కి ఇచ్చే పనులని ఈపీటీ ఆర్ఐకి నామినేషన్ పద్ధతిలో ఇచ్చేందుకుచర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో దరఖాస్తులు అందజేస్తున్న దృశ్యం

## ప్రజావాణికి అందిన దరఖాస్తులు 1,233

**హైదరాబాద్ (బేగంపేట) ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 1,233దరఖాస్తులు అందాయి.పంచాయితీ రాజ్ మరియూ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి 96 దరఖాస్తులు, విద్యుత్‌శాఖకు సంబంధించి 76 దరఖాస్తులు, రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 36 దరఖాస్తులు, ప్రవాసీ ప్రజావాణీకి సంబంధించి 01దరఖాస్తులు ఇందిరమ్మ ఇండ్ల కోసం 974 దరఖాస్తులు, ఇతర శాఖలకు సంబంధించి 50దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి పాల్గొని దరఖాస్తు దారుల నుంచి దరఖాస్తులు స్వీకరించి వారి సమస్యలను అధికారులతో మాట్లాడారు.

## ఎసిబి వలలో గచ్చిబౌలి ఎడిఇ

**ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు కోసం రూ.50వేలు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం**

**హైదరాబాద్ (గచ్చిబౌలి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** విద్యుత్ శాఖలో మరో అవినీతి తిమింగలం ఎసిబి అధికారులకు చిక్కింది. నిర్మాణం పూర్తి చేసుకున్న ఓ అపార్టుమెంటుకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు చేసేందుకు రూ. 75వేల లంచం డిమాండ్ చేసి, అందులో రూ. 50వేలు తీసుకుంటుండగా గచ్చిబౌలి ఎడిఇ ఎసిబి అధికారులకు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. శుక్రవారం ఎడిఓ కార్యాలయం మీద దాడులు చేసిన ఎసిబి అధికారులు లంచం తీసు కుంటుండగా సతీష్‌ను పట్టుకున్నారు. ఎసిబి అధికారుల కథనం ప్రకారం.. టిజి ట్రాన్స్‌కో సైబర్‌సిటీ సర్కిల్ పరిధిలో కొట్టె సతీష్(43) గచ్చిబౌలి అసిస్టెంట్ డివిజనల్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. కాగా డివిజన్‌లో ఓ కొత్త అపార్టుమెంటు కోసం ట్రాన్స్‌ఫార్మర్, సిటి మీటరర్ కోసం యజమాని దరఖాస్తు చేసుకున్నాడు. ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేసేందుకు సతీష్ అపార్టుమమెంటు యజమాని వద్ద 75వేల రూపాయల లంచం డిమాండ్ చేశాడు. దీంతో భవన యజమాని మొదటి విడతలో 25వేల రూపాయలు సతీష్‌కు ఇచ్చాడు. మిగిలిన 50 వేల కోసం సతీష్ అపార్టు మెంటు యజమానిని ఒత్తిడి చేయడంతో ఏసిబి అధికారులను ఆ శ్రయిం చాడు. వారి సూచనతో శుక్రవారం మద్యాహ్నం భవన యజమాని 50వేల రూపాయలను గచ్చిబౌలి ఏడిఈ కార్యాలయంలో ఏడిఈ సతీష్‌కు ఇచ్చాడు. అక్కడే ఉన్న ఏసిపి అధికారులు రెడ్‌హ్యాం డెడ్‌గా ఏడిఈ సతీష్‌ను పట్టుకునా న్నరు. అనంతరం నాంపల్లిలోని ఏసిబి కోర్టులో హాజరుపరిచారు.



లంచం డబ్బుతో ఎసిబి అధికారులకు చిక్కిన ఎడిఇ సతీష్



# నెయ్యిసరఫరాకు టెండర్‌లో ఎలా పాల్గొన్నారు?

**- అర్హత లేకున్నా మీకు మద్దతుగా ఎవరు నిలిచారు**

**- కల్తీ ఎక్కడ, ఎలా చేశారు - తొలిరోజు ప్రశ్నలవర్షంతో సిబిఐ సిట్ ఆరా**

**తిరుమల,ఫిబ్రవరి 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రసిద్ద హిందూ ధార్మికసంస్థ తిరుమల దేవుని లడ్డూల తయారీలో వినియోగించే నెయ్యిసరఫరాకు టెండర్లలో ఎక్కడో ఉత్తరాఖండ్‌లో ఉన్న బోలేబాబాడైరీ తమిళనాడులోని ఏఆర్ డైరీలు ఎలా పాల్గొన్నారు?అసలు నెయ్యిసరఫరా చేయాలని మీకు సూచించిన పెద్దలు ఎవరు అనే కోణంలో సిబిఐ సిట్ అధికారులు తొలిరోజు కీలక నిందితులను విచారణ చేశారు. వారిని ఉదయం నుండి సాయంత్రం వరకు న్యాయవాదుల సమక్షంలో తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్ లో ఉన్న సిట్ కార్యాలయంలో అనేక ప్రశ్నలు సంధించి కల్తీ నెయ్యి సరఫరాపై వివరాలు రాబట్టారు. ఇప్పటికే కల్తీనెయ్యి కేసులో సిబిఐ సిట్ అధికారులు అరెస్టుచేసి, రిమాండ్‌లో ఉన్న నిందితులు ఏఆర్ డైరీ యాజమాన్యం ఎండి రాజశేఖరన్‌తోబాటు సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, పోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్ చావ్డాలను న్యాయస్థానం ఐదురోజుల కస్టడీకి అను మతించడంతో శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు ప్రశ్నలు సిద్ధం చేసుకుని సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. ముందుగా నిందితులను తిరుపతి రుయా ఆస్పత్రికి తరలించి వారి ఆరోగ్యపరిస్థితిని పరీక్షించారు.ఆ తరువాత సిట్ కార్యాలయానికి పోలీసు భద్రత నడుమ తరలించారు. ఉదయం 9గంటలనుండి సాయంత్రం 5గంటల వరకు న్యాయవాదుల సమక్షంలో సిబిఐ సిట్ అధికారులు ఎక్కడా ప్రలో భాలకు లొంగకుండా విచారణ చేసి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. దేవుని పవిత్రమైన లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేయాలని ఎవరు చెప్పారు?ఇందుకు ఎవరి ప్రమేయం ఉంది.అసలు ఎందుకు ఇలా కల్తీ నెయ్యిసరఫరా చేయాల్సి వచ్చిందని నలుగురు నిందితులను సిట్ అధికారులు ప్రశ్నించారు. ఏఆర్ డైరీ పేరుతో బోలేబాబాడైరీ నుండి నెయ్యిని సరషరా చేయాల్సి రావడం,దీనికి సహకరించిన రాజకీయనాయకులుగానీ, టిటిడి పాలకమండలిగానీ, అధికారులు గానీ ఎవరున్నారని ఆరా తీశారు. డైరీల నుండి నెయ్యిని నింపిన ట్యాంకర్లను సీల్ వేసిన తరువాత మార్గమధ్యలో ఏయే ప్రాంతాల్లో నెయ్యిని కల్తీ చేశారని కూడా ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లు తెలుస్తోంది. నెయ్యిట్యాంకర్లు ఎప్పుడు నుండి సరషరాచేశారు, అందులో కల్తీ ఎలా చేశారు. ఎంతకాలం కల్తీనెయ్యిని టిటిడికి పంపారని సిట్ అధికారులు ప్రశ్నలకు సమాధానం రాలేదని ,ఒకరిద్దరు అధికారుల పేర్లు వెల్లడించినట్లు విశ్వసనీయ వర్గాల కథనం. టిటిడికి అవసరమైన నెయ్యిసరషరా చేయడంలో సామర్థ్యం లేకపోయినా ఎందుకు టిటిడి ప్రతిపాదనలను అంగీకరించారని ప్రశ్నించారు. ఏఆర్ డైరికి, బోలేబాబాడైరికి మధ్య ఉన్న సంబంధం ఏమి అని ఆరా తీశారు. కల్తీనెయ్యి సరషరా చేసి ఎంత కమీషన్ పొందారు?దీనికి సహకరించిన అధికారులు ఎవరని కూడా సమాధానం రాబట్టినట్లు తెలుస్తోంది. 18వతేదీ వరకు ఆ నలుగురిని విచారణ చేసి ఆ తరువాత ఇందుకు కారకులైన వారికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉంది.

# ఇందిరమ్మ ఇళ్లకు నిధులు సిద్ధం

**పునాది పూర్తయితే రూ.1 లక్ష జమ చేస్తున్న ప్రభుత్వం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** ఇందిరమ్మ ఇంటి పథకం లబ్ధిదారులకు నిధులు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది, మొదటి దశలో లబ్ధిదా రులను గుర్తించి వారు పనులు మొదలుపెట్టి పునాది వరకు పూర్తిచేస్తే వారి ఖాతాలో రూ.1 లక్ష జమ చేస్తారు. ఇందు కోసం ప్రభుత్వం ముందస్తుగానే నిధులను సిద్ధం చేసింది. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. గత నెల 21న ఈ స్కీమ్‌ను లాంఛనంగా ప్రారంభించి ప్రతి మండలం పరిధిలోని ఓ గ్రామంలో లబ్ధిదారులను గుర్తించారు. మొత్తం 562 పంచాయతీల్లో 71,482 మంది లబ్ధిదారులు మొదటి విడుతలో ఎంపికయ్యారు. వీరందరికి ప్రొసీడింగ్స్ కాపీలు అందించినట్లు తెలిసింది. వీరు పనులు ప్రారంభించి పునాది వరకు పూర్తి చేస్తే తొలి విడత కింద ఖాతాలో రూ.1 లక్షల వరకు జమ అవుతాయి. మొత్తం నాలుగు విడతల్లో రూ. 5 లక్షలను లబ్ధిదారునికి అందిస్తారు. వాటిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (పీఎంవైఏ) వాటా కూడా ఉంటుంది.

అయితే మొదటి విడుత కింద ఇవ్వాలని నిర్ణయించిన లక్ష రూపాయాలను రాష్ట్రప్రభుత్వమే పూర్తిగా ఇవ్వనుంది. పునాది వరకు పూర్తి చేస్తే నిర్మాణ పనలనుకు సంబంధించి పను లను అధికారులు పరిశీలిస్తారు. ఫొటోలు దింపి అప్‌లోడ్ చేస్తారు. ఆ తర్వాత లబ్ధిదారుడి ఖాతాలో డబ్బులను జమ చేస్తారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.1,000 కోట్లను నిధులను వీటి కోసం ప్రత్యేకంగా కేటాయించింది. ఇప్పటి వరకు పరిశీలించిన వాటిని మూడు కేటిగిరీలుగా విభజించి ఎల్ 1, 2, 3 విభాగాలుగా విభజించి ప్రాధాన్యత ప్రభాకరం లబ్ధిదారులను ఖారారు చేస్తున్నారు. ఎల్ 1 జాబితాలో ఉన్నవారికి మొదటి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ యేడాది రాష్ట్ర వ్యాపంగా ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయనున్నారు.

**అందుబాటులోకి వచ్చిన ఇందిరమ్మ ఇల్లు మొబైల్ యాప్**

ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ స్థితిని సులభంగా తెలుసుకునేందుకు ప్రత్యేక మొబైల్ యాప్‌ను సిద్ధం చేసింది. ఈ మొబైల్‌తో ఇందిరమ్మ ఇళ్ల స్టేటస్ సులువుగా తెలుసుకోవచ్చు. ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్నవారు తమ దరఖాస్తు ఏ స్టేజ్‌లో ఉంది? ఇంటి కోసం సర్వే నిర్వహించారా లేదా? ఇల్లు మంజూరైందా? లేదా? మంజూరైన ఇల్లు ఎల్1, ఎల్2, ఎల్3 జాబితాలో ఉందా? ఏ కారణం చేత ఇల్లు మంజూరు కాలేదు? వంటి వివరాలను తెలుసుకునేలా ఈ యాప్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ యాప్‌లో ఆధార్ నెంబర్, మొబైల్ నెంబర్, రేషన్ కార్డు నెంబరుతో అన్ని వివరాలు తెలుసుకోవచ్చు.

## మిర్చికి కనీస మద్దతు ధర రూ.25 వేలు అమలుచేయాలి

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మిర్చికి కనీస మద్దతు ధర రూ. 25000 అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో రైతులు పండించిన మిర్చికి ధర దారుణంగా పడిపోతుందని.. క్వింటాల్‌కు రూ25,000 ఉండాల్సిన పరిస్థితి నుండి రూ.12,000లకు తగ్గించి వ్యాపారులు రైతులకు గిట్టుబాటు లేకుండా చేస్తున్నారని.. ఫలితంగా మిర్చి రైతుల ఆత్మహత్యలు ప్రారంభమయ్యాయని జాన్ వెస్లీ ఆందోళన వ్యక్తం చేశారు. ఖమ్మం జిల్లాలో ఇద్దరు రైతులు ఆత్మహత్యలు చేసుకోగా.. ఒక రైతు గుండెపోటుతో మరణించారని తెలిపారు. మిర్చి బోర్డును ఏర్పాటు చేసి మద్దతు ధర నిర్ణయించేలా ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి చేయాలని.. మార్క్‌ఫెడ్ ద్వారా మిర్చి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంటకాలంలో వ్యాపారులు మార్కెట్లల్లో ధరలు తగ్గించడం, రైతుల నుండి సరుకు వ్యాపారులకు చేరిన తర్వాత ధరలను రెట్టింపు చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మిరప పంట క్వింటాల్‌కు కనీస మద్దతు ధర రూ.15,000లు ఇస్తామని ప్రకటించారు. మార్కెటింగ్ శాఖ జోక్యం చేసుకొని క్వింటాల్‌కు రూ.25,000లు ధర ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు

# పచ్చని భవిష్యత్తు వైపు భారత్

## అదే 'సక్షం' ప్రధాన లక్ష్యం : గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ




'సక్షం' 2025 లోగోను ఆవిష్కరిస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, నిత్యానందరావు, దానకిషోర్, సంస్థల అధిపతులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం సహజ వాయుదు మంత్రిత్వశాఖ చమురు గ్యాస్ ప్రభుత్వ రంగ సంస్థలు సంయుక్తంగా స్థానిక అధికారులు, విద్యాసంస్థలు, పరిశ్రమలు, కీలక వాటాదారుల సహకారంతో ప్రతీ యేటా నిర్వహిస్తున్న సక్షం (సంరక్షణ క్షమత మహోత్సవ పక్షోత్స వాలు భారతదేశాన్ని పచ్చని భవిష్యత్తువైపు నడిపించడమే ప్రధాన లక్ష్యంగా రూపొందించడం అభినందనీయమని గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. ఇది ఇంధన సంరక్షణను ప్రోత్సహించడం, ఇంధన వినియోగ పొదుపు పద్ధ తులపై అవగాహన పెంచడానికి నిర్వహించడం ఉప యుక్తమన్నారు. నాంపల్లిలోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వ విద్యాలయంలో శుక్ర వారం నుండి 28వరకు సక్షం-2025 సంరక్షణ క్షమత మహోత్స వం-2025 పేర 15 రోజులపాటు కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ముఖ్యఅతిథిగా వచ్చిన కేంద్ర చమురు సహజ వాయు సంస్థల రాష్ట్ర అధిపతులు అనిల్‌కుమార్, పియూష్ మిట్టల్, బెన్నీ థామస్, నితిన్ సేలుకర్, దేవకాంత్‌సిన్హా, యతేం ద్రపాల్ సింగ్, తెలుగు విశ్వవిద్యాలయ ఉపాధ్య క్షుడు ఆచార్య వి.నిత్యానందరావు, దాన కిషోర్ తదితరులతో కలిసి జ్యోతి వెలిగించి మహోత్స వాలను లాంఛనంగా ప్రారంభించి ప్రసంగించారు. ఇంధన ప్రాముఖ్యత, పొదుపు, పర్యావరణ పరిరక్షణ ఎంతో అవసరమని, ఇవి భారతదేశ జిడిపిపై ఎంతో ప్రభావాన్ని చూపుతాయని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సక్షం 2025 లోగోను ఆవిష్కరించి బెలూన్లను లాంఛనంగా విడుదల చేశారు. ఈ సంవత్స రం థీమ్ : గ్రీన్, క్లీన్ ఎనర్జీ ద్వారా క్లీన్ ఎన్వి రాన్‌మెంట్ (హరిత్ ఉర్జాసే స్వచ్ఛ్ పర్యావరణ్) పునరా త్పాదక ఇంధన వనరులు, పర్యావరణ స్థిరత్వం, ఇంధన సమర్ధవంతమైన పరివర్తనను నొక్కివక్కాణిస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల అధిపతులు మాట్లాడుతూ పెట్రోలియం పొదుపు, పరిరక్షణ అత్యవసర అవసరాన్ని విశదీకరించారు. ఇంధన వినియోగంలో భారతదేశం ప్రపంచవ్యాప్తంగా మూడవ అతిపెద్దది, అత్యధిక పెట్రోలియం ఉత్పత్తుల దిగుమతులపై ఆధారపడి ఉండడంతో ఇంధన పొదుపు, పరిరక్షణ చర్యలు, పునరుత్పాదక ఇంధన స్వీకరణ, స్వచ్ఛమైన ఇంధన ఆవశ్యకతను సవివరపరిచారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు మెమెంటోలు, ప్రశంసాపత్రాలను గవర్నరు తదితర అతిథుల చేతులమీదుగా అందించి అభినందించారు.

## మండల్ సిఫార్సు మేరకు ముస్లింలకు రిజర్వేషన్లు

**కార్పొరేటర్ స్థాయి దాటని కేంద్రమంత్రి బండి సంజయ్**

**మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్‌కుమార్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** మండల్ సిఫార్సు మేరకు హిందువులకు, ముస్లిం వెనకబడిన వర్గాలకు రిజర్వేషన్లు ఇస్తుంటే కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యతిరేకించడం తగదని మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవర్తి అనీల్‌కుమార్ అన్నారు. గాంధీభవన్ మినరల్స్ కార్పొ రేషన్ చైర్మన్ ఈరవర్తి అనిల్ మాట్లాడుతూ.. కేంద్రమంత్రి బండి సంజయ్ ఇప్పటికీ కార్పొరేటర్ అనుకోని బాధ్యతారాహిత్యంగా ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసున్నారని ఆవేదన చెందారు. జాగ్రత్తగా మాట్లాడాలని హితవు చెప్పారు. హైదరాబాద్ వరదల సమయంలో బండి పోతే బండి కారు పోతే కారు అంటూ అమలుకు సాధ్యంకానీ హామీలతో ప్రజలను సంజయ్ మభ్యపెట్టారని ఎద్దేవా చేశారు. ముస్లింలను బీసీలలో చేర్చితే చూస్తూ ఊరుకోం అని బండి సంజయ్ హెచ్చరికలు చేయడం లౌకిక విధానాలకు వ్యతిరేకమని అన్నారు. ముస్లిం, క్రిస్టియన్ లకు వ్యతిరేకంగా మాట్లాడే ముందు మేధావులతో చర్చించి మాట్లాడాలి కదా? అని ఆయన ప్రశ్నించారు. బీజేపీ ఎంపీ ధర్మపురి అరవింద్ కులం ఎందుకు గుణం ముఖ్యమని కుల గణన వద్దు అంటున్నాడని ఆరోపించారు. గణన లేకుండా రిజర్వేషన్ పెంపు ఎలా సాధ్యం అని ప్రశ్నించారు. కుల గణన చేయాలా వద్దా అని బండి సంజయ్‌కి నా సవాల్ అనిల్ విసిరారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేసిరా పోరాటం చేద్దాం అంటూ పిలుపునిచ్చారు.

## న్యాయ ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు

**బిసి రిజర్వేషన్లపై బిసి కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :** బీసీ కుల గణన అనంతరం బీసీ డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వం ముందు ఉన్న లక్ష్యమని బీసీ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ భవిష్యత్తులో న్యాయపరంగా ఎలాంటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలతో సిఎం రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను స్వాగతి స్తున్నామన్నారు. బీసీల కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఈ మహాయజ్ఞానికి అన్ని పార్టీలు మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. బీసీల కోసం అప్పుడు కాంగ్రెస్ పార్టీ చేసిన పోరాటాన్ని మాజీ సీఎం కేసీఆర్ పట్టించుకోలేదని, నేడు అదే పార్టీ ఎమ్మెల్సీ కవిత బీసీ రిజర్వేషన్ల కోసం రౌండ్‌టేబుల్ సమావేశాలు నిర్వహించడం బీసీ సమాజం గమనిస్తున్నదన్నారు. అధికారంలో ఉన్న సమయంలో బీసీలకు అన్యాయం చేసిన పార్టీ నేడు బిసిల కోసం పోరాటం చేస్తాం అనడం అవకాశవాద రాజకీయాలకు నిదర్శనమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సకల వసతులతో ఇంటిగ్రేటెడ్ గురుకులాల నిర్మాణాలు చేపట్టిందని ఇవి దేశానికే ఒక రోల్ మోడల్‌గా నిలుస్తాయని అన్నారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ కు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని శ్రీకాంత్ గౌడ్ పేర్కొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న నూతి శ్రీకాంత్‌గౌడ్

## ప్రజల రవాణా సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలి

**రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలి**

**ఆర్‌టిఎ (నాన్ ఆఫీసియల్) సభ్యుల సమావేశంలో మంత్రి పొన్నం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ప్రజల రవాణా పరమైన సమస్యల పరిష్కారంలో చొరవ చూపాలని.. అలాగే రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించాలని కొత్తగా నియమితులైన ఆర్‌టీఏ(నాన్ ఆఫీసియల్) సభ్యులకు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. కొత్తగా నియమితులైన ఆర్‌టీఏ అధికారులకు మంత్రి అభినందనలు తెలిపి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తగా నియమైకమైన వారితో సచివాలయంలోని తన కార్యాలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో రవాణా శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, జెటిసిలు శివ లింగయ్య, చంద్రశేఖర్ గౌడ్‌తోపాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. ఇప్పటి వరకు 24 మందికి ఆర్‌టీఏ సభ్యులుగా అధికారిక నియామక పత్రాలు వచ్చాయని, మిగిలిన వారికి కూడా త్వరలోనే అధికారిక ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. జిల్లాల్లో స్థానిక నాయకత్వం సలహా సూచనల మేరకు నేరుగా వారి వద్దకే నియామక పత్రాలు వచ్చాయని మంత్రి తెలిపారు. కొత్తగా నియామకైన వారు రవాణా శాఖ గౌరవాన్ని అభివృద్ధిని.. ప్రజల సౌకర్యార్థం రవాణా సేవల్లో వారికి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. ప్రస్తుతం రవాణా శాఖ అమలు చేస్తున్న కార్యక్రమాలు ట్రాఫిక్ అవేర్‌నెస్ కార్యక్రమాలు తదితర అంశాలను రవాణా వాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్ మంత్రికి వివరించారు. రాష్ట్రంలో మొదటిసారి యూనిసెఫ్ సహకారంతో నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌లో గవర్నర్ చేతుల మీదుగా చిల్డ్రన్ ట్రాఫిక్ అవేర్నెస్ పార్క్ ప్రారంభించామమని మంత్రి తెలిపారు. రోడ్డు సేఫ్టీ మీద జిల్లాల్లో రోడ్డు ప్రమాదాలు నివారించడానికి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.

రాజకీయాల్లో ఏదైనా బాధ్యత వచ్చినప్పుడు ప్రజలు జ్ఞాపకం ఉంచుకునేలా పని చేయాలన్నారు. రవాణా శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లో చిల్డ్రన్ రోడ్ సేఫ్టీ అవేర్నెస్ పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. 63 రవాణా శాఖ కార్యాలయాల్లో 31 కార్యాలయాలకు భవనాలు కట్టాల్సి ఉందని.. 8 ప్రాంతాల్లో రవాణా శాఖ కార్యాలయాలకు స్థలాలు ఉన్నాయని .. ఇతర కార్యాలయాల్లో స్థలాల కోసం జిల్లా కలెక్టర్, స్థానిక శాసన సభ్యులతో సమన్వయం చేసుకుంటూ ల్యాండ్ కేటాయించేలా చొరవ తీసుకోవాలని సూచించారు. సభ్యులు రవాణా శాఖ గౌరవాన్ని పెంచేలా పని చేయాలన్నారు.

## పరీక్షల నిర్వహణలో సిసి కెమెరాల ఏర్పాటు

**సంస్కరణలకు కొత్త ప్రమాణం**

**ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షల తీరును పర్యవేక్షించిన విద్యాకమిషన్**

**ఇంటర్ బోర్డు కార్యదర్శిని ప్రశంసించిన చైర్మన్ ఆకునూరి మురళీ**

**హైదరాబాద్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణలో సీసీ కెమెరాల ఏర్పాటు అనేది పరీక్షల సంస్కరణలకు కొత్త ప్రమాణంగా నిలుస్తుందని తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళీ ప్రశంసించారు. ఇంటర్‌బోర్డు ప్రాక్టికల్ పరీక్షల నిర్వహణ కోసం నాంపల్లిలోని బోర్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌ను విద్యా కమిషన్ చైర్మన్, సభ్యులు శుక్రవారం పరిశీలించారు. అధునాతన సీసీటీవీ నిఘా వ్యవస్థతో పరీక్షలను పారదర్శకతతో నిర్వహించడంలో తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు కొత్త బెంచ్‌మార్క్‌ను నెలకొల్పిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్, రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలల్లో అత్యాధునిక సీసీటీవీ నిఘా వ్యవస్థను అమలు చేయడం ద్వారా పరీక్షా ప్రక్రియలో పారదర్శకత, సమగ్రతతోపాటు భద్రతను నిర్ధారించడానికి వీలవుతుందన్నారు. కమాండ్ కంట్రోల్ వ్యవస్థ పనితీరును తెలంగాణ విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి, కమిషన్ సభ్యులు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు, జ్యోత్స్న రెడ్డిలు ఇంటర్ బోర్డు కార్యాలయంలో పరిశీలించారు.

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాశాలల్లో ఏర్పాటు చేయబడిన 8,000 కంటే ఎక్కువ హైరిజల్యూషన్ కెమెరాలతో అనుసంధానించబడిన కమాండ్ కంట్రోల్ సిస్టమ్‌ను బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య విద్యా కమిషన్ చైర్మన్‌కి వివరించారు. ఈ వ్యవస్థ పరీక్షల నిర్వహణను పర్యవేక్షించడానికి, మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటించడానికి అలాగే ఎటువంటి అక్రమాలు జరగకుండా నివారించడానికి వీలు కలుగుతుందన్నారు. పరీక్షల నిర్వహణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఇంటర్ బోర్డు అమలు చేయడాన్ని ఆకునూరి మురళీ ప్రశంసించారు. ఇది విద్యా రంగంలో ఒక మైలురాయిగా, పరీక్ష సంస్కరణలకు కొత్త ప్రమాణంగా నిలుస్తుందన్నారు.

ములుగు జిల్లాలోని ఒక ప్రభుత్వ కళాశాల ప్రత్యక్ష నిఘా ఫుటేజ్‌ను సమీక్షిస్తూ, పరీక్షా ప్రక్రియను సజావుగా అమలు చేయడం, పర్యవేక్షణ బృందం యొక్క సామర్థ్యాన్ని ఆయన ప్రశంసించారు.

15-2pg10.qxd:15-2pg10.qxd 01/01/01 7:34 AM Page 1



# ఛాంపియన్‌షిప్ కోసం.. టీమిండియాలో హై రిస్క్ స్పిన్నర్లు

## డేంజరస్ ఫాస్ట్ బౌలర్ బుమ్రా దూరం

## సెలెక్టర్ల వివాదాస్పద నిర్ణయాలు




**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభమయ్యే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం భారత క్రికెట్ జట్టు కూర్పులో వివాదాస్పద నిర్ణయాలు చోటు చేసుకున్నాయి. ప్రకటించిన జట్టులో ఐదుగురు స్పిన్నర్లు ఉండటం, జస్ప్రీత్ బుమ్రా లేకపోవడం చర్చనీయాంశమైంది. దుబాయ్ పిచ్‌లకు అనుగుణంగా ఫాస్ట్ బౌలర్లను ఎంచుకోవడం సాధారణం అయినప్పటికీ, ఈ నిర్ణయం భారత జట్టుకు ఉపయోగపడుతుందా అనేది ప్రశ్నార్థకం. హర్షిత్ రాణా, యశస్వి జైస్వాల్ వంటి ఆటగాళ్ల ఎంపిక కూడా విమర్శలకు దారితీసింది. రిస్క్ ఎంత ఎక్కువగా ఉంటే ఫలితం అంత బాగుంటుందనేది కోచ్ గౌతమ్ గంభీర్ తత్వం. కానీ, డేంజరస్ ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా గాయం కారణంగా ఛాంపియన్స్ ట్రోఫీకిదూరమైన తర్వాత ఈ వ్యూహం భారత్‌కు ఏమేరకు ఉపయోగపడుతుందనేది సందేహమే. ఎందుకంటే భారత స్క్వాడ్‌లో 15 మందిని ఎంపిక చేసేటప్పుడు చాలా రిస్క్ తీసుకున్నారు. దుబాయ్ వెళ్లే జట్టులో ఐదుగురు స్పిన్నర్లు రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, వరుణ్ చక్రవర్తిఉన్నారు. జస్ప్రీత్ బుమ్రా స్థానంలో హర్షిత్ రాణా జట్టులోకి రాగా, అనుభవ జ్ఞుడైన మహ్మద్ సిరాజ్‌తో పాటు, యువ బ్యాట్స్ మన్ యశస్వి జైస్వాల్, ఆల్ రౌండర్ శివందుబేకు జట్టులో చోటుదక్కింది. భారత మ్యాచ్‌లు దుబాయ్‌లో జరగనున్నాయి. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు సాధారణంగా వన్డే క్రికెట్‌లో ఎక్కువ విజయాలు సాధించారు. 2009 నుంచి దుబాయ్ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో 58 వన్డేలు జరిగాయి. వీటిలో ఫాస్ట్ బౌలర్లు ఐదు కంటే తక్కువ ఎకానమీ రేటుతో 466 వికెట్లు పడగొట్టారు. స్పిన్నర్లు 334 వికెట్లు పడగొట్టారు. వీరి ఎకానమీ రేటు 4.2గా నిలిచింది. దుబాయ్‌లోని పిచ్ షార్జా కంటే బౌలర్లకు ఎక్కువగా సహాయపడుతుంది. ఇక్కడ ఫాస్ట్ బౌలర్లు విజయం సాధిస్తున్నారు. అందుకే పాకిస్తాన్ జట్టులో ఎక్కువ మంది ఫాస్ట్ బౌలర్లను ఎంపిక చేసుకుంది. అయినప్పటికీ ఇక్కడ ఎక్కువ మ్యాచ్‌లు ఆడాల్సిన అవసరం లేదు.

ఐదుగురు స్పిన్నర్లను తీసుకునే వ్యూహం కూడా అర్థం చేసుకోలేనిదిగా ఉందని అంటున్నారు. అయితే, చక్రవర్తి అద్భుతమైన ఫామ్ కారణంగా ఎంపికయ్యాడు. అతను 2021 టీ20 ప్రపంచ కప్‌లో ఇదే మైదానంలో విఫలమైన సంగతి గమనంలో ఉంచుకోకపోవడం విశేషం. ఛాంపియన్స్ ట్రోఫీ లీగ్ దశలో భారత్ బంగ్లాదేశ్, పాకిస్తాన్, న్యూజిలాండ్ జట్లతో ఆడనుంది. చక్రవర్తి ఇంతకు ముందు ఈ జట్లతో ఆడలేదు. జడేజా, అక్షర్ ఆడటం దాదాపు ఖాయం. చక్రవర్తి ఆడితే కుల్దీప్ జట్టుకు దూరంగా ఉండాల్సి రావొచ్చు.

జస్ప్రీత్ బుమ్రా ఔట్ అయినప్పుడు మహ్మద్ సిరాజ్ స్థానంలో హర్షిత్ రాణాను ఎంచుకోవడానికి గల కారణం కూడా అర్థం చేసుకోలేనిది. సిరాజ్ పాత బంతితో అంత ప్రభావవంతంగా ఆడకపో వడంతో అతడిని పక్కన పెట్టామని కెప్టెన్ రోహిత్ శర్మ చెబుతున్నాడు. యశస్వి జైస్వాల్‌ను ఎందుకు దూరంగా ఉంచారో కూడా స్పష్టంగా లేదు. విరాట్ కోహ్లి తిరిగి వచ్చిన తర్వాత, యశస్వి జైస్వాల్ రెండవ మ్యాచ్ నుంచి తప్పుకున్నాడు.



## జాతీయ క్రీడల్లో.. తెలంగాణకు 2 కాంస్య పతకాలు

### రాష్ట్ర ఖాతాలో 18 పతకాలు

**న్యూఢిల్లీ:** జాతీయ క్రీడల్లో గురువారం తెలంగాణ రాష్ట్రానికి రెండు పతకాలు లభించాయి. నెట్బాల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్లో తెలంగాణ జట్టుకు కాంస్య పతకం దక్కగా, షూటింగ్ మిక్స్డ్ స్కీట్ టీమ్ ఈవెంట్లో బత్తుల మునేక్-రష్మి రాథోడ్ జోడీకాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. డెహ్రాడూన్‌లో జరుగుతున్న జాతీయ క్రీడల్లో భాగంగా నెట్‌బాల్‌లో తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ జట్ల మధ్య జరిగిన కాంస్య పతకం మ్యాచ్ 31-31 పాయింట్లతో డ్రాగా ముగిసింది. దాంతో రెండు జట్లకు కాంస్య పతకాలు ఖరారయ్యాయి. తెలంగాణ నెట్‌బాల్ జట్టు తరఫున బోడ విక్రమ్ రెడ్డి, అబ్దుల్ ఖాన్, అబ్దుల్ షరీఫ్, మొహమ్మద్ ఖాజాయుద్దీన్, శ్రవణ్ కుమార్, రఘునందన్, పులి రితికరెడ్డి, గేయశ్రీ, శ్రుతి, గోపీ చంద్రిక, ముద్దం కీర్తన, సంహిత ప్రాతినిధ్యం వహించారు. అలాగే షూటింగ్ మిక్స్డ్ స్కీట్ ఫైనల్లో ఆరు జోడీలు పోటీపడ్డాయి. 138 పాయింట్లతో ఇషాన్ సింగ్-రైజా ధిల్లాన్ (హరియాణా) జంట స్వర్ణం దక్కించుకోగా, భవతేజ్ సింగ్-గనీమత్ సెఖో న్ (పంజాబ్) ద్వయం రజతం సంపాదించింది. 133 పాయింట్లతో మునేక్-రష్మి జంటకు కాంస్యం లభించింది. కాగా ఇప్పటి వరకూ తెలంగాణ 18 పతకాలతో (3 స్వర్ణాలు, 3 రజతాలు, 12 కాంస్యాలు) 26వ స్థానంలో ఉంది. ఆంధ్రప్రదేశ్ 14 పతకాలతో (7 స్వర్ణాలు, 1 రజతం, 6 కాంస్యాలు) 18వ స్థానంలో కొనసాగుతోంది.

## ఓపెన్ టెన్నిస్ టోర్నీలో .. క్వార్టర్ ఫైనల్లోకి రిత్విక్ జోడీ



**న్యూఢిల్లీ:** డెల్‌రే బీచ్ ఓపెన్ ఏటీపీ-250 టెన్నిస్ టోర్నీలో హైదరాబాద్‌కు చెందిన బొల్లిపల్లి రిత్విక్ పురుషుల డబుల్స్ విభాగంలో క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశిం చాడు. అమెరికాలోని ఫ్లోరిడాలో జరిగిన ఈ టోర్నీ తొలి రౌండ్లో రిత్విక్ చౌదరి (భారత్)-నికోలస్ బారింటోస్ (కొలంబియా) ద్వయం 7-6 (7/4),7-6 (7/5)తో రొంబోలి-జొర్మాన్ (బ్రెజిల్) జంటపై గెలిచింది.

1 గంట 40 నిమిషాల పాటు జరిగిన ఈ మ్యాచ్‌లో రిత్విక్-బారింటోస్ జోడీ మూడు ఏస్లు సంధించి, మూడు డబుల్ ఫాల్ట్‌లు చేసింది. రెండు సెట్లలో ట్రైబ్రేక్‌లో రిత్విక్- బారింటోస్ ద్వయం పైచేయి సాధించింది. ఇదే టోర్నీలో ఆడు తున్న శ్రీరామ్ బాలాజీ (భారత్)- మిగెల్ రేయస్ వరేలా (మెక్సికో) జంట కూడా క్వార్టర్ ఫైనల్లోకి ప్రశించింది.

## వన్డే సిరీస్‌లో... ఆస్ట్రేలియాకు ఘోర అవమానం

### శ్రీలంక చేతిలో 2-0తో చిత్తు




**న్యూఢిల్లీ:** ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు వరల్డ్ ఛాంపియన్స్ ఆస్ట్రేలియాకు ఘోర అవమానం జరిగింది. శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో ఆసీస్ 0-2 తేడాతో చిత్తుగా ఓడింది. శుక్రవారం జరిగిన రెండో వన్డేలో ఆసీస్ 174 పరుగుల భారీ తేడాతో పరాజయంపాలైంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు గాయాలతో సతమతమవుతున్న ఆసీస్‌ను ఈ పరాజయం మరింత కృంగదీసింది. కొలొంబోవేదికగా జరిగిన రెండో వన్డేలో శ్రీలంక టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే శ్రీలంక ఓపెనర్ పథుమ్ నిస్సంక (6) వికెట్ కోల్పోయింది. అయితేనిషాన్ మధుష్క (51), కుసాల్ మెండిస్ (101) రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించి లంక ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. మధుష్క ఔటైన అనంతరం కుసాల్ మెండిస్, కెప్టెన్ అసలంక (78 నాటౌట్) సహకారంతో ఇన్నింగ్‌ను నిర్మించాడు. మెండిస్, అసలంక నాలుగో వికెట్‌కు 94 పరుగులు జోడించి తమ జట్టును భారీస్కోర్ దిశగా తీసుకెళ్లారు. ఇన్నింగ్స్ చివర్లో అసలంకతో కలిసి జనిత్ లియనాగే (32 నాటౌట్) మెరుపులు మెరిపించాడు. ఫలితంగా శ్రీలంక నిర్ణీత ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 281 పరుగులు చేసింది. ఆసీస్ బౌలర్లలో డ్వార్షుయిష్, ఆరోన్ హార్డీ, సీన్ అబాట్, ఆడమ్ జంపా తలో వికెట్ పడగొట్టారు. అనంతరం 282 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయి ఆదిలోనే ఓటమిని ఖరారు చేసుకుంది. తొలుత ఆసీస్‌ను అశిత ఫెర్నాండో (4-0-23-3) ఇబ్బందిపెట్టాడు. ఆతర్వాత దునిత్ వెల్లలగే (7.2-0-35-4), వనిందు హసరంగ (7-2-23-3) ఆసీస్ భరతం పట్టారు. లంక బౌలర్ల ధాటికి ఆసీస్ 100 పరుగులు చేయడం కూడా అసాధ్యమనిపించింది. మొత్తానికి ఆసీస్ 24.2 ఓవర్లలో 107 పరుగులు చేసి ఆలౌటైంది. ఆసీస్ ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ (29) టాప్ స్కోరర్ కాగా, జోస్ ఇంగ్లిస్ (22), ట్రవిట్రస్ హెడ్ (18) మాత్రమే రెండంకెల స్కోర్లు చేయగలిగారు.

## ఆసియా బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో.. సెమీఫైనల్ బెర్త్ కోసం పోరు



**న్యూఢిల్లీ:** ఆసియా మిక్స్‌డ్‌టీమ్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టు కాంస్య పతకాన్ని నిలబెట్టు కునేందుకు విజయం దూరంలో నిలిచింది. క్వార్టర్ ఫైనల్లో జపాన్ జట్టుతో భారత్ తలపడుతుంది. ఈ మ్యాచ్‌లో భారత్ గెలిస్తే సెమీ ఫైనల్లోకి ప్రవేశించి కనీసం కాంస్య పతకాన్ని ఖాయం చేసుకుంటుంది. కింగ్డావో (చైనా)లో జరిగిన గ్రూప్ డి చివరి లీగ్ మ్యాచ్‌లో భారత్ 2-3తో దక్షిణ కొరియా జట్టు చేతిలో పోరాడి ఓడిపోయింది. తొలి మ్యాచ్‌లో ధ్రువ్ కపిల-తనీషా క్రాస్టోద్వయం 21-11, 12-21, 15-21తో కిడాంగ్ జు-జియోంగ్ నా యున్ (కొరియా) జంట చేతిలో పరాజయం పాలయింది. రెండో మ్యాచ్‌లో మాళవిక బన్సోద్ 9-21, 10-21తో సిమ్ యు జిన్ చేతిలో పరాజయం పాలైంది. దాంతో భారత్ 0-2తో వెనుకబడింది. మూడో మ్యాచ్‌ల సతీశ్ కుమార్ కరుణాకరన్ 17-21, 21-18, 21-19తో చో జియోన్‌యోప్‌పై గెలుపొందాడు. ఇక నాలుగో మ్యాచ్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలీ ద్వయం 19-21, 21-16, 21-11తో కిమ్ ఇన్ జి-కిమ్ యు జుంగ్ జంటను ఓడించడంతో స్కోరు 2-2తో సమమైంది. నిర్ణాయక ఐదో మ్యాచ్‌లో సాతిక్స్ సాయిరాజ్-అర్జున్ జంట 14-21, 21-23తో జిన్ యోంగ్-నా సుంగ్ సెయోంగ్ జోడీ చేతిలో ఓడిపోవడంతో భారత ఓటమి ఖరారైంది.

## క్వాలిటీ పవర్ ఐపిఒ షురూ


**ముంబై, ఫిబ్రవరి 14:** హై వోల్టేజ్ ఎలక్ట్రిక్ డివైజెస్ అండ్ పవర్ సొల్యూషన్స్ సంబంధిత ఉత్పత్తులను తయారు చేసే క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంట్స్ ఐపిఒ శుక్రవారం సబ్‌స్క్రిప్షన్ కోసం ప్రారంభమైంది. వచ్చే వారు ఫిబ్రవరి 18న మూసివేయబడుతుంది. రూ.858.70 కోట్ల ఐపిఒలో రూ.225 కోట్ల విలువైన కొత్త షేర్లు జారీ చేస్తుంది. అదనంగా ఇప్పటికే ఉన్న 1.49 కోట్ల షేర్లు కూడా అమ్మకానికి అందుబాటులో ఉంటాయి. ఐపిఒ ద్వారా సేకరించిన డబ్బును వివిధ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తామని క్వాలిటీ పవర్ జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ భరణీధరన్ పాండియన్ తెలిపారు. కొంత డబ్బు మెహ్రూ ఎలక్ట్రికల్ అండ్ మెకానికల్ ఇంజినీర్స్ కంపెనీని కొనుగోలు చేయడానికి ఉపయోగించనుంది. కొంత మొత్తాన్ని కొత్త ప్లాంట్ అలాగే మెషినరీ కొనుగోలు చేయడానికి ఉపయోగిస్తారు. ఆ కంపెనీ మరికొన్ని కంపెనీలను కొనుగోలు చేసి కొత్త వర్క్ ప్రారంభించాలని కూడా యోచిస్తోందని, అయితే ఈ డబ్బును అందులో కూడా పెట్టుబడి పెట్టడం విశేషం. కంపెనీ షేరు ధరను రూ.401 నుంచి రూ.425 వరకు నిర్ణయించింది. పెట్టుబడిదారులు కనీసం 26 షేర్లకు బిడ్ చేయవచ్చు. శుక్రవారం ఐపిఒ ప్రారంభానికి ముందు క్వాలిటీ పవర్ ఐపిఒ గ్రే మార్కెట్ ప్రీమియం దాదాపు రూ.14 కోట్ చేసింది. ఇది ఐపిఒ ధర కంటే 3.29శాతం ఎక్కువ. ఈ ఐపిఒలో పెట్టుబడి పెట్టడం దీర్ఘకాలికంగా ప్రయోజనకరంగా ఉంటుందని విశ్లేషకులు అంటున్నారు. క్వాలిటీ పవర్ ఎలక్ట్రికల్ ఎక్విప్ మెంట్స్ 2001లో స్థాపించబడింది. ఈకంపెనీ అధిక-వోల్టేజ్ విద్యుత్ ఉత్పత్తులు, విద్యుత్ నాణ్యత వ్యవస్థలను తయారు చేస్తుంది.




దీనికి ప్రపంచవ్యాప్తంగా కస్టమర్లు ఉన్నారు. ప్రస్తుతం కంపెనీ ప్రపంచంలోని 100కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తుందని పాండియన్ చెప్పారు. వీటిలో అమెరికా, చైనా వంటి దేశాలు కూడా ఉన్నాయి. నిజానికి ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా ఉన్న కస్టమర్లకు ఇంధన రంగంలో కీలకమైన పరికరాలు, సాంకేతికతను అందించే భారతీయ కంపెనీ. ఈ కంపెనీ విద్యుత్ గ్రిడ్ కనెక్టివిటీ అండ్ ఎనర్జీ ట్రాన్స్ఫర్మేష కోసం అధిక వోల్టేజ్ విద్యుత్ పరికరాలు ఇంకా పరిష్కారాలను అందిస్తుంది.

## జియోలో డిస్నీ హాట్‌స్టార్ విలీనం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14:** రిలయన్స్‌కు చెందిన వయాకామ్ 18, స్టార్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ విలీన ప్రక్రియ పూర్తయిన విషయం విదితమే. 'జియో స్టార్' పేరిట ఈ జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేయగా, ఇప్పుడు వీటి ఓటిటి ప్లాట్‌ఫామ్‌లైన జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌ను కూడా ఒకే వేదిక పైకి తీసుకొచ్చారు. జియో హాట్‌స్టార్ పేరుతో శుక్రవారం ఈ సంయుక్త సేవలను ప్రారంభించారు. ఈ విషయాన్ని కంపెనీ ఓ ప్రకటనలో వెల్లడించింది. రూ.149 నుంచే సబ్‌స్క్రిప్షన్ ప్లాన్స్ అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. 3 లక్షల గంటల ఎంటర్‌టైన్‌మెంట్, లైవ్ స్పోర్ట్స్ కవరేజీ, 50 కోట్ల మందికిపైగా యూజర్లతో ఇక నుంచి జియోహాట్‌స్టార్ మరింత కొత్తగా ప్రేక్షకుల ను అలరించనుంది. ప్రస్తుతం ఉన్న జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ సబ్‌స్క్రైబర్లు సజావుగా కొత్త సేవలను కొనసాగించుకోవచ్చు. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌ను ఎంచుకోవచ్చు అని కంపెనీ తమ ప్రకటనలో రాసుకొచ్చింది. జియో సినిమా, డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ విలీనం అవుతాయన్న వార్తలు బయటకు వచ్చినప్పటి నుంచి అనేక నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. జియో హాట్‌స్టార్ పేరుతో కొత్త ఒటిటి ప్లాట్‌ఫామ్ అవతరించబోతోందని వార్తలు రావడం, ఆ డొమైన్ తనదేనంటూ ఓ యాప్ డెవలపర్ ముందుకు రావడం, తన చదువు కయ్యే ఖర్చు రిలయన్సే భరించాలంటూ పేర్కొనడం అందరికీ తెలిసిందే. ఓ దశలో తక్కువ మొత్తానికే రిలయన్స్‌కు ఇస్తానని పేర్కొని ఒక్కసారిగా ఆ వ్యక్తి అదృశ్యమయ్యాడు. ఆపై యుఎఇకి చెందిన ఇద్దరు చిన్నారులు తెరపైకి రావడం, ఈ డొమైన్‌ను ఉచితంగా ఇస్తామని ప్రకటించడం చర్చనీయాంశమయ్యాయి.




## వచ్చే వారమే ఐఫోన్ ఎస్ఇ 4..

**వాషింగ్టన్, ఫిబ్రవరి 14:** ఐఫోన్‌ఎస్ఇ సిరీస్‌లో నాలుగోతరం మొబైల్ కోసం టెక్ ప్రియులు చాలాకాలంగా ఎదురు చూస్తున్నారు. రెగ్యులర్ మోడళ్ల కంటే అందుబాటులో ధర ఉండడమే దీనికి కారణం. అయితే త్వరలోనే ఆపిల్ నుంచి కొత్త ప్రొడెక్ట్ మార్కెట్లోకి లాంచ్ అవ్వడానికి సిద్ధమవుతోంది. ఈ విషయాన్ని ఆపిల్ సిఇఒ టిమ్ కుక్ 'ఎక్స్' వేదికగా స్వయంగా వెల్లడించారు. ఫిబ్రవరి 19న ఆపిల్ నుంచి ఎస్4 మార్కెట్లోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు టిమ్‌కుక్ తెలిపారు. వెండి వర్ణంలో మెరిసిపోతున్న ఆపిల్ లోగోను షేర్ చేశారు. ఏ ప్రొడక్ట్‌ను తీసుకురానున్నారనే విషయాన్ని మాత్రం వెల్లడించనప్పటికీ, ఆపిల్ తన నాలుగోతరం ఎస్ఇ మోడల్‌ను తీసుకురానున్నట్లు మార్కెట్లో చాలాకాలంగా రూమర్స్ ఉన్నాయి. 'మా ఫ్యామిలీలోకి మరో కొత్త మెంబర్ రాబోతున్నారు' అని ఆయన పేర్కొనడం బట్టి ఎస్4అయి ఉంటుందని టెక్ వర్గాలు చెబుతున్నాయి. ఆపిల్ ఐఫోన్లలో ఎస్ఇ సిరీస్‌లకు సెపరేట్ ఫ్యాన్ బేస్ ఉంది. 2022లో చివరగా ఆపిల్ తన ఎస్ఇ మొబైల్‌ను తీసుకొచ్చింది. దాదాపు మూడేళ్ల తర్వాత ఎస్ఇ సిరీస్‌లో కొత్త ఫోన్ వస్తుండడం విశేషం. ఐఫోన్ 14 తరహాలోనే హోమ్ బటన్, టచ్‌ఐడీలేకుండా, ఫేస్ ఐడీ ఫీచర్‌తో ఈ ఫోన్‌ను తీసుకొచ్చే అవకాశంఉందని టెక్ నిపుణులు అంచనా. ఆపిల్ ఇంటెలిజెన్స్, యుఎస్‌బి టైప్-సి పోర్ట్, చిప్‌సెట్‌తోవచ్చే అవకాశముంది. బేస్‌వేరియంట్ ధర రూ.43,900గా ఉండేఅవకాశముంది.



# వాణిజ్యం

## టారిఫ్ భయాలతో సెన్సెక్స్, నిఫ్టీ డౌన్

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి నష్టాల్లో ముగిసాయి. భారత్ సహా ఇతర దేశాలపై రెసీప్రోకల్ టారిఫ్‌లను విధిస్తారనే నిర్ణయాన్ని ట్రంప్ సమర్థించుకోవడం మార్కెట్లపై తీవ్ర ప్రభావం చూపింది. దీంతో వాణిజ్య యుద్ధ భయాల నేపథ్యంలో సూచీలు భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. ఓ దశలో దాదాపు 700 పాయింట్ల మేర నష్టపోగా, నిఫ్టీ కూడా 22,774.85 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. చివరికి సెన్సెక్స్ 199 పాయింట్లు నష్టపోయి 75,939.21 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 102.15 పాయింట్ల నష్టంతో 22,929.25 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.86.84 వద్ద నిలిచింది. అదానీ పోర్ట్స్, అల్ట్రాటెక్ సిమెంట్, సన్‌ఫార్మా, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎన్‌టిపిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. నెస్లే ఇండియా, ఐసిఐసిఐ బ్యాంకు, ఇన్ఫోసిస్, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 75.44 డాలర్ల వద్ద కొనసాగింది. భారత్ మిత్ర దేశమైనా పరస్పర పన్నుల విషయంలో వెనక్కి తగ్గబోనని ట్రంప్ సున్నితంగా తేల్చి చెప్పారు. భారత్ సహా ఇతర దేశాలపై పరస్పర పన్నులు తప్పవని ఆయన చేసిన వ్యాఖ్యలు మార్కెట్లపై గట్టి ప్రభావమే చూపాయి. అటు విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు విక్రయాలు కొనసాగుతుండడం మార్కెట్ల పతనానికి కారణమవుతున్నాయి. డాలర్ విలువ, అమెరికా బాండ్ రాబడులు తగ్గితేనే ఈ విక్రయాలు తగ్గే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.



## మార్కెట్లో టాప్ 10 కార్లు ఇవే..

**ముంబై, ఫిబ్రవరి 14:** దేశంలో ఎస్‌యూవీలను కొనుగోలు చేసే వారి సంఖ్య నిరంతరం పెరుగుతోంది. వినియోగదారులు హ్యాచ్‌బ్యాక్ కార్ల ధరకే మెరుగైన ఎస్‌యూవీలు అందుబాటులో ఉంటున్నాయి. ముఖ్యంగా ఎస్‌యూవీలు ఇచ్చే మైలేజ్ కారణంగా వాటి కొనుగోలుకు కొనుగోలుదారులు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా టాటా మోటార్స్, హ్యుందాయ్, మారుతి సుజుకి, మహీంద్రా అండ్ మహీంద్రా, కియా, టయోటా వంటి అనేక కంపెనీలు నాలుగు మీటర్ల కంటే చిన్న కాంపాక్ట్ ఎస్‌యూవీలను లాంచ్ చేస్తున్నారు. మీరు కొత్త ఎస్‌యూవీ కొనుగోలుకు రూ.8 లక్షల బడ్జెట్ సెట్ చేసుకుంటే మార్కెట్‌లో అందుబాటులో ఉన్న మంచి కార్లపై ఓ లుక్కేద్దాం. టాటా మోటార్స్ మినీ ఎస్‌యూవీ పంచ్ గత సంవత్సరం బెస్ట్ సెల్లింగ్ కారుగా నిలిచింది. టాటా పంచ్ కేవలం రూ.6 లక్షలు (ఎక్స్ షోరూమ్). ఈ కారు మైలేజ్ కూడా లీటర్‌కు దాదాపు 20.09 కి.మీ.గా ఉంటుంది. హ్యుందాయ్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ ఎక్స్‌టర్ ప్రస్తుతం రూ.6.20 లక్షల (ఎక్స్ షోరూమ్)కే కొనుగోలుకు అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. కియా ఇండియా ఎస్‌యూవీ విభాగంలో అత్యంత ప్రజాదరణ పొందింది. కియా రిలీజ్ చేసిన సోనెట్ ప్రస్తుతం రూ.8 లక్షలు (ఎక్స్ షోరూమ్) నుంచి అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. దేశంలోని ఎస్‌యూవీల ప్రియుల ఫస్ట్ ఆప్షన్ టాటా నెక్సాన్. ఈ కారు ప్రారంభ ధర కేవలం రూ.8 లక్షలుగా ఉంది. అలాగే ఈ కారు లీటరుకు 17.44 కిలోమీటర్ల మైలేజీని అందిస్తుంది. స్కోడా ఆటో ఇండియా ఇటీవలే సబ్ ఫోర్ మీటర్ కాంపాక్ట్ ఎస్‌యూవీ కైలోక్‌ను లాంచ్ చేసింది. ఈ కారు దర రూ.7.89 లక్షలు (ఎక్స్ షోరూమ్), అలాగే మైలేజ్ లీటర్‌కు 19.68 కి.మీ ఇస్తుంది. మహీంద్రా అండ్ మహీంద్రాకు సంబంధించిన చౌకైన ఎస్‌యూవీ 3 ఎక్స్ఓ ధర రూ.7.99 లక్షలుగా ఉంటుంది. ఈ కారు లీటరుకు 18.89 కి.మీ. మైలేజీని అందిస్తుంది. మారుతి సుజుకి ఫ్రాంక్స్ ఇటీవలి నెలల్లో బాగా అమ్ముడవుతున్న కార్లల్లో ఒకటిగా ఉంటుంది. ఈ కారు అద్భుతమైన లుక్స్, అద్భుతమైన ఫీచర్లు. ఫ్రాంక్స్ ఎక్స్ షోరూమ్ ధర రూ.7.52 లక్షల నుంచి అందుబాటులో ఉంది. ఈ కారు లీటరుకు 21.79 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. భారత దేశంలో విక్రయిస్తున్న నిస్సాన్ ఎస్‌యూవీ మాగ్నైట్ తక్కువ ధరకు మంచి మైలేజీతో వస్తుంది. నిస్సాన్ మాగ్నైట్ ఎక్స్ షోరూమ్ ధర రూ. రూ. 6.12 లక్షల నుండి ప్రారంభం అవతుంది. ఈ కారు లీటరుకు 19.4 కిలోమీటర్ల మైలేజీని ఇస్తుంది. టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇండియాకు సంబంధించిన చౌకైన




ఎస్‌యూవీ అర్బన్ క్రూయిజర్ టైగర్ ప్రస్తుతం భారతదేశంలో రూ. 7.74 లక్షలకు అందుబాటులో ఉంటుంది. ఈ కారు లీటర్‌కు 21.7 కి.మీ. మైలేజీని అందిస్తుంది. రెనాల్ట్ ఇండియాకు సంబంధించిన ప్రసిద్ధ కాంపాక్ట్ ఎస్‌యూవీ కిగర్ ప్రస్తుతం రూ.6 లక్షల నుంచి ప్రారంభం అవుతుంది. ఈ కారు లీటరుకు 19.17 కి.మీ మైలేజ్ అందిస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps